
website : www.yagnopaveetham.com e-mail : yagnopaveetham@gmail.com



# యజ్ఞోపవీతం

బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక

సంపాదకులు : ఓరుగంటి మల్లిక్ విడిప్రతి : రూ. 15/-

అక్టోబర్ 2014 పేజీలు : 40 జీవితచందా : రూ. 1800/- వార్షికచందా : రూ 180/-





శ్రీమత్ బాలా త్రిపురసుందరీదేవి అమ్మవారు, త్రిపురాంతకం.


**యజ్ఞోపవీతంవారి వివాహ బంధం - 2 విడుదలయ్యింది.**

ఈ ప్రత్యేక సంచికలో 509 మంది అమ్మాయిల వివరాలు, వారి చిరునామా, సెల్/ఫోన్ నెంబర్లతో కలదు. ఈ జాబితాలో అన్ని వయసులవారు, అన్ని శాఖలవారికీ ఉపయోగపడును. ఈ ప్రత్యేక సంచిక ఈ ఇంటి వివాహ బంధం ఏర్పరచుతుంది.



ఇక ఎందుకు ఆలస్యం వెంటనే మాకు రూ. 150/- M.O. / D.D. పంపిన D.T.D.C. కొరియర్‌లో పుస్తకం పంపబడును. వివరములకు : యజ్ఞోపవీతం, శివాలయం వీధి, మార్కాపురం-523 316, ప్రకాశం జిల్లా. సెల్ : 99662 50595 , 94404 58966

# ఆల్ఇండియా బ్రాహ్మణ్ ఫెడరేషన్ నూతన కమిటి



Pt. Bhavar Lal Sharma
President



Dr. Pradeep Jeothi
General Secretary



Chandra Sekhar Sharma
Treasurer



Kota Shankara Sharma
Cheif Advisor & Mentor



J. Srikanth
Vice President



P. Lakshmi Narayana
Public Relation Officer



K. Ramagiri Sharma
Executive Member


## యజుర్వేద సంధ్యా వందన వి.సి.డి. లు లభించును.




+




=130/-

సంధ్యావందనం ఎలా చేయాలి ? ఉచ్ఛరణ, ముద్రలు, ఆచరణ పద్ధతులు మీకు వీడియోగా చూపిస్తూ సంధ్యావందనం (యజుర్వేదం) ఆచరించబడింది. వెల రూ. 130/- ఈ వి.సి.డి. తోపాటు సంధ్యావందన పుస్తకం కూడా యివ్వబడును. ఇతర రాష్ట్రాలవారు, రిజిష్టర్ పోస్ట్‌లో కోరువారు రూ. 150/- లు చెల్లించవలెను.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

## మీకు సంపూర్ణ జాతకం కావాలా ?

అయితే దీని కొరకు రూ. 350/- మీరు యం. ఓ. పంపుతూ మీ పూర్తిపేరు, పుట్టిన తేది, పుట్టిన సమయం (ఉదయం / రాత్రి) పుట్టిన పేరు (ఏ జిల్లాలో, ఏ గ్రామంలో) తెలిపిన వారంలోగా మీకు సంపూర్ణ జాతకం కొరియర్‌లో అందుతుంది.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.
సెల్ : 99662 50595 , 94404 58966

## ఈ పత్రిక ముఖ్యోద్దేశ్యం

పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు
బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి.
అపుడే సమాజం బాగుంటుంది.
"సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే
బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి,
తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు
తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది.
ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే
"స్వర్గధామమే" అవుతుంది.
ఇది ఒక కులపత్రిక కాదు.ఇది ప్రజాహిత పత్రిక.

### యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు

**వార్షిక చందా రు. 180/-**
**3సం॥లకు రు. 520/-**
**5సం॥లకు రు. 850/-**
**జీవితచందా రు. 1,800/-**

**గమనిక:-** పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు. చిరునామా :-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

S.B.I.ఆన్‌లైన్‌లో చెల్లించేవారు అదనంగా రు.50/- చెల్లించవలెను. S.B.I.Online A/C No: నెం:30186257961For NETT BANKING purpuse I.F.S.Code: S.B.I.N0012918

SYNDICATE BANK.Online A/C No: నెం:36673070001720, I.F.S.Code: Sy.NB.00013667

డి.డి.లు యజ్ఞోపవీతం,మార్కాపురం బజారు బ్రాంచి పేరుతో పంపవచ్చు.యజ్ఞోపవీతం- మార్కాపురం పేరు తో తీసి, యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా అను చిరునామాకు పంపగలరు.

### ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :

1.దేశభక్తి 2.హిందుత్వం
3.ఆస్తికత్వం 4.సదాచారాల సంరక్షణ
5.వేదాల పరిరక్షణ 6.శీలత

ఇత్యాది గుణాలు కలిగి,సంఘంలో ఆదర్శపాత్రుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.

### యజ్ఞోపవీతం పత్రిక ప్రకటనల టారీఫ్

| | |
|---|---|
| బ్యాక్ పేజి కలర్ 220M.M.X163 M.M | = రు.10,000 |
| కవర్ కలర్ పేజి స్ట్రిప్ 33M.M.X163 M.M. | = రు. 2,000 |
| 2వ కవర్ పేజికలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 9,000 |
| 39వ కవర్ పేజి కలర్ (లోపల) 220M.M X163 M.M | = రు. 8,000 |
| హాఫ్ పేజి కలర్(39వపేజి) 110M.M X163 M.M | = రు. 4,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) ఫుల్‌పేజి (220X163 M.M) | = రు. 5,000 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) హాఫ్ పేజి (110X163 M.M) | = రు. 2,500 |
| లోపల పేజీల్లో (బ్లాక్ అండ్ వైట్) క్వార్టర్ పేజి (55X163 M.M) | = రు. 1,500 |

మినిమమ్ సైజు = రు.250,క్లాసిఫైడ్ మినిమమ్ = రు.100

ప్రతి నెలా ఆఖరువారంలో (ముందు నెలది) పత్రిక వెలువడును. పత్రికకు సంబంధించి ప్రకటనలు P.D.F లేదా COLADRA లో చేసి లేదా PAGEMAKER (6.5), ANU (7)లో C.D. ని 20వతేదీలోగా పంపాలి. C.D.తో పాటు D.D.లేదా CHEQUE ను 'యజ్ఞోపవీతం',మార్కా పురం పేరుతో పంపుతూ, కవర్‌పై యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి,మార్కాపురం -523316చిరునామాకు పంపాలి.

మేనేజర్, యజ్ఞోపవీతం,


# యజ్ఞోపవీతం



5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా
సెల్: 9966250595, ఫ్యాక్స్: 08596-222325.



### గాయత్రి మంత్రం

ఓం భూర్భువ స్సువ:। ఓం త త్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి। ధియో యో న: ప్రచోదయాత్

సంపుటి : 8 అక్టోబరు 2014 సంచిక : 7

## విషయసూచిక


| | | |
|---|---|---|
| యజ్ఞోపవీతం విలేకర్ల జాబితా | : | 4 |
| సంపాదకీయం | : | 5 |
| అక్టోబర్,నవంబరు,డిశంబరు,జనవరి-15 నెలల సెలవులు, పండుగలు,శుభముహూర్తాలు. | : | 6 |
| పతాక వార్తలు | : | 7 |
| తెలుగు భాష గురించి. . . | : | 8 |
| ఇస్లామిక్ విద్యార్థి ప్రశ్నేహిందూధర్మంవైపుమళ్ళించింది-శ్రీఅరవిందరావ | : | 9,10,11 |
| తెల్లదొరల గడ్డపై సంస్కృత పాఠాలు- శ్రీభండారు శ్రీనివాసరావు | : | 12 |
| ధారావాహికం: ఆధ్యాత్మ రామాయణం - | : | 13,14 |
| బ్రాహ్మణ్యపు విలువలు-శ్రీ తెలకపల్లె విశ్వనాథశర్మ. | : | 15 |
| ధారావాహికం: ఆదర్శ దాంపత్యజీవితం | : | 16,17 |
| ధారావాహికం: మానవధర్మ చంద్రిక | : | 18 |
| ధారావాహికం: బ్రాహ్మణోమమదేవతా . . . | : | 19 |
| ధారావాహికం: బ్రాహ్మణ ఆణిముత్యాలు-శ్రీవేదం వెంకట్రాయశాస్త్రి | : | 20 |
| ధారావాహికం: జ్యోతిర్మార్గదర్శి-శ్రీఅమరా సురేష్ కుమార్ | : | 21 |
| ఒకనాటి రాజధాని తిరిగి రాజధానయ్యింది అదే విజయవాడ | : | 22 |
| కవిసామ్రాట్ రామయాణ కల్పవృక్షం కావ్యం ఆవిష్కరణ సభ | | |
| అలనాటి వార్త- విశేషాలు | : | 23 |
| వార్తలు | : | 24,25 |
| ధారావాహికం: మానవజన్మసాఫల్యం-ముక్తి మార్గం | : | 26,27 |
| ఇంటిపేరు-ఏవేదం-ఋషి-కులదైవం-ఏప్రాంతం | : | 28 |
| వార్తలు | : | 29 |
| ధారావాహికం: విద్యా,ఉద్యోగ సమాచారం,వార్తలు | : | 30 |
| వార్తలు | : | 31 |
| ధారావాహికం:చిన్నారుల పేజి | : | 32 |
| అక్టోబరు నెల రాశిఫలాలు | : | 33,34 |
| యజ్ఞోపవీతం-వివాహబంధం,వధూవరుల సమాచారం | : | 35 |
| నెల్లూరివారి వివాహ సమాచారం | : | 36,37 |
| ప్రకటన | : | 38 |

email: yagnopaveetham@gmail.com
email: yagnopaveetham.2008@gmail.com

రేపటి చరిత్ర తన గురించి ఘనంగా చెప్పుకోవాలని కోరికలు పెంచుకుంటూ శ్రమించేవాడు కర్పూరం వంటివాడు.

## మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్, సెల్: 9963203924
శ్రీ వలివేటి వేంకట సుబ్రహ్మణ్యం, అలకాపురికాలని,హైదరాబాద్,040-20061766.
శ్రీకలవలకొలనుశ్రీనివాసరావు,(కల్యాణకల్పతరువు),విజయనగర్‌కాలని,హైదరాబాద్,
శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:9292659347,8816276614.
శ్రీచీమలమఱ్ఱి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: 08592-237035.
శ్రీనడింపల్లి కృష్ణ,తిరుపతి,సెల్:9849263524.
శ్రీఏ.వి.రమణయ్య,గిద్దలూరు, ఫోన్:8106492425
శ్రీజి.వి.గోపాలం,పార్వతీపురం,విజయనగరం జిల్లా,సెల్:9441215982.
శ్రీదోర్భాల కాశీనాథ్‌శర్మ,ఫత్తేనగర్,హైదరాబాద్,సెల్: 9441674418.
శ్రీయు.వి.సుబ్రహ్మణ్యం,శ్రీకాళహస్తి, సెల్:9963914539.
శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:9247332807,08647-231580.
శ్రీ యం.సుబ్రహ్మణ్యం,రైల్వేకోడూరు,కడపజిల్లా,

### విలేకరులు

శ్రీవంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: 8019979039.
శ్రీఇరువంటి శివరామకృష్ణప్రసాద్,మాచెర్ల,గుంటూరుజిల్లా,సెల్: 9490554072.
శ్రీగుదె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: 9959147854.
శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,
శ్రీజె.ఆర్.బి.గురుప్రసాద్,సోమల,చిత్తూరుజిల్లా,సెల్:9701971459,సెల్:08583-246419
శ్రీగుడి చంద్రశేఖర్,పెద్దశంకరంపేట,మెదక్ జిల్లా,సెల్:9866736020.
శ్రీజె.ఆర్.బి.గురుప్రసాద్,సోమల,చిత్తూరుజిల్లా,సెల్:9701970459,08583-246419.
శ్రీవి.వి.సుబ్రహ్మణ్యం,కలవకుంట్ల,పోరుమామిళ్ళ ,కడపజిల్లా,సెల్:9440432260

### యం.ఓ లేదా ఆన్‌లైన్‌లో పైకం పంపేవారికి మనవి:

మార్చి 9వ తేదీ నుండి స్టేట్‌బ్యాంకు ఆన్‌లైన్ చెల్లింపులకు గతంలో ఉన్న సర్వీసుచార్జి రూ.10/- నుండి ఏకంగా రూ.50/-లకు పెంచింది.అందువలన మన చందా రెన్యువల్స్‌గాని లేదా ఇతరత్రా సంధ్యావందనం వి.సి.డిలకు లేదా వివాహబంధం కొరకు పంపే వారు ఇక నుంచి ఈ.యం.ఓ ద్వారా పోస్టాఫీసులో చెల్లించి, అదే రోజు పోస్టుకార్డుపై మీచిరునామాపూర్తిగా వ్రాసి,అందులో మీసెల్ నెం బరు వ్రాసి తప్పక పంపవలసిఉంది. ఈ విషయం ఈ.యం.ఓ పంపేవారు తప్పక గమనించి ఆచరించాలి. మీకు స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో ఖాతా ఉంటే ఎలాంటి సర్వీసు చార్జీలు లేకుండా మీరు చెక్కు ట్రాన్స్‌ఫర్ చేయవచ్చు లేదా నెట్ ట్రాన్స్‌ఫర్‌చేసేవారు ఏచార్జీలేకుండా పంపుకోవచ్చు.వారు వెంటనే **9966250595** కు మెజేజ్ ఇవ్వాలి. చందా రెన్యువల్‌వారు వారి చందానెంబరు తప్పక తెలుపుతూ,బ్యాంకులో పైకం పంపినట్లు తెలపాలి.

*సిండికేట్‌బ్యాంకు ద్వారా పంపాలనుకున్నవారు...*

ఎలాంటి సర్వీసుచార్జీలేకుండా చెల్లించవచ్చునని ఇక్కడ బ్యాంకు వారు తెలిపారు. కొన్ని శాఖలలో రూ.10నుండి రూ.20/- సర్వీసు చార్జీలు వసూలు చేస్తున్నారు. చిన్నమొత్తాలకు ఎలాంటి సర్వీసుచార్జీలు ఉండ వని ఇక్కడి సిండికేట్ బ్యాంకు వారు తెలిపారు.మీరు విచారించు కొని ఈ సదుపాయాన్ని వినియోగించుకోదచ్చు. -సంపాదకులు

### సెప్టెంబరు నెలలో చేర్పించిన యజ్ఞోపవీతం ఆత్మీయుల జాబితా

త్రిపురాంతకం బ్రాహ్మణ సత్రంవారు - ఒకరిని.
మా ప్రతినిధి శ్రీయం.యస్.శర్మ,,రైల్వేకోడూరు వారు - ఒకరిని.
మా ఆత్మీయుల్ఖు శ్రీతెలకపల్లి విశ్వనాధశర్మ,- ఒకరిని.
మా ఆత్మీయులు శ్రీగణపవరపు రంగారావు,సత్తెనపల్లి- ఒకరిని.
మా ఆత్మీయులు శ్రీభండారం సాయికృష్ణశర్మ,కొత్తపట్నం-ఒకరిని
వీరేగాక మరికొందరు విడి విడిగా చందాలు సేకరించి పంపిన ఆత్మీయులకు ధన్యవాదాలు!

విడుదల య్యింది
యజ్ఞోపవీతం వారి
వివాహబంధం-2
ఈ జాబితాతో మీ ఇంట పెళ్లే మరి!
509 మంది అమ్మాయిల జాబిత
వెల రూ.150/-ఇతర
రాష్ట్రాలవారు,గ్రామీణప్రాంతాలవారు
రూ.200/- పంపాలి.
వివరాలకు: 9966260595.


సాయిసన్నిధి
బాబా భక్తుల ఆత్మీయ మాస పత్రిక
వార్షి చందా రూ.180/-
వివరాలకు:-సాయిసన్నిధి,5/51,శివాలయంవీధి
మార్కాపురం-523316.ప్రకాశంజిల్లా.

### సేవాతత్పరులు-రాళ్ళపల్లి



నెల్లూరుకు చెందిన విశ్రాంత తహసీల్దార్ రాళపల్లి రామసుబ్బారావు. ఈయన చదుకునే ప్రాయం నుంచి నాయకత్వ లక్షణాలను అంది పుచ్చుకుని సాహిత్య, సాంస్కృతిక. సేవా కార్యక్ర మాలలో ముందుండే వారు. సతీమణి రాళపల్లి సుబ్బలక్ష్మీ ప్రముఖ సంగీత విద్వాంసురాలిగా రేడియో, దూదర్శన్ లలో పనిచేశారు. కుమార్తె, మనుమడులను సైతం సంగీతంలో ప్రావీణ్యాన్ని సంపాదించే దిశగా ప్రోత్సాహిం చారు. సతీమణిని ప్రజాప్రతినిధిగా నగర ప్రజల దరికి చేర్చారు. **పేద బ్రాహ్మణుల పిల్లల ఆర్థిక ఇబ్బందుల కారణంగా విద్యావకా శాలకు దూరమవు తున్నారనే ఉద్దేశంతో బ్రాహ్మణ మహాసభకు అనుబంధంగా విద్యా ట్రస్టు ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు.** దాతల సహకారంతో ప్రతి ఏడాది ఈ ట్రస్టు ద్వారా ఉన్నత విద్యకు ఆర్థిక ప్రోత్సాహ కాలను అందిస్తున్నారు. **జిల్లాలో జరిగే సాహిత్య, సాంస్కృతిక, ఆధ్యాత్మికకార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటూ ముందుకు సాగు తున్నారు.** వీరు నెల్లూరుజిల్లాలో బ్రాహ్మణ ప్రము ఖులుగా వర్ధిల్లుతూ,తనను ఆశ్రయించిన వారికి తగిన రీతిలో స్పంధించి ఆదుకోవడం వీరికి ఉన్న గొప్ప సుగుణం.

గాయత్రి యంత్రం







సంపాదకీయం

# బ్రాహ్మణునికి విద్యాఉపాధికి మార్గాలేవి?

రిజర్వేషన్ల ఫలితంగా విద్యాఉపాధిలో బ్రాహ్మణులు వెనుకబడిపోతున్నారు. దీన్ని గురించి మేధావులైన,ఉన్నత ఉద్యోగాలు అనుభవించిన వారు,బ్రాహ్మణ ప్రజాప్రతినిధులు,బ్రాహ్మణ పారిశ్రామిక వేత్తలు చాలా సీరియస్‌గా ఆలోచించాలి.నేటి యువతకు మనం ఎలా ఉపయోగపడాలి? అన్నది చిత్తసుద్ధితో చర్చించి,తగురీతిన అడుగులు వేయాలి.

దివంగిత ముఖ్యమంత్రి డా॥వై.యస్.రాజశేఖరరెడ్డి తెల్లకార్డుదారులైన కుటుంబాలకు ఫీజురీయింబర్సు మెంటు వల్ల కొందరు బ్రాహ్మణులు,ఇంజనీరింగ్ వంటి విద్యను అభ్యసించగలుగుతున్నారు. చంద్రబాబు ఈపథకం ఎత్తివేస్తే లేదా కులప్రాతిపధిగా అమలు పరిస్తే మనం ఈ అవకాశంకూడా కోల్పోతాము. అగ్రకులాలకు రిజర్వేషన్ డిమాండ్ వుంది. ఇది ఏప్రభుత్వం అమలు పరిచే దిశగాకృషిచేయడంలేదు.దీనవల్ల అగ్రకులాలవారు ఎంతో నష్టపోతున్నారు.మరీ ముఖ్యంగా బ్రాహ్మణుల పరిస్థితి దుర్భరమయ్యింది.మెరిట్ ఉన్నా రిజర్వేషన్ల ఫలితంగా అన్యులకు తక్కువ మార్కులు వచ్చినా విద్యా,ఉద్యోగ అవకాశాలు లభిస్తున్నాయి. మేధాసంపత్తికి తగిన అవకాశాలు ఇస్తున్నందువల్ల సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల్లో బ్రాహ్మణుల్లో ఎక్కువశాతం మంది ఉపాధి అవకాశాలు దక్కించుకుంటున్నారు.ఇదీ లేకపోతే మన పరిస్థితి దుర్భరంగా ఉండేది.ఆస్థికత్వాన్ని,పెద్దలు తమకిచ్చిన సంప్రదాయ వారసత్వాలను కాపాడుకొస్తున్న బ్రాహ్మణులకు కనీసం దేవాలయ శాఖలోనైనా రిజర్వేషన్ విధానాన్ని ప్రభుత్వాలు కల్పించవచ్చుకదా.పనిలో ఏకాగ్రత,లక్ష్యం,ప్రతిభ,నిజాయితి కలిగిన బ్రాహ్మణులకు విద్యా ఉపాధిరంగాల్లో కనీసం ఓ ఐదేళ్ళపాటు రిజర్వేషన్లు అమలు పర్చి చూడండి. అపుడు ఈ వ్యవస్థ ఎలా ఉంటుందో పాలకులకు తెలిసిపోతుంది. ఓట్లకోసం బడుగు,బలహీనవర్గాలకు రిజర్వేషన్ రాజ్యాంగపరంగా కేటాయించిన కాలపరిమితికంటే ఎక్కువగా పెంచుకుంటూ పోవడంతో స్కిల్ దెబ్బతిని వ్యవస్థలో మూల స్ధంభాలైన బ్రాహ్మణుడు మేథాసంపత్తి ఉండీ నిరూపయోగంగా మిగిలిపోతున్నాడు.

ప్రభుత్వసంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగుల్లో ఒక అధ్యయనం జరపాలి.ఆశ్రితపక్షపాతం లేకుండా,లంచగొండితనంలేని క్రమశిక్షణ కలిగినవారు ఎవరన్నది అధ్యయనం చేస్తే ఎక్కువశాతం మంది బ్రాహ్మణ కులస్థులే ఉంటారు.తనకు కులస్థుడికి,తన స్వంత అన్నదమ్ములకు,కొడుకుకు సైతం అవకాశాలు ఉండీ వినియోగ పడలేనివారు ఎవరైనా ఉన్నా రంటే వారు బ్రాహ్మణులే అని తేలిపోతుంది. ఈ సుగుణాన్ని ఎవరూ గుర్తించలేక బ్రాహ్మణుడ్ని అసమర్ధులుగా తలుస్తున్నారు.ఉన్నతస్థాయి ఉద్యోగాలు చేసి పదవీవిరమణ చేసినబ్రాహ్మణులు నేటి యువతకు విద్యా,ఉపాధికొరకై తగు సూచనలు,సలహాలతోపాటు తగు శిక్షణ ఇవ్వాలి.మనకెందుకులే అనుకుంటే మనం జాతికి ద్రోహం చేసినవారమౌతామని మర్చిపోకండి.విద్యా,ఉపాధి అన్నది మనకు ఉన్న ఛాలెంజ్.సత్వరచర్యలు చేపట్టి భావితరాలకు బాటలు వేయాలి.ఈ దిశగా మనం ముందుకు సాగాలి మిత్రమా!



– ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు నిర్మోహమాటంగా తెలుపవచ్చు email: editoryagnopaveetham.com

# అక్టోబరు,నవంబరు,డిసెంబరు,జనవరి 2015 నెలల పండుగలు,సెలవులు,మరియు శుభముహుర్తాలు

**అక్టోబరు 2014 పండుగలు**

1 మూల సరస్వతీపూజ
**2 దుర్గాష్టమి, మహర్నవమి, మహాత్మాగాంధీ జయంతి**
**3 విజయదశమి, శమీపూజ**
5 గోద్వాదశి, పద్మనాభ ద్వాదశి, బక్రీద్
8 వాల్మీకి జయంతి
10 అట్లతద్ది, చిత్తకార్తె
12 సంకటహర చతుర్థి
21 ధన్వంతరి జయంతి, ధన త్రయోదశి
22 మాస శివరాత్రి, నరకచతుర్థశి
**23 దీపావళీ అమావాస్య, కేదార వ్రతం,**
సత్యసాయి జన్మదినం
24 స్వాతి కార్తె, ఆకాశదీప్రారంభం, భగినీహస్తభోజనం
26 మొహరం నెల ప్రారంభం, త్రిలోచన గౌరీ వ్రతం
**27 నాగుల చవితి ,**
28 నాగుల పంచమి

**నవంబరు 2014**

**2.యజ్ఞవల్క జయంతి**
**3.మతత్రయ ఏకాదశి**
**4.చిల్కుఏకాదశి, క్షీరాబ్ధిపూజ, చతుర్మాస వ్రత సమాప్తి,**
**6.కార్తీకపౌర్ణమి, విశాఖ కార్తె**
**10.సంకటహరచతుర్థశి**
**13.భానుసప్తమి**
**14.నేహ్రూ జయంతి**
**18.గురుఏకాదశి**
**19.అనూరాధ కార్తె**
**20.మానశివరాత్రి, ధన్వంతరీ జయంతి**
**27.నాగుల పంచమి**
**28.సుబ్రహ్మణ్యషష్ఠి**
**29.కాలభైరవాష్టమి**
**30.శుక్రమౌఢ్యమి త్యాగము**

**డిసెంబర్-2014**

**2.గీతా జయంతి, జ్యేష్ఠ కార్తె**
**3.మత్స్యద్వాదశి**
**4.హనుమాన్ వ్రతం**
**6.దత్తాత్రేయ జయంతి**
**16.ధనుర్మాసారంభం, మూలకార్తె**
**18.సఫలైకాదశి**
**20.మాసశివరాత్రి, శనిత్రయోదశి**
**21.సంకటహరచతుర్థి**
**25.క్రిస్మస్**
**29.పూర్వాషాఢ కార్తె**

**జనవరి 2015 పండుగలు**

**1.ముక్కోటి ఏకాదశి, వైకుంఠ ఏకాదశి, ఆంగ్ల సంవత్సరాది,**
**8.సంకష్టహర చతుర్థి**
**10.త్యాగరాజస్వామి ఆరాధన**
**14.భోగిపండుగ, మకరసంక్రమణం**
**15. సంక్రాంతిపండుగ**
**17.కనుమ, బొమ్మల నోము**
**19.మాసశివరాత్రి**
**21.మాఘస్నానములు ప్రారంభం**
**24.తిలచతుర్థి, శ్రీపంచమి**
**26.రథసప్తమి, రిపబ్లిక్ డే**
**27. భీష్మాష్టమి,**
**28.మధ్వనవమి**
**30.భీష్మఏకాదశి, గాంధీవర్థంతి, అంతర్వేది తీర్థం**

***20.9.2014 శనివారం నుండి 30.10.2014 ఆదివారం వరకు శుక్రమౌఢ్యమి అందువలన ఆశ్వయుజ, కార్తీకమాసములలో ముహూర్తాలు లేవు.***

## అక్టోబరు 2014

1.బుధ సప్తమి మూల డోలారోహణస్య మకరో ర.ప.2.28
3.శుక్ర నవమి ఉ.షా విజయ ముహూర్త కాల: ప.2.12 కుంభో ర సా.4.38
4.శని దశమి శ్రవణ డోలారోహణస్య మకరో ర ప.2.15
26.ఆది శు.తదియ అనూరాధ డోలారోహణస్య మకరో మతాం ర ప.12.48
30.గురు సప్తమి ఉ.షా అన్నప్రాశనస్య వృశ్చికో ర ఉ.7.51 డోలారోహణస్య మకరో ర ప.12.32

## నవంబరు 2014

1 శని నవమి ధనిష్ఠ డోలారోహణస్య మకరో మతాం ర ప.12.24 కుంభో ర ప.2.43
2.ఆది దశమి శతభిషం డోలారోహణస్య మకరో ర ప.12.20
5.బుధ చతుర్థశి రేవతి అన్నప్రాశనస్య వృశ్చికో మతాం ర ఉ.7.55(శుభనవాంశ).
9.ఆది బ.తదియ రోహిణి అన్నప్రాశనస్య వృశ్చికో ర ఉ.7.12 డోలారోహణస్య మకరో ర ప.11.53
17.సోమ దశమి ఉత్తర అన్నప్రాశన డోలారోహణాదీనాం మకరో ర ఉ.11.21 డోలారోహణస్య మేషో వసు: సా.4.49
24.సోమా శు.విదియ మూల డోలారోహణస్య మేషో ర సా.4.22
26.బుధ చవితి ఉ.షా డోలారోహణస్య మేషో మతాం ర సా.4.14
27.గురు పంచమి శ్రవణం డోలారోషణస్య కుంభో మతాం ర ప.1.01

## డిశంబరు 2014

2014-డిసెంబర్-3 బుధవారం: మార్గశిర శుద్ధ ద్వాదశి, శ్వని నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.9.15 ని॥లకు అన్నప్రాశన, డోలారోహణం, ఉపనయనము.

2014-డిసెంబర్-7 ఆదివారం: మార్గశిర బ.పాడ్యమి, మృగశిర నక్షత్రం, ధనుర్లగ్నం, ఉ.8.41 ని॥లకు అన్నప్రాశన, వివాహం, గృహప్రవేశం, క్రమవిక్రయాదులకు.

2014-డిసెంబర్-8 సోమవారం: మార్గశిర బ.తదియ, పునర్వసు నక్షత్రం, తులాలగ్నము, తె.4.20ని॥లకు గృహప్రవేశం.

2014-డిసెంబర్-10 బుధవారం: మార్గశిర బముళ చవితి, పుష్యమి నక్షత్రం, ధనుర్లగ్నం ఉ.8.22 ని॥లకు అన్నప్రాశన, గృహారంభం, క్రయ విక్రయాదులకు.

2014-డిసెంబర్-12 శుక్రవారం: మార్గశిర బహుళ షష్ఠి, మఖ నక్షత్రం, తులాలగ్నము, తె.4.06 ని॥లకు వివాహం.

2014-డిసెంబర్-15 సోమవారం: మార్గశిర బహుళ నవమి, ఉత్తర నక్షత్రం, కుంభలగ్నం, ఉ.11.42 ని॥లకు ఉపనయనము, క్ర విక్రయాదులకు, విద్యారంభం.

## జనవరి 2015 :- శుభముహూర్తాలు

పుష్యమాసము - శూన్యమాసము ముహూర్తాలు ఉండవు -

జనవరి 23 గురువారం మాఘ శుద్ధ విదియ, ధనిష్ఠ నక్షత్రం, మీనలగ్నము, ఉ.10.07 ని॥లకు అన్నప్రాశ, వివాహము, ఉపనయనము.

జనవరి 22 గురువారం మాఘశుద్ధ విదియ, శతభిష నక్షత్రం, తులాలగ్నము, రా.1.28 ని॥లకు వివాహము

జనవరి 24 శనివారం మాఘశుద్ధ పంచమి, ఉత్తరాభాద్ర నక్షత్రం, తులాలగ్నము, రా.1.20 ని॥లకు వివాహము, గృహప్రవేశము

జనవరి 25 ఆదివారం మాఘ శుద్ధ షష్టి, ఉత్తరాభాద్ర నక్షత్రం, మీనలగ్నము, ఉ.10.04 న॥లకు అన్నప్రాశన, ఉపనయనము, అక్షరాభ్యాసం

జనవరి 29 గురువారం మాఘశుద్ధ ఏకాదశి, రోహిని నోత్రం, తులాలగ్నము, రా1.05 ని॥ వివాహం, గృహప్రవేశము

జనవరి 30 శుక్రవారం మాఘశుద్ధ ఏకాదశి, మృగశిర నక్షత్రం, ధనుర్లగ్నము తె.5.07ని॥లకు వివాహము గృహప్రవేశము

మన ఆలోచనల బట్టే మన జీవితం రూపొందుతుంది

## బాబుగారి బడ్జెట్‌లో బ్రాహ్మణులకు కేటాయించిన రూ.25కోట్లకు ప్రణాళికేది ?

చంద్రబాబు పాలన 100రోజుల పండుగచేసుకొని శరవేగంగా పయనిస్తుంది.చంద్రబాబు ప్రమాణస్వీకారంలో చేసేరోజు చేసిన ఐదు సంతకాలలో ఒక్కటీ అమలుకు నోచుకోలేదు. ప్రతిరోజూఈనాడు, ఆంధ్ర జ్యోతి పత్రికల్లో రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి కనిపిస్తుంది గానీ,ఒక్కటీ కార్యరూపం దాల్చలేదు. దీనిలో మనదీ ఉంది. బ్రాహ్మణుల రోసం రూ.25కోట్లరూపాలు బాబుగారు ప్రకటించారు. అయితే ఇప్పటికీ దాని బ్లూప్రింట్ ఏమిటన్నది తెలియదు. ఈ పథకం బ్రాహ్మణుల్లో ఏవర్గానికి ఉపయోగపడుతుంది. ఏశాఖ దీనిని నిర్వహిస్తుంది. అసలు ఈ పథకం ఏమిటి? అన్నది రాష్ట్ర మంత్రులకు కూడా తెలియదంటున్నారు. ఈ విషయం చంద్రబాబుగారే సెలవివ్వాలని అంటున్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టి కూడా నెలరోజులైంది. ఒక ఈ బడ్జెట్ కాలపరిమితి మార్చి 15,అంటే కేవలం ఆరునెలల కాలం మాత్రమే ఉంది.ఈ కేటాయించిన బడ్జెట్ మురిగిపోకుండానే తగు చర్యలు చేపడ్తైగాని చంద్ర బాబు చిత్తసుద్ధి,నిజాయితి వెల్లడికాదు.

## బ్రాహ్మణుల ప్రతిష్ఠను దెబ్బతీస్తున్న ఏ.ఐ.బి.యఫ్‌కు మూడు కార్యవర్గాలు !

ఆల్ ఇండియా బ్రాహ్మిణ్ ఫెడరేషన్ ఒకటే ఉందని భావిస్తున్నాము. కాగా మన రాష్ట్ర సమాఖ్య మాజీ అధ్యక్ష కార్యదర్శులు కోట శంకరశర్మ,పెద్దిబొట్ల లక్ష్మీనారాయణల ప్రాతినిధ్యంతో రెండు ఫెడరేషన్‌లుగా ఏర్పడ్డాయి.అలాంటి రెండు ఫెడరేషన్‌లు ఇటీవల కోట శంకరశర్మ ఆధ్వర్యంలో తిరిగి ఒక ఫెడరేషన్‌గా ఇటీవల ఎన్నికలు నిర్వహించబడ్డాయి.ఇంతటితో కథ సఖాంతం కాలేదు.కాగా ఆగష్టులో హైదరాబాద్‌లో అఖిలభారత బ్రాహ్మణ సమాఖ్యపేరుతో ఒక సమావేశం జరిగింది. దీనికి పుష్పగిరి పీఠాధిపతి కూడా హాజరయ్యారు.బ్రాహ్మణుల కోసం డీమ్డ్ యూనివర్సిటీ ఏరాపటు చేయగలమని వెల్లడించగా వివిధ దినపత్రికల్లోపాటు మన యజ్ఞోపవీతంలో కూడా ఈ వార్తను ప్రచురించబడింది. కోటశంకరశర్మ,పెద్దిబొట్ల లక్ష్మీనారాయణలు కలిసిన ఫెడరేషన్ ఒకటి కాగా మరొకటి గతంలో శంకరశర్మ ప్రాతినిధ్యం వహించిన ఫెడరేషన్‌లో సెక్రటరీగా చేసిన కులకర్ణి ఇటీవల కటక్‌లో ఒక సమావేశం ఏర్పాటు చేసి అతి త్వరలో విశాఖపట్టణంలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిసింది. ఈ ఫెడరేషన్‌లో హైదరాబాద్‌కు చెందిన ఆనందసూర్య ప్రాతినిధ్యం వహించగలరని తెలిసింది.మనకు తెలిసింది ఇప్పటికి మూడు కాగా,ఇతర రాష్ట్రాల్లో మరింకెన్ని ఇలా ఆల్ ఇండియా బ్రాహ్మిణ్ ఫెడరేషన్ పేరుతో ఎన్ని ఉన్నాయో తెలియడంలేదు.ఇక మన రాష్ట్ర సమాఖ్య శంకరశర్మ,లక్ష్మీనారాయణ నేతృత్వంలో ఒంగోలులో ఒక సమావేశం నాల్గునెలలక్రితం జరిగి ఒక హడ్‌హాక్ కమిటీని(ఐదుమంది) నియమించారు.ఆతర్వాత చంద్రమౌళి హైదరాబాద్‌లో ఒక సమావేశం నిర్వహించి 19మందితో ఒక హడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేశారు.దీనిలో తెలంగాణాకు చెందిన ద్రోణంరాజు రవికుమార్,చంద్రశేఖర్‌లు కూడా సభ్యులుగా ఉన్నట్లు చంద్రమౌళి ప్రకటించారు. అంతేకాక సమావేశంకు రానివారిని కూడా ఈ హడ్ హాక్ కమిటీలో వేశారు. ఈ విషయాన్ని వారికి ఇప్పటి వరకూ లిఖితపూర్వకంగా కూడా తెలుపబడలేదని తెలిసింది.హడ్‌హాక్ కమిటీకి కాలపరిమితి 3నెలలూ కూడా గడిచిపోయాయి. ఈ పరిస్థితిల్లో రాష్ట్ర బ్రాహ్మణ సమాఖ్య ఉంది.



## వివేకానందుల వారి గొప్ప సంస్కారం

స్వామి వివేకానంద అమెరికా పర్యటనలో ఉన్నప్పుడు ఓ అమెరికా వనిత వచ్చి స్వామిని ఇలా అడిగింది –

**"స్వామీ మిమ్మల్ని నేను పెళ్ళి చేసుకోవాలనుకుంటున్నాను. దానికి మీరు అంగీకరిస్తారా?"** దానికి స్వామి **ఆమెనుద్దేసించి "మీకు ఆ కోరిక ఎందుకు కలిగింది"** అని అడిగాడు. అందుకామె **"మీ తెలివితేటలు నాకు నాచ్చాయి. అందుచేత మిమ్మల్ని పెళ్ళాడి మీ లాంటి తెలివితేటలు కలిగిన ఓ బిడ్డను కనాలని ఉంది"** అన్నది.

స్వామి ఆమె మాటలకి ఇలా సమాధానం ఇచ్చాడు.

**"నా తెలివితేటలు మిమ్మల్ని ఆకర్షించాయి కాబట్టి మీ కోరికను తప్పు బట్టను, నాలాంటి బిడ్డను కావాలనుకోవడం తప్పు కాదు కాబట్టి, కాని దానికి పెళ్ళి చేసుకోవడం, మళ్ళీ బిడ్డను కనడం చాలా సమయం పడుతుంది. పైగా అలా జరుగుతుందని నిశ్చయముగా చెప్పలేము. మీ కోరిక తీరడానికి, నిశ్చయమైన సులువైన మార్గము ఒకటి చెబుగాను. ఇప్పుడేనేను మిమ్మల్ని నా తల్లిగా స్వీకరిస్తున్నాను. మీరు నన్ను మీ బిడ్డగా స్వీకరించండి. నావంటి తెలివితేటలు కలిగిన వ్యక్తిని బిడ్డగాపొందాలనే మీ కోరిక ఇప్పుడే నెరవేందీ."** అని ఆమెకు నమస్కరించారు.

వివేకానందుడి మాటలకు ఆ అమెరికా వనిత అవాక్కయింది.

సనాతన ధర్మాన్ని పాటిస్తూ, హిందువునని ఆ వివేకానందుడి వారసులమనిమనం గర్వంగా చెప్పుకోవాలి.

# తెలుగు భాష గురించి

**తెనెలొలికే భాష తెలుగు**
**అమ్మదనం నిండిన కమ్మనైన భాష తెలుగు**
**యాబది ఆరక్షరాల రత్నమాల తెలుగు**
**ఏదేశమేగినా నీ ఆత్మభందువు తెలుగు**

తెలుగుభాష కమ్మనైన మధురామృత భాండం. మాట్లాడడానికి ఎంతో సరళంగా ఉంటుంది. భారదతదేశంలో ఉన్న ప్రస్తుత ప్రపాచీన భాషల్లో మన తెలుగు ఒకటి. తెలుగుభాషకు మూలబిందువు సంస్కృతం. ఇది 70 శాతం వరకూ సంస్కృతంను పోలి ఉంటుంది. మన భాషను ప్రపంచవ్యాప్తంగా 73 మిలియన్లమంది ప్రజలు మాట్లాడుతున్నారు. ప్రపచంలో ఎక్కువగా మాట్లాడే భాషల్లో తెలుగు 15వ స్థానం ఆక్రమించింది. భారతదేశంలో 2వ స్థానంలో ఉంది తెలుగు. తెలుగును మన ఆంధ్రప్రదేశ్‌లోనే కాకా చుట్టుపక్క రాష్ట్రాలలోనూ ఇతర దేశాలైన సింగపూర్, ఫిజ్జిలలో మాట్లాడేవారున్నారు. ఇంచుమించు ప్రపంచంలో ఏమూలకెళ్లినా మన తెలుగు వారుంటారు.

**మన తెలుగు భాష యొక్క చరిత్రను పరిశీలిస్తే –**

వ్యాసుడు రచించిన మహాభారతంలో ఆంధ్రుల శబ్దం మనకు కనిపిస్తుంది. ఆంధ్ర, తెలుగు పదాలు ఒక దానికి ఒకటి పర్యాయపదాలు. ఆంధ్ర అనేపదం క్రీస్తు పూర్వం 600లో మొదటగా ఐతరేయ బ్రాహ్మణంలో జాతిపరంగా ఉపయోగించబడింది. తెలుగును మొదట తెనుగు అని పిలిచేవారు. తర్వాత రూపాంతరంలో తెలుగుగా స్థిరపడింది. తెలుగు అనే పదం ఏర్పడటానికి అనేక వాదనలు మనకు వినిపిస్తాయి. తేనె అంటే దక్షిణదిక్కు అని అర్థం దక్షిణాన నివసించేవారు కాబట్టి ఇక్కడ ఉండేవారిని తెనుగువారు అంటారని ఒక వాదన.

**తెలుగు భాష యొక్క చరిత్ర–**

ఆంధ్రదేశంలో క్రీస్తుపూర్వం 7వ శతాబ్దం నుండే అచ్చ తెలుగు గ్రంధాలు లభ్యమవుతున్నాయి. నన్నయ్య కాలం నుండి ఇంకా ఎక్కువ రచనలు మనకు లభిస్తున్నాయి. తెలుగుభాష శాతవాహునుల కాలం నాటి నుండి ఉన్నా ఇక్ష్వాకుల కాలంలో చాలా అభివృద్ధి సాదించింది. కాని చాళుక్యుల కాలంలో శాశనాలు మనకు లభ్యమయ్యాయి.

**తెలుగుభాష లిపి –**

తెలంగా, తెలింగా, తిలాంగ్ అనేవి తెలుగు లిపికి ఉన్న పేర్లు. తెలుగు వారు రాసే లిపిని ఆంధ్రీలిపి అని అంటారు. మొదట తెలుగు లిపి ఇలా ఉండేది కాదు గంటతో తాటాకులు మీద రాస్తుంటే చిరిగిపోతున్నాయి అని గమనించి మన పూర్వికులు అక్షరాలను గుండ్రంగా రూపొందించారు. నన్నయ్య కాలంలో వేంగీ, చాళుక్య లిపిలో మార్పులు ప్రారంభమై కన్నడ, తెలుగు లిపిలుగా విడిపోయాయి. తరువాత అనేక రకాలుగా మార్పులు చందుతూ ఇపుడు మనం వ్రాసే తెలుగుగా మారింది. మనం ఇపుడు పిలిచే తెలంగాణా అనేపేరుకూడా తెలంగా అనే పదం నుండే వచ్చింది.

**పురాణాలలో తెలుగువారి యొక్క వైశిష్ట్యం –**

విశ్వామిత్రుడు కుమారులులో కొందరు ఆంధ్రులు అనే పేరుతో నివసించేవారు అని ఐతరేయ బ్రాహ్మణంలో ఉంది. మహాభారతయుద్ధం నందు ఆంధ్రథులు కౌరవులు తరపున పోరాడారని మహాభారత గ్రంథంలో చెప్పబడుతుంది. కాల్పీశాశనం ప్రకారం ఆంధ్రులు బౌద్ద మతం స్వీకరించారట. శబ్దకల్పద్రుమం ప్రకారం ఆంధ్రదేశానికి ఉత్తరాన పూరీజగన్నాథం, మధ్యన శ్రీశైలం దక్షిణాన చోళదేశం కలదు. భాగవతం ప్రకారం మగధ చక్రవర్తి కుమారుడు ఆంధ్రదేశాన్ని పరిపాలించాడు.

---



# గురుగీత


**గు**రుగీత స్కాంధ పురాణములో ఉంది. దీనిని **"సనత్కుమార సంహిత"** అని కూడా అంటారు. సనత్ కుమార సంహిత మూడు అధ్యాయాలుగా విభజించబడింది**పార్వతీ పరమేశ్వరుల మధ్య సంవాద రూపములో నడచిన పవిత్ర విషయమే గురుగీత.**

**భగవంతుని గురించి తెలుసుకొనగోరేవారికి ఇది జ్ఞాన జ్యోతి**

**గురువు చూపిన మార్గాన్నను సరించాలి. మనలని ఆవరించిన మాయను తొలగించుకోవడానికి ప్రయత్నించి. మనలో ఆత్మజ్ఞానాన్ని పెంపొందించుకునేందుకు కృషి చేయాలి.**

# ఇస్లామిక్ విద్యార్థి ప్రశ్నే హిందూధర్మంవైపు మళ్ళించింది

– మాజీ డీజీపీ డాక్టర్ అరవిందరావు



**అది** 1994లో అనుకుంటూ.... మత ఘర్షణ లకు సంబంధించిన కేసులో ఇస్లామిక్ విద్యార్థి సంస్థకు చెందిన కొందరు యువకుల్ని విచారిస్తున్నాం. వాళ్లతో మాట్లాడుతూ ఈ **మార్గం ఎందుకు ఎంచుకున్నారు?** అని అడిగాను. **"అది మా ధర్మం. మాకు ఒకే దేవుడు మాది ఒకే మతం. మా ధర్మం ప్రకారమే ఈ పని చేస్తున్నాం. మీకు ముక్కోటి దేవతలు. అనేక మార్గాలు. మీకు మేం చెప్పేవి అర్థం కాదు. ఎందుకంటే మీకు మీ ధర్మం గురించి తెలియదు"** అన్నారా యువకులు. వారి మాటలు నాలో ఆలోచన రేకెత్తించాయి. **అసలు మన హిందూ ధర్మం అంటే ఏమిటి? మహోన్నతంగా చెప్పుకునే మన ధర్మం గురించి మనకు ఎంత వరకు తెలుసు? సనాతనమైన భారతీయ ధర్మానికి, ధర్మాచరణకు మనం ఎందుకు దూరం అవుతున్నాం?** అని ఆలోచించాను. **పుస్తక పఠనం ప్రారంభించాను. మహామహోపాధ్యాయ పుల్లెల రామచంద్రుడు** వంటి సద్గురువులు లభించడం నా సుకృతం. **భగవద్గీత, వేదాంత గ్రంథాలు చదవడం మొదలుపెట్టాను. భారతీయ వేదాంతం లోతులు తెలుసుకోవాలంటే సంస్కృతం తెలియాలి. అందుకోసం సంస్కృతంలో ఎం.ఏ చేశాను. ఆ తరువాత ఉపనిషత్తుల మీద పరిశోధన ప్రారంభించాను. డాక్టరేట్ కోసం నా సిద్ధాంత వ్యాసాన్ని సంస్కృతంలోనే రాశాను. డాక్టరేట్ వచ్చింది. డీజీపీగా 2011లో పదవీ విరమణ చేశాను. ఆ క్షణం నుంచి నా దృష్టినంతా ఆధ్యాత్మిక విషయాల అధ్యయనం. రచన, ప్రసంగాల మీదే కేంద్రీకరించాను.** <u>మీ ధర్మం గురించే మీకు తెలియదు అంటూ నూనూగు మీసాల యువకులు అన్న మాటలను చాలెంజ్‌గా తీసుకున్నాను.</u> **నవతరంలో భారతీయ ధర్మం పట్ల అవగాహన పెంపొందించాలి. భారతీయత పట్ల గౌరవం లేని పాశ్చాత్య పండితుల భారతీయ సాహిత్యానికి ఆంగ్ల భాషలో వక్రీకరించిన, కుహనా వ్యాఖ్యానాలు రాస్తున్నారు. మన ప్రాచీన సాహిత్య గ్రంథాల్లోని స్ఫూర్తిని యథాతథంగా అందించే ఆధార గ్రంథాలు అటు ఆంగ్లంలో ఇటు ప్రాంతీయ భాషల్లోనూ లేవు.** ఫలితంగా పాశ్చాత్య పండితులు చేస్తున్న కుహనా వ్యాఖ్యానాలనే ఈ తరం ప్రామాణికంగా భావిస్తున్నది. ఈ ధోరణిని అరికట్టక పోతే ఇప్పటికే నిస్తేజంగా మారిన మన భారతీయ ధర్మం కొడిగట్టే ప్రమాదంగా ఉందని భావించాను. ఉపనిషత్తులు, భగవద్గీ తల ప్రామాణికత చెడకుండా సులభ శైలిలో అందించే ప్రయత్నం ప్రారంభించాను.

### గొప్ప ధర్మం.. వ్యవస్థ శూన్యం

**శతాబ్దాలుగా భారతీయ ధర్మ ప్రచారం కుంటు పడింది. మహమ్మదీయులు ఆంగ్లేయులు సుదీర్ఘ కాలం పాటు మనల్ని పాలించడం ఇందుకు ఒక కారణం కాగా భారతీయ ధర్మ పరిరక్షణకు ఒక వ్యవస్థ అంటూ ఏదీ లేకపోవడం మరో ప్రధాన కారణం. భారతీయుల బలం వారి నూతన ధర్మం. అందుకే మన ధార్మిక, సాంస్కృతిక మూలాల్ని దెబ్బ తీయడం ప్రారంభించారు.** ఆంగ్లేయులు. అనంతమైన మన సాహితీ సంపద చూసి వాళ్ల కళ్లు చెదిరిపోయాయి. ఆ విజ్ఞాన భాండాగారాలే ఎన్ని ఒడిదుకులు ఎదురైనా భారతదేశాన్ని సమున్నతంగా ఉంచుతున్నాయి. భారతీయ ఆధ్యాత్మిక విజ్ఞానాన్ని, ఆ సంపదను వారికి దూరం చేస్తే తప్ప వారు బలహీనపడరని భావించారు. **వ్యూహాత్మకంగా అన్ని వైపుల నుంచి మన సంస్కృతి, సాహిత్యం, ధర్మం మీద దెబ్బకొట్టడం ప్రారంభించారు. ఇన్ని దెబ్బలు తిన్న తరువాత మరో దేశమైతే ఏ నాడో కుప్పకూలిపోయేది. బలమైన సనాతన ధర్మ పునాదుల మీద నిర్మితమైంది కాబట్టి భారతీయ సమాజం ఆ దాడుల్ని తట్టుకుని నిలబడగలిగింది.**కాని రెండు తరాలు మన సనాతన ధర్మం, సంస్కృతి, సంప్రదాయాలకు దూరం అయ్యాయి. **వేరే మతాల వారు మన మీద వ్యూహాత్మకంగా దాడి చేయడం ఇందుకు ఒక కారణమైతే, మన ధర్మాన్ని కాపాడే బాధ్యతలను నిర్వర్తించే బ్రాహ్మణులు కాలక్రమంలో వేరే వృత్తుల్లోకి వెళ్లిపోవడంతో ధర్మపరిరక్షణ బాధ్యతను నిర్వర్తించే వారు కరువవ్వడం మరో కారణం. వేరే మతాల్లో ధర్మప్రచారానికి ఒక యంత్రాంగం ఉంటుంది. వారి ధర్మాన్ని వ్యాప్తి చేసేందుకు నిర్మాణాత్మకంగా కృషి జరుగుతూ ఉంటుంది. భారతీయ ధర్మంలో భగవంతుడితో మనల్ని అనుసంధానం చేసేది పూజారి మాత్రమే. ఆ వర్గం వారికి తప్ప భారతీయ ధర్మాన్ని కాపాడేందుకు మరెవరికీ బాధ్యత లేక పోవడం విచిత్రం. బ్రాహ్మణులు కాలక్రమంలో వేరే వృత్తులోకి వెళ్లిపోయారు. ఫలితంగా భారతీయ ధర్మాన్ని పరిరక్షించే వారు కరువయ్యారు.**

### పీఠాధిపతుల నిర్లిప్తతతో గ్రహణం

సమాజంలో వస్తున్న మార్పులను గమనించి ఆధునిక **కాలంలో కూడా మూలాల్ని కాపాడుకుంటూ ప్రజలు భారతీయ ధర్మాన్ని ఎలా ఆచరించాలి అనే విషయం గురించి ఆలోచించే వారే లేకుండా పోయారు.** భారతీయ ధర్మాన్ని పరిరక్షించే బాధ్యతను నిర్వర్తిస్తున్న పీఠాధిపతులు, స్వాములు సామాజికంగా వస్తున్న మార్పుల్ని గమనించి, ప్రజలకు మార్గదర్శనం చేయడంలో విఫలం

మిగతా ప్రక్కపేజీలో . . .

9వ పేజీ తరువాయి . . .



అయ్యారు. ఫలితంగా భారతీయత గాలిలో దీపంగా మారింది. రెండు తరాలు భారతీయ ధర్మానికి దూరం అయ్యాయి. **మా తాతగారు గొప్ప యోగి, అనేక గ్రంథాలు రాశారంటూ ఆ తరం వారి గొప్పతనం చెప్పుకోవడమే తప్ప, మనకంటూ ఏమీ మిగలకుండా పోయింది. మన క్రియా శూన్యతే అందుకు కారణం.** ఆ తరువాత తరం వారు ధర్మాచరణ, వేదాంత విజ్ఞాన సముపార్జనకు దూరం అయ్యారు. వారికి, ఏమీ తెలియదు కాబట్టి వారి పిల్లలకు కూడా ఏమీ చెప్పలేని పరిస్థితి. **ఇలా మన భారతీయ ధర్మం, సంస్కృతి, సాహితీ సంపదకు మనం దూరం అయ్యాం. మనం బలహీనంగా ఉన్నప్పుడే శత్రువులు మనమీద దాడిని తీవ్రం చేస్తారు. భారతీయ ధర్మాచరణ ఎప్పుడైతే తగ్గడం మొదలైందో ఇతర మతాల వారు అనేక మార్గాల్లో మన మీద దాడి ప్రారంభించారు. మహోన్నతమైన వేదాలు, ఉపనిషత్తులు, భగవద్గీత, ఇతిహాసాలు ఎందుకూ పనికి రాని వంటూ దుష్ప్రచారం మొదలు పెట్టారు. మనకూ వాటి గురించి ఏమీ తెలియదు కాబట్టి వారలా అంటున్నా ఏం చేయాలో పాలుపోక దిక్కులు చూస్తున్నాం.** ఈ పరిస్థితికి మనమందరము బాధ్యులమే. సమాజంలో వస్తున్న మార్పులను గమనించి, ఆధునిక కాలంలో ఎలా ధర్మాచరణ చేయాలనే మార్గదర్శనం చేసే యంత్రాంగం లేకపోవడం వల్ల ఈ అనర్థం జరిగింది. పరిస్థితి ఇలానే కొనసాగితే భారతీయ ధర్మం, వేదాంత సంపద ప్రమాదంలో పడే ప్రమాదం ఉంది. భారతీయ సమాజం దారి తప్పుతున్న ప్రతి సమయంలో శంకరులు, విద్యారణ్యుడు, వివేకానందుడు వంటి మహనీయులు జన్మించారు. భారతీయ సనాతన ధర్మాన్ని దేదీప్యమానం చేశారు. **ఉపనిషత్తులు, భగవద్గీతలలో ఉన్న సత్యాలనే వివేకానందుడు ఆధునికంగా చెప్పారు. ఆయన భారతీయ వేదాంతం గొప్పదనన్నాని ఆంగ్లంలో ప్రపంచానికి చాటిచెప్పడంతో యావత్ ప్రపంచం ఆశ్చర్యపోయి ఆయన వంక చూసింది. ప్రపంచం అలా భారతీయ వేదాంత ప్రాభవాన్ని గ్రహించింది.** వివేకానందులతో పాటు వేదాంత ప్రసంగాలు ఇచ్చే చిన్మయానంద, రంగనాథనంద వంటి వారి వల్ల ప్రపంచానికి మన గొప్పతనం తెలిసింది. ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో భారతీయ వేదాంత విజ్ఞానం మీద పరిశోధనలు జరుగుతున్నాయి. **హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో వేదాధ్యయనం గురించి ఒక ప్రాజెక్టు చేసున్నారు.** భారతీయ వేదాంత విజ్ఞానం ఏమిటో తెలుసుకునేందుకు కొందరు పరిశోధన చేస్తుంటే మరికొందరు ఆ విజ్ఞానాన్ని ఎలా కూల్చాలో తెలుసుకునేందుకు అధ్యయనం చేస్తున్నారు. కొందరు కంకణం కట్టుకుని మన ధర్మం, వేదాంతం పైన దుష్ప్రచారం చేస్తున్నారు. దీన్ని తిప్పి కొట్టడం భారతీయులుగా మనందరి కర్తవ్యం.

**వేదవిజ్ఞానంతో ఆత్మగౌరవం**

శతాబ్దాలుగా సంస్కృత విద్యకు దూరమయ్యాం. సంస్కృత భాషలో ఉన్న ఉపనిషత్తులు, భగవద్గీత, ఇతిహాసాలను చదువుకోకుండా వదిలేశాం. ఫలితంగా భారతీయ ధర్మానికి దూరమయ్యాం. భగవద్గీతలో ఎన్నో ఆధునిక విషయాలు ఉన్నాయి. అంతెందుకు మన సుమతీ శతకం, వేమన శతకాల్లో ఎన్నో అద్భుత సత్యాలు దాగి ఉన్నాయి. పూర్వం పెద్దవారు పిల్లలకు ఈ శతకాలన్నింటినీ చెప్పేవారు. ఇతిహాసాలను కథలుగానైనా చెప్పేవారు. ప్రతిఇంట్లో భగవద్గీత నిత్యపారాయణ గ్రంథంగా ఉండేది. ఈ కాలం వారిని శతకాలు చదవమన్నా, రామాయణ, భారతాలు చదవమన్నా ఇదేం చాదస్తం! అంటారు. సంస్కృత భాష విషయానికి వద్దాం. పూర్వం సంస్కృత భాష ఆసేతు హిమాచలం అనుసంధాన భాషగా ఉండేది. 17వ శతాబ్దం వరకు సంస్కృతమే వ్యవహారిక భాషగా ఉండేది. ఫలితంగా సంస్కృత భాషలో అపారమైన సాహితీ సంపద సృష్టి జరిగింది. ఆంగ్లేయుల రాకతో సంస్కృత భాషకు దూరమయ్యాం. క్రమంగా సంస్కృతంలో ఉన్న ఆ వేదవిజ్ఞానానికి కూడా దూరం కావడం మొదలైంది. **ఈ పరిస్థితుల్లో మన భారతీయ వేదాంత విజ్ఞానాన్ని ఆధునిక తరానికి ఎలా అందించాలనే విషయాన్ని ప్రతి ఒక్కరూ ఆలోచించాలి. ప్రమాదంలో పడిన మన ధర్మాన్ని కాపాడి, ఆ వెలుగు బాటలో ముందు తరాలను నడిపించేందుకు ఒక కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు పెద్దలంతా సమావేశం కావాలి. మన గురించి, ఉన్నతమైన మన సంస్కృతి గురించి తెలుసుకుంటేనే మనలో ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. ఆత్మవిశ్వాసం పెంపొందితేనే మన వేద విజ్ఞానం మీద జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టగలుగుతాం.** ఇందుకోసం 40 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ భారతీయ వేదాంత గ్రంథాలను అధ్యయనం చేయాలి. వారి అనుభవాలను ముందు తరాలకు అందించాలి. ఈ కంప్యూటర్ యగంలో సంస్కృత శ్లోకాలు వల్లెవేయమన్నా, భగవద్గీత, ఉపనిషత్తులు అధ్యయనం చేయమన్నా ఎవరూ వినరు. అందుకే ప్రత్యామ్నాయ శిక్షణా మార్గలు అన్వేషించాలి. **మన జీవితాల్లో వెలుగులు నింపే మన వేదవిజ్ఞానాన్ని చిన్నారులు, యువతకు ఎలా బోధించాలనే విషయం గురించి ఆధ్యాత్మిక గురువులు సీరియస్‌గా ఆలోచించాల్సిన సమయం ఇది.**

**తల్లిదండ్రులూ తస్మాత్ జాగ్రత్త !**

భారతీయ యువతకు మన ధర్మం గురించి తెలియకపోవడంతో వేరేవారు మన ధర్మంపై దాడి చేస్తుంటే ఏం చేయాలో తెలియక మన యువత నిర్ఘాంతపోయి చూస్తోంది. ఇందుకు తల్లిదండ్రులే తప్పుపట్టాలి. పిల్లలకు చదువులు నేర్పితే సరిపోతుందనుకుని సంస్కృతి, సంస్కారాలు నేర్పడం మానేశారు. దాంతో వారిలో ఆత్మవిశ్వాసం సన్నగిల్లింది. వారిలో ఆత్మగౌరవాన్ని నింపాలంటే వారికి భారతీయ వేదాంత విజ్ఞానాన్ని అందించాలి. **వేదాంత విజ్ఞానాన్ని సులభగ్రాహ్యంగా అందించేందుకు నా వంతు కృషి చేస్తున్నాను. ఉపనిషత్తులను ఆంగ్లంలో సులభంగా అర్థమయ్యేలా వ్యాఖ్యానం**

మిగతా 11వ పేజీలో . . .

చట్టాన్ని గౌరవించే వ్యక్తి సంతోషంగా జీవిస్తాడు. అతడి మనస్సు ప్రశాంతంగా ఉంటుంది.

10వ పేజీ తరువాయి . . .



**చేశాను. భగవద్గీత గురించి కూడా ఆంగ్లంలో సరళం గా వ్యాఖ్యానం చేశాను. వీటిని సీడీలు, డీవీడీలుగా కూడా రూపొందించాను. ఆధునిక యువతకు మన వేదాంత విజ్ఞానాన్ని అందించగలిగినప్పుడే నిస్తేజం కమ్ముకున్న వారి జీవితాలు కాంతివంతం అవుతాయి. అందుకే యువతకు సులభంగా అర్థమయ్యే రీతిలో భగవద్గీతను గ్రంథరూపంలో అందించాను.** ఉపని షత్తులను సరళంగా అందించే ప్రయత్నం చేసున్నా ను.**ఎవరు పిలిచినా వెళ్లి ప్రామాణికతకు విఘాతనం కలుగ కుండా నాలుగు మంచి విషయాలు చెబుతున్నాను. అన్ని మతాలను గౌరవించి, అన్ని ధర్మాలను సమానంగా ప్రేమించా లని చెప్పే మహోన్నత భారతీయ ధర్మం ఇప్పుడు ఆత్మరక్షణ చేసుకోవాల్సిన పరిస్థితిలో పడింది.** ఈ ప్రమాదం నుంచి బయటపడాలంటే ప్రతి ఒక్కరూ చైతన్య వంతులు కావాలి. ఆధునిక విద్య,వృత్తులు చేసుకుంటూనే వేద విజ్ఞానాన్ని సొంతం చేసుకోవాలి. అప్పుడే భారతదేశానికి పూర్వ వైభవం వస్తుంది.

**మనకు తెలిసినశ్రీఅరవిందరావు గురించి....**

మనకు తెలియని విషయాలు . . .

అనంతరం జిల్లా గోరంట్ల మండలం కమ్మవారి పల్లిలో 1951 జూన్ 6న జన్మించారు అరవిందరావు. తండ్రి లక్ష్మీనారాయణ కరణంగా బాధ్యతలు నిర్వర్తించేవారు. తల్లి అన్నపూర్ణ. గోరంట్ల ఉన్న పాఠశాలలో ప్రాథమిక విద్యను పూర్తిచేశారు. అనంత పురంలో డిగ్రీ, ఎంఏ ఇంగ్లీషు పూర్తి చేశారు. 1977లో ఐపిఎస్‌కు ఎంపికయ్యారు. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వర్తించారు. వైఎస్ రాజశేఖర రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో ఇంటిలిజెన్స్ శాఖ సారథిగా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. నక్సల్స్ సమస్య లను ఆసాంతం అర్థం చేసుకున్న ఆయన నక్సల్స్ భావజాలం పై ఒక పుస్తకం కూడా రచించారు. రాష్ట్రం ప్రభుత్వం – నక్సలైట్ల మధ్య శాంతి చర్చలు జరగడంలో అరవిందరావు కీలక పాత్ర పోషించారు. రాష్ట్ర పోలీస్ శాఖలో దాదాపు అన్ని కీలక శాఖల్లో పనిచేసిన ఆయన 2010 సెప్టెంబర్‌లో డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌గా బాధ్యతలు చేపట్టారు. 2011 జూన్‌లో పదవీ విరమణ చేశారు. వివాద రహితునిగా, ముక్కుసూటిగా వ్యవహరించే అధికారిగా పేరు తెచ్చుకున్న ఆయన అవినీతి ఆరోపణలు లేని అతి తక్కువ మంది పోలీస్ ఉన్నతాధికారుల్లో ఒకరు. పోలీస్ ఉన్నతాధికారులుగా పనిచేసిన వారు పదవీ విరమణ అనంతరం సాధారణంగా కన్సల్టెంట్‌లు లేదా మరే దైనా పెద్ద హోదా ఉన్న ఉద్యోగాలు చేస్తూ కాలక్షేపం చేస్తారు. కానీ అరవిందరావు అందుకు పూర్తి భిన్నమైన మార్గం ఎంచుకు న్నారు. ఆ మార్గమే ఆయనను ఇప్పుడు సమున్నతంగా నిలిపింది.

**సంస్కృతం ఎంఏ నుంచి డాక్టరేట్ దాకా...**

1994లో జరిగిన ఒక సంఘటన కారణంగా మన ధర్మం ఏమిటి? సనాతన ధర్మం, సంప్రదాయాలు గురించి మనకు అంతగా తెలియక పోవడానికి కారణం ఏమిటనే ఆలోచనలో పడ్డారు. ప్రాచీన భారతీయ సాహిత్య అధ్యయ నానికి బలమైన పునాది వేసుకోవడం కోసం 50 ఏళ్ల వయసులో సంస్కృతంలో ఎంఏ పూర్తి చేశారు. పోలీసు శాఖలో ఉన్నత స్థానాల్లో కొనసాగుతూనే **"ఉపనిషత్తుల్లో జ్ఞాన స్వరూప వివేచన"** అనే అంశం పై పరిశోధన ప్రారంభించారు. సంస్కృతంలోనే సిద్ధాంతవ్యాసం సమర్పించి 2011లో డాక్టరేట్ పొందారు. కె.అరవిందరావు నిరంతర అధ్యయనం, సునిశిత పరిశీలన ఫలితంగా ఆయనలోని ఆలోచనలు పదునుతేలాయి. నేటి తరంలో భారతీయత పట్ల అవగాహన కొరవడడాన్ని ఆయన గమనించారు. హిందూ ధర్మం గురించి తెలియకపోవడం మనం అంటే మనకు తెలియకపోవడం మనలో ఆత్మన్యూనతను పెంపొందిస్తున్నదని భావించారాయన. ఈ తరంలో భారతీ యత పట్ల అవగాహన పెంపొందించి ఆత్మ ఔన్నత్య భావన కల్పించాలని సంకల్పం చెప్పుకున్నారు. పద్మశ్రీ పుల్లెల రామచంద్రుడు వంటి గురువుల వద్ద ఉపనిషత్తులు, భగవద్గీత లోతులు అధ్యయనం చేశారు. **భగవద్గీత కులవ్యవస్థను, హింసను ప్రేరేపించిందని, అణచివేతకు భగవద్గీతను ఒక వర్గం వారు ఆయుధంగా వాడుకున్నారనే ప్రచారం ఇటీవల కాలంలో విస్తృతంగా జరుగుతోంది. ఈ దుష్ప్రచారానికి తగిన జవాబు చెప్పాలని ఆయన సంకల్పించారు. భగవద్గీత, ఉపనిషత్తులపై మన దేశంలోను, విదేశాల్లోనూ విస్తృతంగా ప్రసంగాలు ఇవ్వడం ప్రారంభించారు. సరళమైన ఆంగ్లంలో ఆయన ఇచ్చే ప్రసంగాలకు మంచి ఆదరణ లభించసాగింది.**

**భగవద్గీత మనకేం చెబుతోంది?**

వేదాల సారంగా భావించే భగవద్గీత రహస్యాలను ప్రజలకు వివరించే లక్ష్యంతో భగవద్గీత మనకు ఏం చెబుతోంది? అనే పుస్తకాన్ని రచించారు డాక్టర్ అరవిందరావు. గీతారహస్యాలను సులభగ్రాహ్యంగా ప్రజలకు అందించే గ్రంథాల్లో ఈ పుస్తకం ముందు వరుసలో ఉంటుంది. ఆయన సిద్ధాంత వ్యాసాన్ని పుస్తకంగా తీసుకురావడంతో పాటు మీ పిల్లలకు హిందూ ధర్మం గురించి చెప్పడం ఎలా అనే ఆంగ్ల పుస్తకాన్ని కూడా ఆయన రచించారు. **ఆయన రచించిన మరో మూడు పుస్తకాలు త్వరంలో విడుదల కానున్నాయి.** 1994 ఇండియన్ పోలీస్ మెడల్, 2003లో రాష్ట్రపతి పోలీస్ మెడల్ అందుకున్న **అరవిందరావు పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాయం నుంచి పరిశోధనలో అత్యంత ప్రతిభ కనబరచినందుకు గాను స్వర్ణపతకం అందుకోవడం విశేషం.** డాక్టర్ అరవిందరావు సతీమణి రమాదేవి. వీరికి ఇద్దరు సంతానం.

**– తిప్పావఝల కుమార్ (జూన్ 4 ఆంధ్రజ్యోతి "నవ్య" సౌజన్యంతో..)**

**వీరిని ఆదర్శంగా తీసుకోవాల్సిన అవసరం మన వారిపై వుంది. నిరర్థకంగా కాలం గడపకుండా మనమంటే ఏమిటో మన వ్యవస్థకు మనం ఎంతవరకు సహాయపడగలమోఅన్నది ఆలోచించి ఒక ప్రణాళిక ద్వారా ముందుకు పోవాలని "యజ్ఞోపవీతం" బ్రాహ్మణోత్తములను కోరు కుంటున్నది.– సంపాదకుడు.**

# తెల్లదొరల గడ్డపై సంస్కృత పాఠాలు

- భండారు శ్రీనివాసరావు

**"రామః, రామౌ, హేరామ, హేరామౌ..."** సంస్కృతం మాస్టారి నోట మధురంగా వినవచ్చేవి శబ్ద మంజరి పాఠాలు

బెజవాడ గవర్నర్ పేటలోని సీవీఆర్ జీఎంహెచ్ చుండూరు వెంకటరెడ్డి గవర్నర్ పేట మున్సిపల్ హైస్కూల్ భవనం విశాలమైన ప్రాంగణం నడిమధ్యలో రాజసం వొలకబోసే రాతికట్టడం దానికి ఇరువైపులా తరగతి గదులు, ప్రధాన భవనంలో మెట్లకింద, తెల్లని పంచె, లాల్చీ కండువా ధరించిన సంస్కృతం మాస్టారు అలా శబ్ద మంజరి చదువుతుంటే, మేము ఒక పదిమందిమి కాబోలు సంస్కృతం రెండో భాషగా తీసుకున్న వాళ్ళం. శ్రద్ధగా వింటూ మాస్టారు చెప్పింది వల్లె వేస్తూ వుండేవాళ్ళం. ఇంగ్లీష్, తెలుగు, గణితం, ఇతర సబ్జెక్టులు బోధించడానికి తరగతి గదులు విడిగా ఉండేవి కాని సంస్కృతం క్లాసు మాత్రం. శబ్ద మంజరి, అమరకోశం చెప్పుకుంటూ మెట్ల కిందే నడిచేది. ఆ భాషకు ఇచ్చిన ప్రాముఖ్యం అది. అది ఒకప్పటి జ్ఞాపకం.

పోతే, **ఈ మధ్య నెట్లో ఒక ఆసక్తికర సమాచారాన్ని మిత్రులు పి.వీ.వీ.జీ స్వామి అమెరికా నుంచి పంపారు. ఆ ఇంగ్లీష్ వార్తకు నా తెలుగు అనువాదం నా సొంత బాణీలో:**

ఒకానొక కాలంలో సూర్యుడు అస్తమించని సువిశాల సామ్రాజ్యానికి అది రాజధాని. అన్ని భాషలకు మాతృభాషగా పేరొందిన సంస్కృతం ప్రదవిల్లిన అఖండ భారతాన్ని వందల సంవత్సరాల పాటు బానిస దేశంగా పాలించిన బ్రిటీష్ ప్రభువుల రాజధాని నగరం. అలాంటి **ఇంగ్లీష్ గడ్డ అయిన లండన్ నగరంలో సంస్కృతాన్ని బోధించే పాఠశాల, వినడానికే విచిత్రం అనిపించినా ఇది నిజం. లండన్‌లోని సెంట్ జేమ్స్ ఇండిపెండెంట్ స్కూల్లో సంస్కృత భాషా విభాగం అధిపతి వార్విక్ జేస్సస్ మాటల్లో మిగిలింది తెలుసుకుందాం.**

**"ప్రపంచం మొత్తంలో సంస్కృతంతో పోల్చదగిన ఉత్కృష్టమైన భాష మరొకటి లేదు. ఇంగ్లీష్ వాళ్ళు ఇంగ్లీష్ మాట్లాడతారు. జర్మన్ ప్రజలు జర్మన్ మాట్లాడతారు. మాట్లాడే ప్రజల పేరుతోనే ఆ భాషలకు నామకరణం చేసారు. సంస్కృతం ఒక్కటే మినహాయింపు ఆ ఒక్క భాష చక్కగా నేర్చుకుంటే చాలు. సైన్స్, గణితం వంటి ఇతర అంశాలపై పట్టు చిక్కించుకోవడం సులభం అవుతుంది.**

**ఇక ఆ స్కూల్ హెడ్ మాస్టర్ పాల్ మాస్ సంస్కృతం గురించి మరింత గొప్ప కితాబు ఇచ్చారు.**

**"దేవనాగరి లిపిలో రాయడం నేర్చుకుంటే విద్యార్థులకు తమ చేతివేళ్ళపై గట్టి పట్టుచిక్కుతుంది. సంస్కృతంలో మాట్లాడడం వస్తే ఇక ఆ నాలుకకు అడ్డే ఉండదు. స్పష్టమైన ఉచ్చారణ అలవడుతుంది."**

# మనం చేసే పొరపాట్లు




ఎక్కడో అమెరికా వాడికి గాయత్రీ విలువ తెలియక ఆమె ప్రతిమను షూస్ మీద, టీ షర్ట్‌లమీద ముద్రించారు అని గొడవ చేస్తున్నాం. మరి మనం ఆమాత మీద ఎంత గౌరవంతో ఉంటున్నాం ఒకసారి ఆలోచించండి. బ్రాహ్మణ,క్షత్రియ వైశ్య జాతులవారు గాయత్రీ అనుష్ఠానం చేయవలసిన విధి. గాయత్రీ అనుష్ఠానం చేయనిదే యితర దేవతా ఉపాసన చేయరాదు. మరి విధిగా చేస్తున్నామా? సకాలంలో ఉపనయనం చేస్తున్నామా? ఒకసారి ధర్మం గురించి ఆత్మవిమర్శ చేసుకోండి. ఇంటి ఆచారం అనే పేరుతో పెళ్ళిలో ఉపనయనం అనే ద్రోహ బుద్ధితో పూర్తి వ్యవస్థలో దొంగలం అవుతున్న మన మీద యితర మతస్థులు దాడి చేస్తే తప్పు ఏముంది? ఒకసారి ఆలోచించండి. మారండి చిన్నతనంలో ఉపనయనం చేయండి గాయత్రీ అనుష్ఠానం చేయండి చేయని వారు దయచేసి ధర్మం గురించి మాట్లాడకండి. యిక మరొక దుర్మార్గం. వ్యాపారం ద్వారా దేవాలయ కమిటీ ద్వారా జరుగుతోంది. అది ఏమిటి అంటే దేవాలయ బొమ్మలు, దేవుడి బొమ్మలు కవర్‌ల మీద, డోర్ కర్టెన్‌ల మీద బిల్స్‌మీద, లెటర్ హెడ్‌ల మీద ప్రింట్ చేస్తున్నారు. వాటితో పని అయిపోగానే, కవర్‌లు, బిల్స్, లెటర్ హెడ్‌లు ఏమవుతున్నాయి. ఎక్కడకు చేరుతున్నాయి. నలిపి ప్రక్కన పడవేస్తున్నారు. అవి చెత్త కుప్పలో వేయు స్థితికి తీసుకువస్తుంటే అది మనం చూస్తూ ఉండి నిరోధించడం లేదు కదా! మన మత వ్యవస్థను మనమే పాడుచేస్తున్నామా? లేదా? యికనయినా మంచి మార్గం కోసం ప్రయత్నించండి. దేవుడి బొమ్మలు కవర్‌ల మీద డోర్ కర్టెన్‌లమీద, బిల్ బుక్‌ల మీద ఎక్కడ పడితే అక్కడ ప్రింట్ చేయకుండా మనమే నిరోదిద్దాం.

**- కప్పగంతుల సోమయాజులు, 9848520336**

**యజ్ఞోపవీతం పత్రిక ఉన్న ఇంట సకల సౌభాగ్యాలే!**

**ఇతరులు సుఖంగా ఉండాలని మీరు కోరుకుంటే మీరు దయను అలవర్చుకోండి. మీరు సుఖంగా ఉండాలని కోరుకున్న దయను అలవర్చుకోండి.**






# ఆధ్యాత్మ రామాయణం




-శ్రీగోటేటి శ్రీరామారావు,చెన్నై,ప్రముఖాంధ్ర సంపాదకులు.

గత సంచిక తరువాయి

## పరశురామాగమనం!



కోటి సూర్య సమాన తేజ:స్సంపన్నుడు విద్యుత్పుంజము వలె కాంతిగల పరాక్రమశాలి. నీల మేఘము వలె ప్రకాశించువాడు, బలిష్ఠమైన శరీరము కలవాడూ, జటా జూట ధారి, చేత ధనువు, పరశువు ధరించి సమస్త జీవులను నాశమొనరించు ఉగ్రరూపముతో కాలునివలె కన్నట్టుచూ కన్పడెను. అతడు కార్తవీర్యార్జున సంహారీ, క్షత్రియ సంహారమును కంకణముకట్టి, గర్వాంధులగు క్షత్రియ రాజులను సంహరించిన వాడైన పరశురాముడు అఖండ తేజ:శీలిగ, అపరయముని వలె దశరథుని ఎదుట నిలిచి ఉండుట అందరు చూచిరి.

దశరథుడతణ్ణి చూడగానే అర్ఘ్యపూజ్యములు చేయుటక బదులు **"త్రాహి త్రాహి"** అని భయముతో మొరపెట్టసాగెను. తదుపరి పరశురామునికి సాష్టాంగ దండప్రమాణము చేసి నా పుత్రుని ప్రాణము రక్షించుమని ప్రార్థిస్తూ ప్రాధేయపడెను.

పరశురాముడా ప్రార్థనము నేవియు లెక్కచేయక, శ్రీరాముని వైపు చూచుచు **"క్షత్రియాధమా! నీవు రాముడవని పేరు పెట్టుకుని చెలగుచున్నావ్. నిజముగ నీవు క్షత్రియుడవైనచో నాతో ద్వంద్వయుద్ధము చేయుము. ఒక పాత వింటిని విరిచి, నిన్ను నీవే పొగడు కొనుచున్నావు. రఘువంశీయుడా! ఏదీ నీవీ వైష్ణవ ధనస్సు నారి సంధింపగలిగినచో నీతో యుద్ధము చేయగలను. కానిచో మిమ్ముల్నందరినీ ఇప్పుడే చంపివేయుదును. నేను క్షత్రియాంతకుడనని ఎరుంగవా?"** అని పరశురాముడు గద్దించి పలికేసరికి, పుడమి గడగడ వణికెను. అందరి కనులకూ చీకట్లు క్రమ్మినట్లయినవి. రఘురాముడు మాత్రము పరశురాముని వైపు రోషముగా చూచుచూ, అతని చేతి నుండి ధనువును లాగుకుని, నారి సంధించి తూణీరము నుండీ బాణము తీసి, సంధించి లాగి పరశురామునితో – **"బ్రాహ్మణోత్తమా! నాదు పలుకులు వినుము. నా బాణము అమోఘమైనది. దీనికి లక్ష్యము (గురి) చూపుము. తప:ఫలముగా ఆర్జించిన పుణ్యలోక గతులను నిరోధించవలెనా – లేదా నీ పాదయుగళముపై సంధించి నీ సంచారమును అశక్యము చేయవలెనా? ఏదో ఒకటి త్వరగా తెలుపుము.** ఇది నా ఆజ్ఞ. ఇక నేనిపుడు ఏవి చేయవలెను. అని శ్రీరాముడు పలుకుచుండగనే పరశురాముని ముఖము నిస్తేజమాయెను. అపుడు పరశురాముడు పూర్వ వృత్తాంతము స్మరణకు తెచ్చుకుని **"రామా! మహానుభావా, మహా భాగా! నిన్ను పురాణ పురుషునిగా జగ్ సృష్టి, స్థితిలయ మూల కారణములకు కారణుడవైన మహావిష్ణువుగా** గ్రహించితిని. నేను **తపస్సు ద్వారా విష్ణువు నారాధించుటకు యాదృచ్ఛికముగా పవిత్రమగు గండకీనదిని చేరి, అనుదినమూ ఏకాగ్రచిత్తముతో తపస్సు చేసి నారాయణుని ప్రసన్నము చేసుకుంటిని. రఘురామా!** అపుడు శంఖుచక్ర గదాధారియైన విష్ణువు ప్రసన్నవదనంతో ఇట్లనెను – **బ్రాహ్మణోత్తమా తపము చాలించి ఇక లెమ్ము. గొప్పదియగు నీ తపస్సు ఫలించినది. నీవిపుడు నా శక్తి సంపన్నుడవైతివి. ఈ తప:ఫలమునకు ప్రతిగ నీవు సాధించదలచిన కార్యము అనగా నీ తండ్రిని సంహరించిన కార్తవీర్యార్జుని వధించుము. ఇరువది ఒక్కమారులు ప్రపంచంలోని సమస్త క్షత్రియులను సంహరించి, సమస్త భూమండలమును కశ్యపునికి దానమిచ్చి శాంతిని పొందుము. అవ్యయుడగు నేను త్రేతాయుగమున నా పరమశక్తి (సీత)తో, నేను దశరథుని పుత్రుడనై అవధ నవతరించెదను. అపుడు నీవు నన్ను చూడగలవు. అపుడు నీకిచ్చిన తేజమును నేను గైకొందును. పిదప నీవు తపమునకు ఏగి కల్పాంతము వరకూ లోకమున ఉండెదవు"** అని పలికి విష్ణువు అంతర్ధానమయ్యెను. నేను ఆ ప్రభువు తెలిపిన విధముననే చరించితిని.


రామా! నీవే సాక్షాత్మహావిష్ణువు. సృష్టికర్త బ్రహ్మదేవుని ప్రార్థనచే ఈ పుడమిని పుట్టితివి. నాలోనున్న తేజము నీదే! దానిని తిరిగి నీవే గ్రహించితివి. నా జన్మ సఫలమైనది. నిన్ను నేను గుర్తించితిని. నీవు బ్రహ్మాదులకు సహితమూ అందనివాడవు. సర్వవ్యాపి వైన కారణంగా గమనాదులు లేవు. జలమునందు నురగవలె, అగ్నియందు ధూమము వలె మాయ నిన్ను ఆశ్రయించి నానా విధములుగా విచిత్ర కార్యములు చేయించుచుండును. మానవుడు మాయచే క్రమ్ముకున్నంత వరకూ నిన్నెరుగలేడు. అవిద్యా జన్మదేహాది సంఘాతములందు ప్రతిబింబములైన చిచ్ఛక్తియే ఈ లోకమున **"జీవుడు"** అని పిలువబడుచున్నాడు. ఈ జీవుడెంత వరకూ దేహము, మనస్సు, ప్రాణము, బుద్ధియందు అభిమానము కలిగియుండునో అంతవరకే కర్తృత్వము, భోక్తృత్వము సుఖదు:ఖాలను అనుభవించు చుండగలడు. నిజముగ ఆత్మయందు జనన మరణాది వికారములు ఏ పరిస్థితి యందునూ లేవు. బుద్ధి ప్రకృతి కార్యము కావున అందు జ్ఞానము లేదు. అవివేక వశమున జీవుడు నేను కర్తను భోక్తను అని తలస్తూ కర్మయందు ప్రవృత్తుడగుచున్నాడు. అగ్ని జలముల సంపర్కము ఎటుల జలమునకు ఉష్ణము, అగ్నికి శాంతత్వము కలిగించుచున్నదో అట్లే బుద్ధికి చేతనముతో సంయోగము కలిగినపుడు అందు చేతనత్వము చేతనమగు ఆత్మకు జడమగు బుద్ధితో సంయోగము కలిగినపుడు అందు బుద్ధి చలిత్వము ప్రకటితమగుచున్నది.

రామా! మానవుడు నీ పదపంకజ భక్తుల సాంగత్య సుఖము నిరంతరము అనుభవింపనంత వరకూ యీ సంసార సంబంధమగు

మిగతా ప్రక్క పేజీలో . . .

భగవంతుడు మిమ్మల్ని పుట్టించేటప్పుడు మీరు మునుపటి జన్మలలో చేసుకున్న పుణ్య పాపాలను పూలదండగాగుచ్చి మీ మెడలో వేసి మిమ్మల్ని సృష్టిస్తాడు.

13వ పేజీ తరువాయి . . .



దు:ఖ సమూహాములను దాటలేదు. భక్తజనుల సాంగత్యం లభించిన భక్తి ద్వారా మిమ్ము ఉపా సించునపుడు మాయ మెల్లగా తొలగిపోవును. ఆ సాధకునికి జ్ఞానసంపన్నుడైన సద్గురుడు లభించును. ఆ సద్గురుని కారణంగా **"తత్వమసి"** ఆదివాక్య మహాప్రభోధమంది మీ కృపచే ముక్తుడగుచున్నాడు. నీయందు భక్తిలేని పురుషులకు నూరు కోట్ల కల్పములైననూ ముక్తి గాని బ్రహ్మజ్ఞానము కాని కలుగదు. ఆ కారణముగా నేను కోరుకొనేది జన్మ జన్మాంతర ముల యందునూ మీ చరణ యుగమునందు నాకు భక్తి కలుగు గాక. మీ భక్తులతోడి సాంగత్యం ప్రాప్తించుగాక. ఈ రెండు సాధనముల వలన అవిద్య నశించును. లోకములోని భక్తి నిరతులై మీ లీలల గానామృతం వర్షించు భక్తులు సమస్త లోకములను పవిత్రులు చేయుదురు గాక! జగన్నాధా! నీకు నమస్కారములు, భక్తపావనా, నమస్కారము, కరుణామయా నమస్కారము, రామా! మాటిమాటికీ నేను నమస్కరించు చున్నాను, నేను పుణ్యలోక ప్రాప్తి నాశించి చేసిన పుణ్యమంతయు నీ బాణమునకు లక్ష్యము గాక. రామా నీకు నమస్కారము అంటూ పరశురాముడు తన ప్రార్ధనము ముగించెను.

కృతజ్ఞతకు, క్షమకూ నిలయుడైన రాముడు, **"బ్రాహ్మణోత్తమా! నేను సంతృప్తి చెందితిని, నీ అంతరంగమున ఏ కోరికలు కలవో అన్నిటినీ ప్రసాదించెదను, సందేహమెుం దకుము"** అంటూ ప్రసన్న చిత్తుడై పలుకగా – పరంధామా! రామా నాయందు నీకు కృప కలిగినచో సదానాకు మీ భక్తుల తోడి సాంగత్యమూ నీ చరణ కమలములందు నాకు ధృఢమైన భక్తి ఉండుగాక.

**తత: ప్రసన్నో భగవాన్ శ్రీరామ:**
**ప్రసన్నో స్మితవ బ్రహ్మన్యతే మనస్వి వర్తతే**
**దాస్యేతందఖిల కామం మా కురుష్వాత్ర సంగమం**
**తత: ప్రిత్యే మనసా భార్గవో రామమబ్రవీత్!**

**యది మే నృగహోరామ తనాస్తి మధుసూదన**
**త్వద్భకత్త సంగస్త్వ స్తాత్పాదే ధృడా భక్తిసుదాస్తుమే**
**స్తోత్రమ్ తత్పరే దృస్తు భక్తి హీనోపి సర్వదా**
**త్వద్భక్తి స్తన్యవిజ్ఞానం భూయాదంత్ స్మృతిస్త.**

– అంటూ పరశురాముడు రామచంద్రుని స్తుతించి – ఇలా ఎవరు నీదగు సాకారతత్వ స్వరూప జ్ఞానము మానవ స్మృతి దాని ప్రభావమున అంత్యకాల స్మృతి లభించుననంగానే –

– శ్రీరాముడు **"తధాస్తు"** అని పలుకడంతో పరశు రాముడు ప్రదక్షిణ నమస్కారం సలిపి, మహేంద్రగిరికి వెడలి పోయెను.

తదనంతరం దశరథ సహిత నూతన వధూవరులు, గురువు వశిష్ట దంతులు పరివారమెల్లరూ అయోధ్యానగరము చేరిరి. చేరీ చేరగానే రామలక్ష్మణ, భరత శత్రుఘ్నులు తమ తమ పత్నులతో తమ తమ మందిరముల కేగిరి.

సీతా సమేతుడైన శ్రీరాముడు తల్లితండ్రులతో సహా – వైకుంఠమున లక్ష్మీతో కూడియున్న రీతిగా ఆనందముగా ఉండెను.

కైకేయి సహోదరుడు భరతుడు మేనమామ యుధాజిత్ వచ్చి భరతుణ్ణి ప్రీతితో తమ గృహమునకు తీసుకుని పోయెను. తత్సం దర్భమున విచ్చేసిన యుధాజిత్తును దశరధ మహారాజు యధోచితముగ సత్కరించెను. శత్రుఘ్నుడు కూడా అతని వెంట యేగెను.

సీతారాములతో గూడిన కౌసల్యాదేవి శచీపురంధరులతో కూడిన అదితి వలె శోభిల్లెను. బ్రహ్మాది సకల లోకములందు ప్రసిద్ధి గైకొన్న గుణములు కలవాడు, సకల మానవకోటిలోనూ మూర్తీభవిం చిన ఆనందరాశియగు రాముడు సీతతో అయోధ్య యందు విరాజితుడై ఉండెను. అకిలేశ్వరుడు సర్వదా మాయాతీతుడు, భగవానుడు సదా సదోత్తమ కార్యములను ఆచరించుచు మనుజుని వలె ప్రతీతుడగు చుండెను. **ఇతి అధ్యాత్మరామాయణాం తర్గత,ఉమా మహేశ్వర సంభా ణంలోని బాల కాండం సమాప్తం!**

*మిగతా వచ్చే సంచికలో*

**శకుంతల దుష్యంతునితో నుడివిన ధర్మ ప్రభోధకమైన మాటలు**
**(భార్యా భర్తల బంధమును, దాంతప్య ధర్మము నందలి ఆత్మీయతను సమగ్రముగా వివరించిన మాటలు)**

పురుషుడి ధర్మార్ధ కామ మోక్ష సాధనకు భార్య ప్రధాన హేతువు. గృహస్థ ధర్మ నిర్వహణకామె ఆట పట్టు. పురుషుడి శీల ధర్మముల విద్యల కామె ఆచార్య స్థానము. వంశాభివృద్ధికి మూల కందము. ఉత్తమ గతులకామెయే ఆలంబనము, పురుషుని గౌరవా దరములకు ఇల్లాలే పుట్టిల్లు. స్థిరమైన గుణౌన్నత్యమున కామెయే ఆకారము. భర్త యొక్క హృదయ సంతోషమునకు భార్యయే సంజ నకము. భార్య తప్ప భర్తకు ప్రియమైనదింకొకటి లేదు.

ఏ సందర్భమునందదెట్టి క్లిష్ట ఘట్టములందెక్కడ నున్నను భర్త యొక్క ఇబ్బందులన్నింటిన దూరము చేయగల్గునది భార్యయే.

**– ఋషిపీఠం మాసపత్రిక సౌజన్యంతో**

**ఆచారాలు – అభీష్టసిద్ధులు**

– గృహస్థు నిత్య కృత్యాలు చేసుకుంటూనే, సత్సంగాన్ని ఆశ్రయించి భగవత్కథలను అనునిత్యం శ్రద్ధగా శ్రవణం చేయాలి. దాని వలన క్రమంగా చిత్తం శుద్ధమై శాంతం, సాత్త్విక భావాలు కలుగుతాయి. (శ్రీమద్భాగవతం – 7వ స్కంధం), గృహస్థు అతిక్లేశంతో అర్థ కామాలను ఆర్జించరాదు. దేశ కాలానుగుణంగా స్వయంకృషితో, ధర్మబంధంగా లభించిన దానితో సంతృప్తిగా బ్రతికేవానికి శాంతి, క్షేమం, సిద్ధిస్తాయి. **– శ్రీమద్భాగవతం, 7వ స్కంధం,**

**సేకరణ:**
**కె.ఆర్.విజయ్‌కుమార్, మదనపల్లె**

**వెయ్యి మైళ్ళ ప్రయాణం ఒక అడుగుతోనే ప్రారంభమవుతుంది.**



# బ్రాహ్మణ్యపు విలువలు

రచన:బ్రహ్మశ్రీతెలకపల్లె విశ్వనాథశర్మ,పయ్యనూర్, కేరళ.

**మే**ము బ్రాహ్మణులం, మేము బ్రాహ్మణులం, మేము బ్రాహ్మణులం అని మురిసిపోతుంటారు, కాని బ్రాహ్మణ్యాన్ని మనము ఎంత వరకు రక్షించుకుంటున్నాం? గ్రామాంతరాలకు వెళ్ళినప్పుడు దేవతార్చన సాలగ్రామసంపుటి వెంటవేసుకొని వెళ్ళే వారు. సాలగ్రామ తీర్థం తీసుకొననిది భోజనం చేయకూడదని అట్లు చేసెడివారు.

శ్లో॥ *"సాళిగ్రావ శిలావారి పాపహారి తమోపహం।*
*ఆజన్మ కృత పాపానాం ప్రాయశ్చిత్తం దినేదినే"*

అని ఋషులు వాక్యము. గండకీ నదిలో ఒక విధమైన నత్తగుల్లలు తమ శరీరాలపై పేర్చుకున్న పెంకులే ఈ సాళిగ్రామములు **స+అ:=పురుగులో కూడిన; గ్రామము=శిల,** దీనిలో బంగారం ఉన్నదట. ఆ నత్తలు తమపైన పెంకులతో గండికీ నది నీటిలో ఈదుచుండునట. వాని ఆయుర్దాయము తీరిన తర్వాత ఒడ్డున పడి మరణించును. ఆ నత్త ఉండు కన్నమే సాళిగ్రామములో కనబడును. **నల్ల గున్ననూ ఆ కన్నము లేనిచో సాళిగ్రామము కాదు.** దీనికి **"సాలగ్రామము"** అని రూపాంతర శబ్దము కూడా ఉన్నది. మూల పదము మాత్రము **"సాళిగ్రామమే"**. అది సోకిన జలమును మనము తీర్థముగా తీసుకొన్నచో కఫ రోగములన్నియు మాయ మాగుటయే కాక **"జ్ఞాన స్రోతస్సులు"** వికసించును. సత్యగుణమధికమగును. ఇంతకంటే విప్రులు కోరదగినది ఏముం డును?

అట్లు సాలగ్రామ సంపుటి వెంటనుంచుకొనకుండా క్షౌర ము పెట్టెలా వెంట ఉంచుకొన్నపుడే బ్రాహ్మణ్యము నశించి నది. హోటలు విధానము వలన కొంత నశించినది. అన్నిటికంటే మిన్న గా సన్న్యాసులవలె శిఖా యజ్ఞోపవీతములు తీసి వేసినప్పుడే అసలు బ్రాహ్మణ్యము నశించినది.బాలసన్యాసి, (బాల బ్రహ్మచారి) అయిన బాల శంకరుని మండన మిశ్రుల వారు **"శిఖా యజ్ఞోప వీతా భ్యాం కస్తే భారో భవిష్యతి"** అని ప్రశ్నించెను. అనగా **"ఇంత లావు బొంత కప్పుకొన్నావు. నీకు శిఖా యజ్ఞోపవీతములు బరువాయనా?" అని అడిగెను. అప్పుడు బాలశంకరుడు అది నాకు బరువు కాలేదు వేదమాతకు బరువవునని తీసివేసితిని"** అని సమాధానమిచ్చెను.

విధి నిషేధములు లేకుండా మంగళవారమైననూ శనివా రమైననూ, అమావాస్య యిననూ సూర్యోదయము కాకమునుపే **"శ్మశ్రువులను"** తీసివేయుచున్నారు. ఈ మంగళిపనిలో సుమంగళి వలె కనబడుచున్నారు. సంస్కృత భాషలో అన్నిటినీ కేశములు అనరాదు. శిరస్సు పై ఉండు వెంట్రుకలకే, కేశములు, కుంతల ములు, చికురములు, శిరోజములు అని పేరు ముఖముపై ఉన్న వెంట్రుకలకు **"శ్మశ్రువులు"** అని పేరు. తక్కిన శరీర భాగములన్నిట ఉన్న వెంట్రుపకలకు **"రోమము"**లనియే పేరు అందువలన కలికాలపు బ్రాహ్మణులందరూ **"అసూర్యోంపశ్యశ్మశ్రు వుల"** గుచున్నారు.

అంత: పురాంగనలకు ఎండకన్నెరగని **అసూర్యపశ్యలు** అని పేరు. ఆపేరు హాస్యముగా బ్రాహ్మణుల శ్మశ్రువులకు చేర్చబడినది.

**"దైవ" గాయత్రీ ఛంద: ప్రాణాయామే వినియోగ:"** అను వాక్య ము చదివి పురోహితులు యజమానిని ముక్కుపట్టుకొనుము అందురు. ఆ యజమాని కర్తకూడా ఏదో ఒక వ్రేలితో ముక్కు ముట్టుకొనునంతే కుడి చెవిని ముట్టుకొన్నచో అక్కడ గంగ ఉండునట మనము పవిత్రమగుదు మట. ప్రాణాయామము ముక్కు ముట్టుకొనుటకు తగ్గినది. ప్రాణాయామ ము వలన దీర్ఘాయుర్దాయము మొ॥ సుగుణములెన్నియో ఉన్నవి. వాటిక న్నింటికీ దూరమైనారు నేటి బ్రాహ్మణులు ముఖ్యముగా శరీరములో అన్ని రోగములు పోయి మనోబలము పెంపొందును. బ్రాహ్మణులు తపస్సునకు దూరమైనారు. తపస్సు చేయుటకు హిమాలయ గుహాంతర్భాగము లక్కర లేదు. ఇంటిలోనే మనము గొప్ప తపస్సంపన్నులమై వాక్సిద్ధి. సంకల్పసిద్ధి కలవారమగుదుము. ఎట్లనగా-

**కృచ్ఛ్రము,చాంద్రాయమము అని రెండు కర్మలున్నవి.** వీటికే తపస్సు లని పేరు. ఈ తపస్సులను మనము మన ఇంటనే కూర్చుని, దోమలు, చీమలు,నల్లుల బాధ లేకుండా మహాతపస్సంపన్నులం కావచ్చును. ఈ కలికాలములో అన్నిటికినీ శక్తి ఎక్కువ నూటికి 25 శాతము చేసినచో నూరుశాతము చేసినట్లే ఫలమిచ్చును. అందువలన శాస్త్రీయమైన కృచ్ఛము లోను, చాంద్రాయణములోను, నాలుగోవంతు చేసినచో చాలును. అని కలికాలపు ధర్మశాస్త్ర గ్రంథమైన **"పరాశర మాధవీయము"**లో ఉన్నది.

**1.కృచ్ఛ్రము:** మొదటి మూడు దినములు మధ్యాహ్నము మాత్రమే భుజింపవలెను. తత్పూర్వము కానీ, తర్వాత కానీ ఆ దినమున ఏమియూ తినరాదు. త్రాగరాదు. మంచినీరు మాత్రము ఆచమనము చేసినంతనో కొంచెము ఎక్కువగనో అప్పుడప్పుడు త్రాగవచ్చును. మంచి నీళ్ళయిననూ చెంబులు,చెంబులు క్రొలిచినచో వ్రత భంగమగును అలా కారాదు. తర్వాతి మూడు దినములు ఆత్రి ఒక్కపూట మాత్రమే భుజింపవలెను. ఈ ఒక్కపూట భోజనాదులలో ఎంత మిక్కుటముగా నైననూ మెక్కవచ్చును.

తర్వాతి ఆరుదినములు రేయింబళ్ళూ ఏమియూ తినరాదు, త్రాగరాదు. మధుమేహ వ్యాధి కలవారికి కూడా ఏమియూ ప్రమాదముం డదు. దీనిలో నాలుగవ వంతు ఇట్లు చేయవచ్చును. నవమినాడు పగలు మాత్రమే భోజనము. దశమినాడు రాత్రి మాత్రమే భుజింపవలెను. ఏకాదశి నాడు సంపూర్ణ ఉపవాసము, ద్వాదశి ఉదయము నుండి సాధారణ భోజనా దులు చేసుకొనవచ్చును. ఇది ఆ సంపూర్ణ కృచ్ఛ్రము 12 దినములలో మూడు దినములు కనుక నాలుగవ వంతు అగును. ఇది చేయునపుడు కూడా సాధారణ సంధ్యావందన - బ్రహ్మయజ్ఞ - దేవ ఋషి పితృ తర్పణములు, దేవతార్చన - హోమాదులున్నచో చేసుకొనుచూనే ఉండ వలెను. ఆ మూడు దినముల కృచ్ఛ్ర సమయమునందు ఇవి తపస్సులు కనుక అసత్యమాడరాదు. స్త్రీలైనను, పురుషులైననూ బ్రహ్మచర్యము పాటింప వలెను. ఎంత ద్రోహము చేసిన వారినైననూ దూషింపరాదు. ఇత్యాది అహింసతో సహా సత్ప్రవర్తనను పాటించవలెను. ప్రతి నెలా ఇట్లు రెండు పర్యాయములు ఈ తపస్సు చేసినచో మనము సంవత్సరమునకు మహా తపస్సంపన్నులమగుదుము. ఎంతటి క్రూరులైననూ మనముందు మోకరిల్లు దురు. **సులభ చాంద్రాయణము గురించి మరియొక మారు తెలుసు కుందాం!**

మనం ఏమిటో మనకు తెలుసు. కాని మన ఏమవుతామో మనకు తెలియదు



# ఆదర్శ దాంపత్య జీవితము

– హనుమాన్ ప్రసాద్ పొద్దార్

<u>గతసంచిక తరువాయి</u>

**10.పత్నీ పరిత్యాగం సర్వథా అనుచితం**

మీ పరిస్థితి తెలిసినది. మీరు స్వాధ్యాయశీలురని, వివేకవంతులని, ఉత్తరం చూస్తే తెలుస్తున్నది. అందుచేతనే విషమ పరిస్థితుల్లో పడినప్పటికీ మీరు ధైర్యము, వివేకము కోల్పోలేదు. ఈ రోజులలో నవయువకులు కొత్తకొత్తగా వివాహం కోసం స్వయంగా వంకలు వెతుక్కొంటున్నారు. మీకు మీ తండ్రిగారి అనుమతియే కాక ఆదేశము, కోరిక కూడా లభించాయి. మీ మిత్రులు కూడా ఇటువంటి సలహానే యిస్తున్నారు. ఇంక మీకు వచ్చిన కష్టమేమిటి? ఇంత జరిగిన తరువాత కూడ మీకర్తవ్యం గురించి ఆలోచిస్తున్నారు. ఇతరుల సలహా యొక్క ఆవశ్యకమును కూడా గుర్తించారు. ఇది మీ సాధు స్వభావాన్ని సూచిస్తున్నది. ఇందుచేతనే మీరు సత్పాత్రులు.

మీ భార్య యొక్క ఏ దోషాలను గురించి వ్రాసినారో, అవి ఆమెలో ఉండియుండవచ్చు. అయినా ఆమె మీ ధర్మపత్ని. సంగతి గ్రహిస్తే, ఆమె ఎప్పటికి పరిత్యాగయోగ్య కానేరదు. అక్కడక్కడైతే భర్తలలోనే ఎన్నో ఘోరమైన దోషాలను చూస్తున్నాము. క్షమా స్వభావులయిన స్త్రీలు వానిని సహించి అట్టి భర్తలతోనే సంతోషపూర్వకంగా జీవితాలు గడుపుతున్నారు. ఎక్కువ ఉదాహరణలు ఇటువంటివే. ఎక్కడ సాహసులయిన భర్తలుంటారో అక్కడ మహాసాధ్వులయిన వనితలుంటారు. కాని మీ విషయంలో శాస్త్రం ఇచ్చిన ఆదేశమేమిటంటే ఆమె తన భర్త దరిద్రుడు, వృద్ధుడు,రోగి,మూర్ఖుడు,గ్రుడ్డివాడు,చెవిటివాడు, కోపిష్ఠి, చివరకు నపుసంకుడైనా సరే ఆ భర్తను ఆమె పరిత్యజింపరాదు అని.

**వృద్ధ రోగబస జిడ దధనహీనా! అంధ బదిర క్రోధీ అతిదీనా!!**

మరి స్త్రీ జాతి పురుషుల కోసం ఇంత త్యాగం చేయగలిగితే పురుషుడు ఆమె కోసం కొంచెమైనా చేయవలదా? ఇదెక్కడి న్యాయం? వివాదం కాని కలహం కాని ఒకవైపు నుండి మాత్రమే రాదు. ఏదో ఒక కారణం ఇరువైపుల ఉంటుంది. ఇరువైపుల ఉన్న కారణాలను సరిగా అధ్యయనం చేసి, దాన్ని రూపుమాపగలిగినట్టయిన, వివాదం పరిష్కారమవుతుంది. కుటుంబంలో ఇతర సభ్యులందరు క్షమాభావంతో ప్రవర్తించి నట్లైతే, అప్పుడు భార్యాభర్తల్లో ఒక్కరే పోట్లాడినంత మాత్రాన కలహం కానేరదు. మీ తల్లికి మీరెట్లూ తనయుడో, అట్లే మీ భార్య కూడా ఆమెకు కుమార్తె వంటిది. ఆమె మిమ్ము మీ భార్యను కూడా తన సొంత సంతానం వలె ప్రేమిస్తున్నప్పుడు ఏ కారణం లేకుండానే మీ భార్య యొక్క స్వభావంలో వైరుధ్యం రాదు. మీ భార్యను మీ పక్షం నుండి సంస్కరించకూడదు అనేది నా చెప్పడంలో ఉద్దేశ్యం కాదు. ఆమె బుద్ధిమంతురాలైతే, వివేకవంతురాలైతే – ఆమె యొక్క కర్తవ్యం ఏమిటంటే, అత్తమామల చరణాల మీద వ్రాలి, తన పొరపాటులను మన్నించమని వేడుకొనడం, నిరంతరం వారిని సేవిస్తూ ఉండడం మంచిది. కాని ఏ కారణం చేతనో, మరి అజ్ఞాన వశముననో ఆమె తన కర్తవ్యాన్ని విస్మరిస్తే, అప్పుడు జ్ఞానులు వివేకులు అయిన లోకులు కూడా ఆమెవలెనే పొరపాటు చేయుట ఎప్పటికి వాంఛనీయం కాదు.

**మీరు పత్నీ పరిత్యాగం గురించి యుక్తులతో, పూర్వపక్షంతో ఏయే విషయాలు ప్రస్తావించారో ఆ విషయాలు క్రమంగా ఇక్కడ పరిశీలిద్దాం –**

**1.**శ్రీరాముడు మన:పూర్వకముగా సీతను పరిత్యజింపలేదు. ఆయన మనసులో సీతపట్ల ఎప్పుడూ ఒక పవిత్రమయిన ఆదరభావం ఉందేది. ఇక ఆయనకు మార్గాంతరం లేని పరిస్థితుల్లోనే ఆయన మనసులో సీతపట్ల ఎప్పుడూ ఒక పవిత్రమయిన ఆదరభావం ఉందేది. ఇక ఆయనకుమార్గాంతరం లేని పరిస్తితుల్లోనే ఆయన సీతను బహిరంగంగముగా విడిచిపెట్టాడు. అందులో ప్రజల పొరపాటు ఉంది. దానివల్ల ప్రజలకేమీ మేలు జరుగలేదు. చివరకు ప్రజలు తమ పొరపాటునుగ్రహింపవలసివచ్చింది. సీతామాత శాశ్వతమయిన విజయం సాధించింది. ఈ పరిస్తితే మీ ముందూ ఉన్నదా? మీ భార్యపై ఇటువంటి దోషారోపణే చేయబడినదా? ఆమెను పరిత్యజించుటలో మీ తల్లిదండ్రులకు ఏమైనా ప్రయోజనం దాగియున్నదా? పరిత్యాగం తప్ప మీకు మార్గోమార్గం కనబడలేదా? సీతా పరిత్యాగంలో ఏది కొంత న్యాయం ఎందుకు జరగలేదు? దాని కారణంగా ప్రజలంతా శ్రీరామచంద్రుని ఈనాటి వరకు ఆక్షేపించుటలేదా?

**2.**కేకయ మహారాజు తన భార్యను (కైక తల్లిని) ఎందుకు పరిత్యజించాడు? అంటే, అట్లు చేయుటకు అతనికి మానసిక సంసిద్ధత ఉన్నది. ఎందుచేతనంటే, ఆమె వల్ల అతని యొక్క మృత్యువు నిశ్చితమై యున్నది. ఏం? మీ భార్య కూడా ప్రాణాలు తీయడానికి సిద్ధపడినదా? మరి? ఈ సంకల్పం మీ కెందుకు కలిగింది?

**3.**మనస్మృతిలో ఎటువంటి కన్య విడిచిపెట్టడానికి యోగ్యురాలో తెలుపబడినది. వివాహాత్ పూర్వమే నిందితురాలు రోగి దురాచారిణి అయిన దానిని మాత్రమే. మోసం చేసి ఆమె పెద్దలు ఆమెకు పెండ్లి చేస్తే అటువంటి భార్యను విడవడంలో తప్పులేదు. ఇటువంటి పరిస్థితి మీ ముందున్నదా?

సర్వకాల సర్వావస్థలలోను భర్తపై ద్వేషాన్నిప్రదర్శిస్తున్న భార్యను కూడా విడువవచ్చు. కాని మీ ధర్మపత్ని అటువంటిదికాదే? మీరు మీ తల్లిదండ్రుల మాటలనే వింటూ, వారి పక్షం చేరి, సర్వదా ఆమెను తిరస్కరిస్తున్నారు. అందుచేతనే ఆమె కోపం కలిగించు కొంటున్నదని అర్థమౌతున్నది. మీరు మీ తల్లిదండ్రుల మాట వినాలి, వారి న్యాయపక్షం వైపు ఉండాలి, అనేది ధర్మ సంగతమే, మీరిట్లే

మిగతా ప్రక్కపేజీలో . . .

**16వ పేజీ తరువాయి . . .**

చేయాలి కూడా. మీ ఇట్టి ఉచితకార్యము నాచరించినను, మీ పై కోపంతో నుండి, తెలుసుకొనలేకపోయినచో అది ఆమె అజ్ఞానం. ఆమెకు తెఇయజెప్పే క్రియ జరగాలి. లేకపోతే, మరికొంతకాలం ఆమెను వేరే ఉంచాలి.ఆమె ఇప్పుడు తండ్రి యింట నున్నట్లుగా, ఇది ఆమెకు ఒక విధమయిన రండన. ఆమెను విడిచిపెట్టి మరొక వివాహం చేసుకొందుకు న్యాయం అంగీకరింపదు. చాణక్యాది నీతి శాస్త్రకారులు కూడా వ్యభిచారిణినే దుష్టురాలయిన స్త్రీగా తెలిపినారు. మీ ముందు ఇటువంటి ప్రశ్న ఉత్పన్నమయ్యే స్థితియే లేదు. ప్రస్తుత కాలమాన పరిస్థితులను బట్టి చూస్తే ఏ పరిస్థితిలోను కూడా మీరా మెను విడిచిపెట్టరాదు అనేదే నా సలహా కూడా.

**4.**తండ్రి శాపం లేక వరం ఇచ్చుటకు సమర్థుడైనప్పుడు, ఇక ఆలోచింపకయే ఆయన ఆజ్ఞను పాటించుట శ్రేయస్కరం. పరశు రాముడు, యయాతి వీరి పుత్రుల ఉదాహరణలు పై విషయాన్ని నిష్కర్షగా తెలియజేస్తున్నాయి. రాగద్వేషాలకు వశీభూతుడయిన తండ్రి యిచ్చిన ఆజ్ఞను పరిశీలింపవలసిన అవసరమున్నది. హిరణ్యకశిపుడు ఆజ్ఞాపించినప్పటికీ, ప్రహ్లాదుడు హరిభజన మానలేదు. తండ్రికి వాస్తవికమయిన శ్రేయస్సును చేకూర్చే పనిని అవశ్యం చేయవలసినదే. కాని ఏ ఆజ్ఞవల్ల తండ్రికి పరలోకం ప్రాప్తించదో అట్టి ఆజ్ఞను పాటించుట తండ్రికే హాని కలిగిస్తుంది. అందుచేత అటువంటి ఆజ్ఞను పాటింపకుండుటయే మేలు. మీ భార్యను విడిచిపెట్టడం వల్ల మీ తల్లిదండ్రులకు మేలు జరుగుతుందనుకొంటే అది పొరపాటే. అందు చేత మీ తండ్రిగారి మాట అధర్మయుక్తమైన ఆజ్ఞ. అది వారికే అశు భదాయకం. దానిని మీరు పాటించనవసరము లేదు. పత్నీ పరి త్యాగం, సంబంధవిచ్ఛేదం అనే అంశాలకోసం మీరు అనేక గ్రంథాల నుండి ప్రస్తావించారు. అవి మన్నింపదగినవే. స్మరింపదగినవే. వానిని ఆశ్రయించుట వలన అసలయిన మేలు చేకూరుతుంది.

**5.**స్త్రీ స్వభావాన్ని సంస్కరించుట కోసం, అన్నిటికంటె మొదటి విషయం – ఆమెకు కపటం లేని ప్రేమనందించాలి. ఆమె కష్ట సుఖాలను తెలుసుకోవాలి. ఆమె చేతిలో చేయి కలిపి, ఆమెను ఎప్పుడూ సంతృప్తి పరచాలి. మంచి మంచి గ్రంథాలు, మహాత్ముల వాక్యాలు, ఆలోచనలు వినిపించాలి. రామాయాణాదులు చదవాలి, వినిపించాలి. పురాణాల్లో వర్ణింపబడిన పతివ్రతల, సాధువనితల చరితలు వినిపించాలి. ఆమె బుద్ధి వివేకాలను ప్రేమతో వెలికితీయాలి. ఆ విధమయిన సంస్కారాన్ని ఆమెకు కలిగించవలసినదిగా భగవంతు ని ప్రార్థించాలి.

**6.**ఇద్దరు భార్యలు కలిగియుండడానికి, దాని పరిణామాలకు ఉ త్తానపాదుడు ఉదాహరణ. అది మీ ముందున్నది. దశరథ మహారాజు ఆనందవనంలో కూడా భయంకర కాలాగ్ని ఆవిర్భవించుటకు కారణం కూడా బహుభార్యాత్వమే. మీరు మీ తల్లిదండ్రుల సేవ చేయండి. తల్లిదండ్రుల కర్తవ్యం ఏమిటంటే, వారు కలహించిపోయిన కోడలు లేక కూతురిని మన్నించి తీసుకొని వచ్చుటయే. మనస్ఫూర్తిగా ఆమెను ప్రేమించుటయే. ఎందుచేతనంటే, **"కుపుత్రో జాయేత క్వచిదపి కుమాతా నభవతి"** అంటారు. అంటే సంతానం దుష్టమైనది కావచ్చు. కాని తల్లిదండ్రులకు వారి మీద కూడా స్నేహమే ఉం టుంది. మా మిత్రుడొకడు బహువివాహాలు చేసుకొన్నాడు. కారణంగా అనేక కష్టాలనుభవిస్తున్నాడు, దు:ఖిస్తున్నాడు.

**7.**మొదటి నుండి స్త్రీని దుష్టురాలిగా భావింపరాదు. స్త్రీలలోను దోషాలుండవచ్చు, దోషాలు ఆగంతుకాలు. వానిని దూరంగా చేయవీలౌతుంది. దీనికి ఉపాయం 5వ జవాబులో చెప్పబడినది. మీరు ఎప్పుడు మీ కార్యాల నుండి చాంచల్యం పొందవలదు. మీరు తల్లిదండ్రుల పుత్రలు. వారిని సుఖపెట్టండి. సేవించడండి. వారిచ్చిన ఉచితమయిన ఆజ్ఞలను పాటించండి. కాని మీ భార్యకు కూడా మీరు భర్త సహృదయులై ఆమెతో స్నేహంగా ఉండండి. ఇతరుల దోషాల మీదనే దృష్టిపెట్టక, మీ కర్తవ్యాలను నిర్వహిం చండి. భార్యకు ప్రేమతో నచ్చచెప్పండి. తెలియజెప్పండి. అది కూడా ఒక ప్రేమికునివలెను. కఠోర స్వభావంతో కాదు. భగవా నుని ఎల్లవేళజ్ఞప్తియందుంచుకొని ఆయన సహాయం కోరండి.

**ఆపైన శ్రీహరి కృప!**



**శ్రీశ్రీశ్రీ ఆదిశంకరాచార్యులవారి విగ్రహలోని దండం (కర్ర)విరిగితే పూజకు అర్హత కలిగి ఉంటుందా?**


**మా**ర్కాపురం పట్టణంలోని శ్రీమార్కెండేశ్వరస్వామి వారి దేవస్థానంలో గత మూడునెలల క్రితం ప్రతిష్ఠింపబడిన శ్రీశ్రీశ్రీఆదిశంకరాచార్యుల పాలరాతి విగ్రహం ఆలనా,పాలనా లేక పూజలు అందుకోవడం లేదు. విగ్రహదాత విగ్రహానికి అయిన ఖర్చును అందజేయగా,గుడినిర్మాణానికి మరోదాత ముందుకు వచ్చి గోపురనిర్మాణం జరిగింది.అలా ప్రతిష్ఠ కార్యక్రమం జరిగింది.అనంతరం శంకరుల వారికి పూజాధికాలు జరుపబడలేదు. **ఇలాంటి దశలో మరో విపత్కరం జరిగింది.**యతీశ్వరులు వారి వెంట ఎప్పుడూ దండం ఉండాల్సినందున అందు కే యతీశ్వరులైన శంకరాచార్యుల విగ్రహం లో కూడా దండం వుంది. కాగా



**శ్రీశంకరాచార్యవిగ్రహంలో దండెంలో విరిగిన ముక్క**

ఎవరి అజాగ్రత్తో, ఎవరి దురహంకారమో **శంకరాచార్యుల దండెం (విగ్రంలో మలచబడినది) సుమారు ఆరు అంగుళాలు కలిగినది విరిగి పోయింది.**దాన్ని వెంటనే గమనించి ఫెవికాల్, ఫెవిస్టిక్ ద్వారా గమ్‌టేప్‌తో అతికించాలని ప్రయత్నించినా విరిగిన ఆ అవశేషం (బరువు మరియు రాయిదైనందున) కరుచు కోక పోవడంతో ఆ భాగం తొలగించారు.అది కన్పించకుండా గుడ్డకప్పడమో,పూలదండ అడ్డంగా వేయడం జరుగుచున్నది అయితే ఈ విగ్రహం పూజలకు అర్హమైనదా? కాదా? అని ఆస్తికుల మీమాంస పడుతున్నారు.ఈగోపుర,విగ్రహనిర్మాణానికి సుమారు రెండులక్షలరూపాలయకుపైగా అయ్యింది.

ధారా వాహికం



# మానవధర్మ చంద్రిక

- కీ॥శే॥గోపరాజు కోటిమల్ల వీరాంజనేయశర్మ, గుంటూరు.

**గతసంచిక తరువాయి**

**630.<u>రుద్రాక్షధారణ ఫలితములు</u>** : (పితృకార్యములప్పుడు రుద్రాక్ష ధరించరాదు) రుద్రాక్షముఖం బ్రహ్మ, మధ్య శివ, పుచ్ఛ విష్ణురూపం. రుద్రాక్ష ధరిస్తే పునర్జన్మ వుండదంటారు. రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

**1.<u>ఏకముఖి</u> :** (శివుడు) వ్యక్తి వికాసం, జ్ఞానసమృద్ధి, సంపద కల్గును. బ్రహ్మహత్యా దోషనివారణ. జన్మసాఫల్యత. కృత్తిక,ఉత్తర, ఉ.షా; నెత్రములు గల్గిన జాతకులు ధరించవలెను. (సోమవారం). <u>మంత్రం</u>: **"ఓం నమ:శివాయ".**

**2.<u>ద్విముఖి</u>** :(అర్ధనారీశ్వర) సర్వపాపహరణానికి, కామాన్ని జయించడానికి, కుండలినీ శక్తికి, శాంతికిది ధరించేది. కృత్తిక, రోహిణి శ్రవణం, ఉత్తర, ఉ.షా; హస్త నక్షత్రములవారు ధరించేది. **"ఓంఅర్ధనారీశ్వరదేవాయనమ:"** (సోమవారం).

3.<u>త్రిముఖి</u> :(దత్తాత్రేయ) ఆరోగ్యానికి, అభ్యుదయానికిది ఉపయోగం. ఔన్నత్యం, శత్రునాశనం, సత్కార్యసిద్ధికి పనికొస్తుంది.మృగశిర, చిత్త, ధనిష్ఠ వారు ధరించేది. (ఆదివారం) **"ఓంబ్రహ్మ విష్ణుదేవాయనమ:"**

**"జ్ఞానదీపకాంతిలో కర్మమార్గాన పయనించు"**

4.<u>చతుర్ముఖి</u> :(బ్రహ్మ) గ్రహణ శక్తికి, మానసిక రోగులకు, విద్యార్థులకు జ్ఞాపకశక్తికిది ఉపయోగిస్తారు. వశీకరణకు, ఉద్యోగప్రాప్తికి, ఆరోగ్యం, ధనప్రాప్తికిది ఉపయోగిస్తారు. ఆశ్లేష, జ్యేష్ఠ, రేవతి నక్షత్రముల వారు ధరిస్తారు. (గురువారం) **"ఓంబ్రహ్మదేవాదాయనమ:"**

**5.<u>పంచముఖి</u> :** (శివుడు) గుండె జబ్బులకు మంచిది. పాముకాటు నుండి రక్షణ, మానసిక శాంతికి, శత్రుజయం, నిద్రలేమికికూడ మంచిది. కార్యసిద్ధికి, భుక్తి, ముక్తికిది ఉపయోగపడుతుంది. పునర్వసు, విశాఖ, పూ.భా నక్షత్రముల వారు ధరించేది. (సోమవారం) **"ఓం నమ:శివాయ".**

**6.<u>షణ్ముఖప్రియ</u>** :(సుబ్రహ్మణ్య) దృష్టిదోష నివారణ, వర్తకాభివృద్ధికి, రక్తపోటు, క్షయ, మూర్ఛరోగులకు మంచిది. సంతానం, ఐశ్వర్యం కొరకుపయోగపడుతుంది. భరణి, పూ.ఫ; పూ.షా. నక్షత్రముల వారు ధరించేది. (సోమవారం) **"ఓం నమ:శివ, కార్తికేయాయనమ:"**

**7.<u>సప్తముఖి</u> :** (సప్తమాతృకలు, లక్ష్మీదేవి)ఐశ్వర్యానికి, అకాలమృత్యువు సంభవించకుండా వుండటానికి, స్త్రీవశీకరణకు, జాతకచక్రము సరిలేని వారికి పనికొస్తుంది. ఆధ్యాత్మికత. పుష్యమి, అనూరాధ, ఉ.భా నక్షత్రములవారు ధరించేది. (శుక్రవారం) **"ఓంనమ:శివాయ మహాలక్ష్మీయేనమ:"**

**8.<u>అష్టముఖి</u> :**(గణేశ) జీవనానికి, కుండలినీ శక్తికి, వ్యాపారులకు, ఆకర్షణకు, పక్షవాత రోగులకు, తంత్రప్రయోగాలు పారకుండుటకు, మోసాలనుండి తప్పించుకోవడానికి పనికొస్తుంది. (సోమవారం) ఆర్ద్ర, ఆశ్లేష, స్వాతి,జ్యేష్ఠ, శతభిషం, రేవతి నక్షత్రములవారు ధరించేది. **"ఓం మంగళగణేశాయనమ:"**

**9.<u>నవముఖి</u> :**(దుర్గ) గుండెజబ్బులు రావు. నవగ్రహస్వభావం, పరిపాలనాదక్షత, గ్రహశాంతి, ఇచ్ఛాశక్తి, వవ్యాంతర శక్తులు ప్రాప్తి నవరత్నహారంతో సమానము. అశ్వని, మఘ, మూల నక్షత్ర జాతకులు ధరించాలి.(సోమవారం) **"ఓం దుర్గాంబాయై నమ:"**

**"మాటలు చెట్ల ఆకులు – చేతలు చెట్ల ఫలాలు"**

**11.<u>ఏకాదశముఖి</u>** :(రుద్రుడు) వ్యక్తి వికాసం, జ్ఞానసమృద్ధి, సంపదకల్గును. సంతానప్రాప్తికి, రోగనివారణకు, సుఖవ్యాధులకు ఉపయోగిస్తుంది. మంచి స్వభావము కల్గియుంటారు. అశ్వమేధ యాగఫలితము. ముక్తికి ప్రధానం. కృత్తిక, ఉత్తర, ఉ.షా నక్షత్రముల వారు ధరించాలి. (సోమవారం) **"ఓం సర్వశక్తిమయ శివాయనమ:"**

**12.<u>ద్వాదశ ముఖి</u> :**(సూర్యుడు) సుఖాలు, గౌరవం, వ్యక్తి వికాసం, శారీరక, మానసిక వ్యాధులకు మంచిది. పచ్చకామెర్ల వ్యాధిరాకుండ నివారించును. జ్యోతిష్యులకు మంచిది. (ఆదివారం) (కృత్తిక, ఉత్తర, ఉ.షా నక్షత్రజాతకులకు మంచిది.) **"ఓంసూర్య దేవాయనమ:"**

**13.<u>త్రయోదశముఖి</u> :**(ఇంద్రుడు & మన్మథుడు) నాయకత్వ లక్షణములకు, కోరికలు తీరుటకు ఉపయోగపడుతుంది. సంతానప్రాప్తికి, అష్టసిద్ధులకు మంచిది. భరణి, పూ.ఫ; పూ.షా నక్షత్రముల వారు ధరించేది. (ఆది లేక సోమవారం) **"ఓందేవ్యే ఇంద్ర దేవాయనమ:"**

**14.<u>చతుర్దశముఖి</u> :** (ఆంజనేయ & శంకరుడు) రోగాల నుండి రక్షణ, నరాల పటుత్వం, మానసిక శాంతికుపయోగపడుతుంది. శివానుగ్రహం, సర్వవ్యాధుల నివారణ, శత్రునాశనం, ఆయువు, వర్చస్సు, తేజస్సుకు దీనిని ధరించేది.పుష్యమి, అనూరాధ, ఉ.భా; నక్షత్రముల వారు ధరించేది. **"ఓంనమ:శివాయ"**

*మిగతా వచ్చే సంచికలో . . .*

**అవగాహన ఉన్నచోట వాదన అవసరం లేదు. కాని అవగామన లేనిచోట వాదన పనికిరాదు.**

# బ్రాహ్మణో మమ దేవతా...

శ్రీవజ్జల కృష్ణమూర్తిశర్మ,అమెరికా. 001-224-4024395యుఎస్ఏ,9440018350,ఇండియాఈమెయిల్:km.murthy 2227@gmail.com



**గత సంచిక తరువాయి**

**మ**బ్బులు కమ్మిన సూర్యుడు మగతగ అగుపించుగాక
మోహము కమ్మిన సూర్యుడు మగతగ అగుపించడు
తొర్ఘామున కూయుకోడి ఆదమరచి నిద్రించినా
వీడులేచి స్నానమాడి సంధ్యవార్చ మరిపోడు
**వాడేనా పూజారి,,,,, "దేవలోక వన విహారి"**

**వి**నోదం పేర లోకులు వీణ్ణి అపహాస్యం చేస్తుంటే
వారిని నా కోపాగ్నికి సమిధలు కానీయక
ఉప్పు కారాలు లేని అన్నం నైవేద్యమెడుతు
వాడిలాగ నన్ను కూడా శాంత మూర్తి లాగ మార్చె
**వాడే నా పూజారి... దేవలోక వన విహారి**

**రా**జులు పోషణకిచ్చిన మాన్యం కనుమరుగైనా
పరాయి పాలకులవల్ల ఇల్లూ గుడి గుల్లయినా
నాటి నుండి నేటి వరకు కడకు సద్ది మద్దయినా
నా కడుపుకు పెట్టకుండ వాడు కడుపు నింపుకోడు
**వాడే నా పూజారి... దేవలోక వన విహారి**

**గ్రా**మాంతరమెళ్ళువేళ అన్నీ ఏర్పాట్లు చేసి
నా వద్ద సెలవు పొంది నెమ్మదిగా కదులుతాడు
పిచ్చివాడు, వెళ్ళినకడ ప్రశాంతముగ నిలువలేక
మరునాటికి నా సేవకు తయారుగా నిలుస్తాడు
**వాడే నా పూజారి... దేవలోక వన విహారి**

**వ**యసు పెరిగి పన్నులూడి వాడు పలుకు మంత్రాలకు
పనులు విడిన స్థలము నుండి బయటవచ్చు చిరుగాలులు
నా మోమున స్వేదమార్చి నాకు హాయి కలిగించును
సుర వింజామర గాలిలో హాయిని అది మరిపించును
**వాడే నా పూజారి... దేవలోక వన విహారి**

**వీ**డ్ని పొగడ వేదములో పదములకై వెదకుతుంటే
వేదమంత వీడి స్తుతిగ చూసి ఆశ్చర్యమాయె
ఏమిటి ఈ వింత అని తేరపార చూసుకుంటే
చివరకు నాకర్థమాయె వీడు నేను ఒకటేనని
**వాడే నా పూజారి... దేవలోక వన విహారి**

**పు**రుడూ అంటూ వలన వాడు ఎపుడైనా నన్నువీడి
పదిరోజులు ఆగినపుడు వాడి మనసుపడే క్షోభ
చూసిన మాలోకులంత నివ్వెర పోతుంటారు
వాడికున్న మనసు నాకు లేదని వాపోతుంటారు
**వాడే నా పూజారి... దేవలోక వన విహారి**

**కే**వలం భూలోంకబునే, అదీ వీడి వల్లనే
అంగరంగ వైభవంగా నా లోకమె మురిసేట్టుగా
జరిపింతురు లోకులెల్ల, కోరినా అనుగ్రహాలు
వ్రతాలు, పూజలు, నోములు, పండుగలూ ఉత్సవాలు
**వాడే నా పూజారి... దేవలోక వన విహారి**

**భ**క్త భావ నాడిబట్టి భగవంతుని వైద్యముండు
భక్తునిలో భక్తి భావం వీడే కలిగించుచుండు
భక్తకోటి బాధలు విన గర్భగుడిలో నేనున్నా
నాకు అర్థమయే భాష వీడొకడికే తెలిసుండు
**వాడే నా పూజారి... దేవలోక వన విహారి**

**ప**లుకు నేర్చిన నాటి నుండి వాడు పాడే చేరువరకు
వాని పలుకులన్ని తెచ్చి నా ముందర కుప్పపోసి
ఎంతగ ఎవరెంచిననూ ఒక్కపలుకైననూ అందు
నావి తప్ప వేరుండదు, నేను వాడు వేరు కాదు
**వాడే నా పూజారి... దేవలోక వన విహారి**

**నా** ఉనికిని నిరసించే నాస్తికవాద సంద్రంబున
ఆస్తికత్వ పడవనెక్కి హాయిగ విహరిస్తాడు
నేను వాణ్ణి పరీక్షించ వారిలాగా వచ్చానని
మరింతగ, జాగ్రత్తగా నా సేవలో మునుగుతాడు
**వాడే నా పూజారి... దేవలోక వన విహారి**


**మిగతా వచ్చే సంచికలో . . .**

యువకుని విజ్ఞానం కంటే వృద్ధుని అనుభవం మిన్న.

# బ్రాహ్మణ ఆణిముత్యాలు

## వేదం వెంకట రాయశాస్త్రి

–కీ॥శే॥జానమద్ది హనుమశ్ఛాస్త్రి,కడప.



**మ**హా మహోపాధ్యాయ వేదం వేంకటరాయ శాస్త్రి బాల్యంలో అల్లరిపిల్లలతో ఎక్కువగా తిరిగేవారు. శాస్త్రిగారి తండ్రి వెంకటరమణ శాస్త్రిగారితో వారి మిత్రులు **"మీ వాడికి చదువు రాదండి, మెట్రిక్యులేషన్ పరీక్షకు మీరు కట్టిన ఫీజు వృథా అవుతుంది"** అన్నారు. **"నేను పాస్ కాకపోతే మరెవరు పాసవుతారు?** అంటూ సవాల్ చేసి మెట్రిక్ పాసైన కుశాగ్రమతి వేంకటరాయ శాస్త్రిగారు. 1875లో రాజమండ్రిలో ఎఫ్.ఎ పరీక్ష రాశారు.

ఆ పరీక్షలో ఒక తెల్లదొర ఇన్‌విజిలేటర్‌గా ఉండేవాడు. ఆదొరకు శాస్త్రి గారంటే ఎందుకో కంటగింపు. పరీక్షహాల్లో శాస్త్రిగారు తెలుగుపేపర్ రాస్తున్నారు. మూడుగంటల పేపర్. ప్రశ్నాపత్రాన్ని సరిగా అర్థం చేసుకోనందున మొదటి రెండు గంటలు సరైన సమాధానాలు రాయలేదని తెలుసుకున్న శాస్త్రి మిగిలిన గంటకాలములో అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాశారు. కాని ఆటవెలది, తేటగీతి లక్షణములు వ్రాయవలసి ఉండి. **"జనగణత్రయంబు నింద్రద్వయంబును"** అని రాశారు. ఇంతలో గంట కొట్టారు. గంట వింటూ **"హంస పంచకంబు నాటవెలది"** అని వ్రాశారు. పరీక్షల పర్యవేక్షణ చేస్తున్న తెల్లదొర శాస్త్రి పెన్ను లాక్కొని వెళ్ళాడు. వెంటనే చిటికిన వేలును సిరాబుడ్డితో ముంచి **"సూర్యుడొక్కండుండు సురరాజులిద్దరు"** అని రాశారు. **"ఇంకా వ్రాస్తున్నావా?** అంటూ కోపంతో దొర సిరా బుడ్డి ఎత్తుకుపోయాడు. వెంటనే చిటికెన వేలిని ఎంగిలి తడి చేసి **"దినకరద్వయంబు తేటగీతి"** ని పూర్తిచేశారు. దొరకోపంతో ఆన్సర్ బుక్ ఎత్తుకుపోయాడు. శాస్త్రిగారు ఇంటికి వస్తూ ఆన్సర్ బుక్‌పై నంబరు వేయడం మరచిపోయాననుకొని మళ్ళీ సెంటర్‌కు పరుగెత్తి జవాను కళ్ళావేళ్ళాపడి, దొరగదిలో లేని సమయం చూసుకొని నంబరు వేసి, ఇంటికొచ్చారు. ఫలితాలొచ్చేటప్పటికి శాస్త్రిగారు ఎఫ్.ఎ.పరీక్ష సెకండ్ క్లాసులో పాసయ్యారు.

శాస్త్రిగారి ఉపన్యాసాలు వ్యంగ్య, హాస్య చమత్కార మేళనంతో ఎంతో రంజకంగా ఉండేవి. తాము ఉపన్యసిస్తున్నప్పుడు శ్రోతలు తమ సందేహాలపై ప్రశ్నలడగవచ్చుననేవారు. ఒక సభలో కొంటె కోణంగి యొకడు మాటిమాటికి అడ్డు ప్రశ్నలు వేస్తున్నాడు. **"శుక్లాంబరదరం విష్ణుం"** అన్న శ్లోకాన్ని గాడిదపరంగా వ్యాఖానించమని కోరాడు. శాస్త్రిగారు తమ వ్యాఖ్యానంలో **శుక్లాంబర–తెల్లనైన వస్త్రములను, ధర–ధరించినదియు అంటే మోయునదియు** (చాకలి మూటలు మోయునదియు),**విష్ణుం** వ్యాపించునట్టి (ఒకనానొకచోట నిబడలేక తిరుగునట్టిది) **శశివర్ణం** – బూడిదరంగు కలది తెల్లగానున్నదియు, **చతుర్భుజం** – నాలుగు కాళ్ళు గలదియు, **ప్రసన్నవదనం,** ప్రసన్నమైన ముఖము గలదియు అగు గాదిదను విఘ్న నివారణ కోసం ప్రార్థిస్తున్నను అనే భావమును వివరించారు. ఆ కొంటె కోణంగి, **"అయితే"** అంటూ ఏదో అనబోగా శాస్త్రిగారు **"ఓ గాడిదా, మాటిమాటికీ మా ఉపన్యాసానికి అడ్డురావద్దని మా ప్రార్థన"** అని బదులు చెప్పారు. సభలో అందరూ ఘొల్లుమని నవ్వారు. ఆ కొంటె కోణంగి తలవంచుకొన్నాడు.

1922లో జాతీయోద్యమం ముమ్మరంగా సాగుతున్న రోజుల్లో వేల్స్ యువరాజు మద్రాసు వచ్చాడు. ఆ సందర్భంగా దక్షిణ భారతదేశంలోని ప్రముఖ పండితులకు యువరాజు చేత సత్కారం జరిపించాలని మద్రాసు విశ్వవిద్యాలయాధ్యక్షులు నిశ్చయించారు. యువరాజు రాకను బహిష్కరిస్తూ నగర వీధులలో సత్యాగ్రహుల ఊరేగింపు ప్రారంభమైంది. గాంధీజీ, మహమ్మద్ ఆలీ, షౌకత్ ఆలీలకు జై అంటూ సత్యాగ్రహులు మోటరుకార్లలో వెళ్తున్న ఆంగ్లవేషదారులను ఆటకాయిస్తూ ఉండేవారు. ఆహుతులుగా వేంకరాయశాస్త్రిగారు, చదలవాడ సుందర రామశాస్త్రిగారు ఉన్నారు. సత్కారం అందుకోవటానికి అందుకోవటానికి వారు కారులో వెళ్తూ ఉండగా ఉద్యకారులు కొందరు కారుపై రాళ్ళు రువ్వుతూ వారి కారును అటకాయించారు. కారులోవున్న శాస్త్రిగారు కారు డ్రైవర్ చెవిలో గట్టిగా గాంధీజీకి జై అంటూ కేకలు వేయమన్నారు. డ్రైవర్ మరింత బిగ్గరగా గాంధీజీకి జై అంటూ కేకలు వేస్తూ కారును వేగంగా నడుపుకుపోయారు. కారు సెనెట్‌హాలు వద్దకొచ్చింది. సెనెట్‌హాలు ద్వారంలో అశ్వారూఢులై ఉన్న పోలీసులు వీరి వేషభాషలను గమనించి లోపలికి పోనివ్వలేదు. తాము యువరాజుగారి ఆహ్వానంపై వచ్చిన పండితులమని చెప్పగా పోలీసులు సాదరంగా వారిని లోపలికి పోనిచ్చారు. పండితులిద్దరూ ఘనసత్కారమందుకున్నారు.

శాస్త్రిగారు మద్రాసు క్రిస్టియన్ కాలేజీలో పనిచేస్తున్నప్పుడు ఒకరోజు కుండపోతగా వర్షం పడింది. శాస్త్రిగారు తమ కళాశాల దుస్తులను సంచిలో ఉంచుకొని గొడుగుతో కళాశాల చేరి, దుస్తులు మార్చుకొని తరగతికి వెళ్ళి పాఠాలు చెప్పారు, ఆరోజు చాలా మంది అధ్యాపకులు కాలేజికి రాలేదు. ప్రిన్సిపాల్ శాస్త్రిగారి వద్దకు వచ్చి **"అయ్యా! వర్షం వల్ల ఈ రోజు చాలా మంది లెక్చరర్లు రాలేదు. మరో రెండు క్లాసులు తీసుకుంటారా?** అని అడిగారు. అందుకు శాస్త్రి గారు **"వర్షమే కారణమైతే నేను కూడా కాలేజీకి రాకుండా ఇంట్లోనే ఉండిపోయేవాణ్ణి"** అన్నారు. ప్రిన్సిపాల్ నిరుత్తరుడై వెళ్ళిపోయాడు. కర్తవ్యనిష్ఠలో అగ్రగణ్యులు వేదం వెంకరాయ శాస్త్రిగారు.

**మనిషి బాల్యంలో వినయంగా ఉండాలి. యవ్వనంలో మితంగా ఉండాలి. వార్ధక్యంలో వివేకవంతుడిగా ఉండాలి.**



# జ్యోతిర్మార్గదర్శిని

-జ్యోతిష మిత్ర,జ్యోతిషమార్తాండ,జ్యోతిషకిశోర,
శ్రీ అమరా సురేష్‌కుమార్,యం.ఏ(ఆస్ట్రో). హైదరాబాద్.

**1.ఎమ్.లక్ష్మీభవాని, శ్రీహరికోట.**

**ప్రశ్న:పెండ్లి సంబంధము కుదురుట లేదు. పెండ్లి ఎప్పుడు జరుగును?**

**జవాబు:** జాతకురాలికి చంద్ర మహాదశ ఎప్రెల్ 2014 నుండి ప్రారంభమైనది. గోచార రిత్యా రాశ్యాధి పతి గురుగ్రహం అష్టమ సంచారం. కనుక వివాహం ఈ సంవత్సరం జరుగుటకు ఆస్కారం లేదు. వివాహ దోషమే కాక సంతాన సంబంధమైన దోషం కలదు. వివాహానికి శుభకాలం. అక్టోబర్ 2015 నుండి మే నెల 2016 వరకు కలదు.

ఈ క్రింది శ్లోకాన్ని పఠించుట ద్వారా వివాహ సంతాన దోషములు తొలగి .జీవితం ఆనందదాయకం అవుతుంది.

**శ్లో॥ నరం వర్షీయాంసం**
**నయన విరసం**
**నర్మ విరసం**
**నర్మ సుజడం!**
**తవాపాంగలోకే**
**పతిత మనుధావంతి శత సహ!!**
**గలద్వేనీ బంధా:**
**కుచకళస విస్రస్థ సిచయ:!**
**హఠాత్కృత్యాత్ కాంచు**
**విఘలిత దుకూలా యువతయ:!!**

**(ప్రతిరోజు 1 గంట జపం చేసుకోండి.)**


**2.షేక్.అన్వర్ అహ్మద్, సింగరాయకొండ.**

**ప్రశ్న: విద్యా, ఉద్యోగ, వివాహ, సంతాన, ఆర్థిక, ఆరోగ్య విషయాల గురించి తెలియజేయండి.**

**జవాబు:** జాతకుడు అశ్వనీ నక్షత్రం నాలుగవ పాదంలో జన్మించాడు. మేష రాశి, మిథున లగ్నం. ప్రస్తుతం, శుక్ర మహాదశ డిశంబర్ 2000 సంవత్సరం 2020 వరకు జరుగును. ప్రస్తుతం, శుక్ర-శని అంతర్దశ జరుగుచున్నది. ముందుగా, ఆరోగ్య విషయముల పట్ల జాగ్రత్తలు పాటించవలెను. మోకాలి భాగము నుండి క్రింద వరకు ప్రమాదమునకు గురికాగలదు. శనికి, చంద్రునికి, రాహుగ్రహాలకు సంపూర్ణ జపము, హోమము, దానములు ఇవ్వవలెను. అబ్బాయి కుడి చేయి ఉంగరపు వ్రేలికి వెండితో చేసినటుంటి గోమేధకం ధరించవలెను. 2017 జూలై నుండి 2019 అక్టోబర్ వరకు విద్యా విషయాలో శ్రద్ధ వహించి నట్లయితే మంచి ఉజ్వల భవిష్యత్తు ఉండును.

**శుభం కలుగు గాక.**

## సి.ఎ. చదువుకుంటాను – ఆర్థిక సాయం చేయండి !



పశ్చిమ గోదావరి జిల్లా, తణుకు పట్టణ కాపురస్తులు, సూరంపూడి నాగేశ్వరరావు (వయస్సు 18 సం॥లు),తండ్రి బాపిరాజు, దాతలకు విన్నవించిన విన్నపం-:గుంటూరులోని మాస్టర్‌మైండ్స్ లో సి.ఎ., ప్రథమ సంవత్సరం చదువుతున్నారు. వీరి తండ్రి ప్రయివేటు కంపెనీలో చిరుద్యోగి, మధ్యతరగతి కుటుంబం. అయినా సి.ఎ., చేయాలన్న కోరికతో ప్రథమ సంవత్సరము చదువుతున్నాడు. 10వ తరగతిలో 90 శాతం మార్కులు వచ్చాయి. ఇంటర్‌లో ఎం.ఇ.సి. గ్రూప్‌లో 890/1000 మార్కులు వచ్చాయి. ఆర్థికంగా భారమైన సి.ఎ.లో చేరాను. **నాలుగు సంవత్సరాలకు సుమారు 5 లక్షల రూపాయలు ఖర్చు అవుతుంది. మొదటి సంవత్సరం అన్ని ఖర్చులు కలిపి రూ.1,50,000/-లు అవుతుందని అంచనా. విశాల భావంతో దాతలు సహకరించవలసిందిగా కోరుచున్నారు.** సురంపూడి బాపిరాజు,సూరంపూడి కరుణ తల్లి దండ్రులు. రాయసం వారి ఇల్లు, గీతామందిరం ఎదురుగా, నరేంద్ర సెంటర్, తణుకు-534211చ పశ్చిమగోదావరి జిల్లా, సెల్‌నెం. 8019336473, 9492155667,సూరంపూడి కరుణ ఎస్.బి.ఐ,తణుకు- బ్యాంక్ అకౌంట్ నెం.20216184552, ఆంధ్రా బ్యాంకు, తణుకు – బ్యాంక్ అకౌంట్ నెం.0554101000 14125 యీ నెంబర్లకు దాతలు పంపాలనివారు కోరుతున్నారు.,



బాపుగారికి
యజ్ఞోపవీతం
ఘనమైన నివాళులు
అవదజేస్తున్నది.
- యజ్ఞోపవీతం,సంపాదకవర్గం
మరియు సిబ్బంది.

### ధర్మసందేహాల ప్రశ్నలు పంపుటకు కూపన్

పేరు:........................................

ఊరు:........................................

మీప్రశ్న:........................................

........................................

........................................

........................................

పంపినవారి సంతకము.

# ఒకనాటి రాజధాని నేడు తిరిగి రాజధానయ్యింది - అదే విజయవాడ

**1953 అక్టోబరు 1వతేది.గురువారం ఆనాటి "ఆంధ్రపత్రిక"దినత్రిక (రాష్ట్రావతరణ) సంచికలో ప్రచురింపబడిన వ్యాసం యధాతథం.**

**శ్రీమదాంధ్ర భూభాగమనెడుతారహారంబునకు సొంపుదనరుచున్న మధ్య మణి చందనమున మహా మహిమాడాల్చెభూరి విభవంబు బెజవాడ పురవరంబు**

**మొ**న్న మొన్న వరకు బెజవాడగా ఉండింది. ఇప్పుడు విజయవాడ అయింది. ఇదే ప్రాచీన నామమని, పరాయివారి నోటబడి ఇది బెజవాడు అయిందనీ విషయజ్ఞులు వక్కారు. విజయవాడ యావద్భారత విస్తృతమైన విఖ్యాతి పొందిన మహానగరం. నేడే కాదు, నాడు ఇంతే. ఆంధ్రప్రదే శానికి ఇది అన్నివిధాల అవిర్ఘరత్న ప్రాయమైన నగరమన డానికి ఎంతమాత్రమూ ఆక్షేపణ లేదు.

చారిత్రుకులకు చారిత్రిక స్థలంగానూ, ఆస్తికుల పాలిటి మహాక్షేత్రంగానూ రాణిస్తున్న ఈ నగరం ఒక విధాన కాదు, రెండు విధాలుగా కీర్తిపతాకమై భాసిస్తున్నది.

**వేంగీ రాజ్యానికి ఒకనాడు ముఖ్య పట్టణం**

ఒకప్పుడు ఇది వేంగీ రాజ్యానికి ముఖ్యపట్టణంగా ఉండేది. ఉత్తరాన కళ్యాణీ అనే పట్టణంలో రాజ్యములు ఉండిన **చాళుక్య రాజులు క్రీస్తు శకం ఏడవ శతాబ్దంలో ఈ విజయవాడను యుద్ధంలో జయించి ఇక్కడ వేంగీరాజ్యం నెలకొల్పారు. అంతేటితో ఇది వేంగీ దేశమ అని పిలవబడుతూ వచ్చింది.** అటుపిమ్మట అమోఘ విక్రములైన **చోళరాజులు క్రీ.శ. 1228సంవత్సరందాకా యిక్కడ రాజ్యపాన చేశారు. తరుపరి మహమ్మదీయులు ఈ రాజ్యంపై దండెత్తి జయమొంది, రాజస్థానాన్ని ఇక్కడికి పాతి దూరంలోనే ఉన్న కొండపల్లి కొండపై ఒక ఖిల్లా నిర్మించి అక్కడికి మార్చారు. ఈ విజయవాడ కొండపై ఒకప్పుడు ఒక కోట ఉండేదనీ, అది క్రీ.శ. 1760 వ సంవత్సరంలో ఈస్టిండియా కంపెనీవారు నిర్మిం చిందని అంటారు. కాని అది ఇప్పుడు లేదు.1820 సంవత్సర ప్రాంతంలో అది శిధిలం గావించ బడినట్లు చరిత్ర తెలుపుతుంది.**

క్రీ.శ.689 సంవత్సరంలో, భారతదేశ పర్యటన గావించిన హ్యూమత్సాంగ్ అనే చీనా దేశయాత్రికుడు ఈ నగరాన్ని కూడా చూచుకొని పోయాడు.ఇదీ సూక్ష్మంగా దీని చారిత్రక ప్రసిద్ధి. ఇకపోతే, దీని క్షేత్రమహాత్యాన్ని కూడా మాత్రప్రాయంగాగమనిద్దాం.

**అగస్త్యమహర్షి ఆరాధించిన గొప్ప శివక్షేత్రం**

ఇది ఒక గొప్ప శివక్షేత్రం. ఇక్కడే కొండపై కనక దుర్గ ఆలయముంది. ఇందలి మల్లేశ్వరస్వామి వారి ఆలయం బహుధాప్రశిస్తమయింది. పూర్వమొకప్పుడు అగస్త్య మహర్షి ఇక్కడి మల్లేశ్వరస్వామిని ఆరాధించి, స్వామి వారి లీలను కొనియాడెనంటారు. ఈ నగరం చుట్టూరూ కొండలున్నాయి. అందులో ముఖ్యమైనవి సీతానగరం కొండ, కనకదుర్గ కొండ, పూర్వం ఈ కొడలు రెండు ఏకంగా ఉండేవని, కాని వాటి మధ్య కృష్ణానది పారుటతో ఎడమేర్ప టకై మల్లేశ్వరస్వామి ఆజ్ఞాపన ప్రకారం అవి రెండూ దూరంగా తొలగిపో యినవని ఐతిహ్యం.

ఇక్కడి కొండల్లో ఒకటైన ఇంద్రకీల పర్వతంలో పాండవ మధ్యముడైన అర్జునుడు శివుని గూర్చి తపస్సు చేసింది కిరాత రూపంలో వచ్చిన పరమ శివుని నుంచి పాశుపతాస్త్రం సంపాదించినదని, ఇదే కిరాతార్జున విజయగాథ.ఇక్కడి మల్లేశ్వరస్వామి ఆలయాన్ని గురించి ఒక ఇతిహాసం వ్యాప్తిలో ఉంది. పూర్వం, కలియుగారంభంలో ఒకప్పుడు అగస్త్యమహర్షి ఇక్కడి దేవునికి జయసేనుడని పేరుపెట్టాడు. అర్జునుడు ఇక్కడ తపస్సు చేసిన సమయంలో మల్లయుద్ధంలో తనకు గల అభిరుచి చేత ఈ స్వామిని మల్లేశ్వరుడుగా పేర్కొన్నాడు. ఆ పేరే చివరకు బాగా రూఢమైపోయింది.

మల్లేశ్వరస్వామి కనక వర్షం కురిపించిన గాధ

శాలివాహనశకం 117వ సంవత్సరంలో ఈ ప్రాంతాన్ని మాధవ వర్మ అనే ఒకరాజు పాలించేవాడు. ధర్మపరిపాలన విషయంలో ఆయన ధనిక, పేదవారు అని అభిమానించక, విధి నిర్వహణమే విధిగా ఆచరించేవారు. ఒకనాడు ఒక గ్రామంలో చింతపుల్లలు అమ్ముకొని జీవనం సాగించేవాడు. ఒక పేదరాలి ఆ శిశువు పై ఆయన పుత్రుడు తన రథం పోనిచ్చాడట. ఆ శిశువు కాస్తా ఆ రథం కింద హతమారిపోయింది.శశుహత్య చేసినాడనే అభియోగం రాజువద్ద విచారణకు వచ్చింది. ధర్మపరిపాలన తక్షతుడైన రాజు పుత్రుడనికూడా అభిమానించక నిందితుని వెంటనే ఉరి తీయవలసిందిగా ఆదేశించారు.రాజాజ్ఞకు తిరుగులేదు. వెంటనే అది అమలు జరిగిపోయింది. కాని, మల్లేశ్వరస్వామికి ఇదంతా చూసి జాలివేసింది. అయితే, ఎవరిని కాదనడానికి లేదు. వెంటనే ఆ చల్లనిస్వామి ఆ ప్రదేశంపై కనక వర్షం కురిపించాడు. ఆ వాన జల్లు తాకిడికి పేరాలి మృతశిశువూ, ఉరి తీయబడిన రాజపుత్రుడూ కూడా తక్షణం సజీవులై నిద్రనుంచి లేచినట్లు లేచారు. అది మొదలుకొని ఆ రాజ కుటుంబానికి మల్లేశ్వరస్వామి ఇలవేల్పయి పోయాడు. ఈ స్వామి మహిమను చాటే కథలు ఇటువంటివి ఇంకా ఎన్నో వాడుకయందున్నాయి.**కొండపై వెలసిన దుర్గాదేవియే ఈ విజయవాడకు అధిష్ఠానదేవత, కనక వర్షం కురిసిన కొండపై వెలసిన కారణం చేత ఆమెకు కనకదుర్గ అనేపేరు రూఢికెక్కింది.**

**ప్రస్తుత విశిష్టత :** చీనాదేశయాత్రికుడు హూయాన్ త్సాంగు ఇక్కడికి వచ్చిన కాలంనాటికి ఈ ప్రాంతంలో బౌద్ధమతం ఎక్కువ వ్యాప్తియందుండింది. అందుకు తార్కాణంగా,ఇక్కడి కొండ తూర్పు భాగంలో బౌద్ధ గుహాలయాలు కొన్ని ఇప్పటికి కానవస్తున్నాయి. ఇక్కడ కృష్ణానదికి పెద్ద ఆనకట్ట నిర్మించపడింది. రైళ్ల రాకపోకలకై ఈ నదిమీద ఒక పెద్ద వంతెన కూడా కట్టారు. ఆనకట్ట నిర్మాణం క్రీ.శ.1850లోనూ, వంతెన నిర్మాణం క్రీ.శ. 1898లోనూ జరిగాయి. ఇక్కడినుంచి మదరాసు, ఏలూరు, కాకినాడలకు సుమారు 300 మైళ్ల పొడవున కాలువలు పారుతున్నాయి. ఆనకట్ట పొడవు 8,813 అడుగులు. వంతెన పొడవుకూడా దాదాపు ఉంటుంది. ఇక్కడి రైల్వే జంక్షన్ దేశంలో కెల్లా ప్రసిద్ధి పొందిన జంక్షన్. నిడివిలో ఇక్కడి ప్లాటుఫారాన్ని మించింది భారతదేశంలో మరి ఎక్కడా లేదని కూడా అంటారు.విజయవాడ నిజంగానే అంధ్రదేశానికి అక్షరాలా విజయవాటిక.


**సేకరణ: కే.సి.కల్కూరా,కర్నూలు.**

ప్రార్థన అంటే వేడుకోలు కాదు. అది హృదయం మాట్లాడే భాష.

# “అనేక ఏళ్ల తపస్సు ఫలితమే రామాయణ కల్పవృక్షం”

**కవిసామ్రాట్ విశ్వనాధసత్యనారాయణ పాల్గొని ప్రసంగించిన సభ వార్త.**

“**ఆంధ్రపత్రిక**”లో 1959 నవంబరు 2వతేదీన ప్రచురించబడిన వార్త యధాతథం.



హైదరాబాద్: హృదయాన్ని స్పందింపజేసేదే కవిత్వం. శబ్దము యొక్క పరిపూర్ణత ప్రయోజనాన్ని, సార్థకతను గమనించి వ్రాసినప్పుడే కవిత్వము రాణిస్తుంది. కవిసామ్రాట్ విశ్వానాథసత్యనారాయణ అట్టి శ్రేణి కవిత్వాన్ని శ్రీరామాయాణ కల్పవృక్షములో అందచేశారు. ఈ జన్మలో యాభై యేండ్లు, పూర్వజన్మలో అనేక ఏండ్లు వారు **చేసిన తపస్సు ఫలితమే ఇటి ఉత్తమ కావ్య సృష్టికి కారణమైనది అని నామయని సుబ్బారావు.** ఉస్మానియా అర్ట్సు కామర్సు కళాశాల వెలుగు సారస్వతి సమితి ఆధ్వర్యంలో జరిగిన కావ్య పఠనానికి అధ్యక్షత వహిస్తూ చెప్పారు. **విశ్వనాథ సత్యనారాయణ తాను రచించిన శ్రీమద్రామాయణ కల్పవృక్షమునుంచి కావ్యపఠనము చేశారు.** ఈ గోష్ఠి ఉస్మానియా మహిళా కళాశాల చాంబరు హాల్లో జరిగింది.

సమావేశానికి విచ్చేసిన వారికి తొలిరోజున తెలుగు సారస్వతి సమితి అధ్యక్షులు **పి.జగన్నాథం** స్వాగతమిచ్చారు. సత్యనారాయణ శ్రీమద్రామాయణ కల్పవృక్షము నుంచి పరశురామ గర్వభంగం ఘటాన్ని హృద్యంగా చదివి వినిపిిారు. **యం.సుబ్బారెడ్డి సత్యనాయాణ ప్రశిస్త పద్యాలు చదివారు.**

రెండవరోజు ఉదయం సభకు వచ్చిన వారికి సమితి ఉపాధ్యక్షులు రాజారెడ్డి స్వాగతమిచ్చారు. సత్యనారాయణ “**దుందు:భి వధ**” ఘట్టాన్ని వివరించారు. **మల్లాది శివరాం, సత్యనారాయణ కవిత్వాన్ని గూర్చి పద్యాలు చదివారు.** సాయంత్రం సమావేశానికి **ఆచార్య ఖండవల్లి లక్ష్మి రంజనం అధ్యక్షత వహించారు.** జగన్నాథం స్వాగతము చెప్పారు. **రావి భారతీ** దేవి సత్యనారాయణకు సారస్వతి సమితి పక్షాన **పట్టు శాలువాను, జగన్నాథం వస్త్రాలను సమర్పించారు.**

**లక్ష్మి రంజనం, సత్యనారాయణ ప్రతిభను గూర్చి ముచ్చటిస్తూ వాల్మీకి మహర్షి ఆదర్శ మానవునిగా వర్ణిస్తే సత్యనారాయణ ఆయనను ఒక దివ్య పురుషునిగా వర్ణించారని, వారి రచనలో కొన్ని ఘట్టాలలో మొదట అన్వయ కాఠిన్యం కనిపించినా చదువగా చదువగా అర్థమవుతుందని, వారు అనేక శాస్త్రాలలోని రహస్యాలను తమ గ్రంథాంలో ఉదహరించారని అన్నారు.**

**కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ ప్రసంగిస్తూ తామా కావ్యాన్ని సీతా రామచంద్రుల పాద పద్మమునకు సమర్పిం చామన్నారు. శ్రీవాల్మీకి శ్రీరామచంద్రమూర్తిని పరబ్రహ్మ స్వరూపముగా చిత్రించారని, అందువల్ల తాము సందర్భము వచ్చినప్పుడల్లా తాము పుట్టి పెరిగిన అద్వైతత్వాన్ని గూర్చి, ప్రజలకు తమకు అవగాహన అయినంత వరకు శ్రీమద్రామాయణ కల్పవృక్షంలో బోధిస్తూ వచ్చామనీ చెప్పారు.వాల్మీకితో గాని,తులసిదాసుతో గాని తనను పోల్చడం సమంజసం కదని రాత్రింబవళ్ళు శ్రమించి, కష్టపడి ఈ కావ్యాన్ని వ్రాశాననీ సహృదయముతో దీనిని పరిశీలించి తప్పులు ఉంటే చెపితే సవరించుకుంటామని సత్యనారాయణ అన్నారు.**

**గ్రంథం అందరికీ అర్థంకావాంటే కష్టమేనని అనేక శాస్త్ర విషయాలు సామాన్యులకు అవగాహన అవదనీ, వ్యాకరణ విశేషాలు ఒకప్పుడు పండితులమనుకునేవారికే గ్రహ్యం కావడం కష్టమని సత్యనారాయణ చెప్పారు. కథ సాధారణముగా అర్థము అవుతూ అందులోని షోకులు గమనిస్తే చాలునన్నారు. కావ్యాన్ని అర్థం చేసుకునేటప్పుడు కవి తన ఈడు, జోడు అయినవాడు కాదా అని, తన “ఇజానికి” చెందినవాడా కాదాయని చూడనే చూడదని కవిహృదయాన్ని గమనించాలని చెప్పారు.**

తరువాత సత్యనారాయణ “**హనుమస్సందేశము**” ఘటాన్ని గంటపైగా తను కావ్యం నుంచి గానం చేసి సభాసదుల హృదయాలను అపూర్వముగా రంజింపచేశారు. సీతాదేవి, ఆంజనేయమూర్తి సంభాషణల ఘట్టములో ఆ ఘట్టముయొక్క రమణీయతను, ప్రత్యేకతను వర్ణిస్తూ శ్రీసత్యనారాయణ తాదాద్మ్యం పొంది సభాసదులకు తదార్మ్యము కలుగజేశారు. **సేకరణ:కే.సి.కల్కూరా,కర్నూలు.**

# తెలంగాణరాష్ట్ర హిందూ పండుగలపై అవగాహన-నిర్ధారణ



**వర్గల్:** వివిధ పండుగల తేదీల విషయంలో ఏటా తలెత్తుతున్న బేదాభిప్రాయాలను నివారించేందుకు మెదక్ జిల్లా బ్రాహ్మణ సంఘం సెప్టెంబరు 21వ తేదీన వర్గల్ విద్యాధరి క్షేత్రంలో విద్వత్ సభ నిర్వహించింది. ఈ సభకు 9 జిల్లాల ప్రతినిధులు హాజరయ్యారు. అయిదుగంటలపాటు చర్చోపచర్చలు సాగాయి. 2015- 16లో జరుపుకొనే పర్వదినాలు, ముహూర్తాలు తిథులు విషయంలో దాదాపు ఏకాభిప్రాయానికి వచ్చారు.ధోర్భల విశ్వనాధశర్మ అధ్యక్షతన సాగిన సమావేశంలో బ్రహ్మశ్రీభట్ల శ్రీరామసిద్ధాంతి (సిద్దిపేట), అయినవోలు అనంత మల్లయ్య (వరంగల్), బి.రాఘవేంద్రచారి (మెదక్), ఓరుగంటి మనోహర శాస్త్రి (మహబూబ్‌నగర్), సంపత్‌కుమార్ కృష్ణమాచార్య (వరంగల్), గౌరీభట్ల శంకరశర్మ (యాదగిరి గుట్ట, నల్గొండ), ప్రశాంత్‌జోషి (నిజామాబాద్), దత్తమూర్తి (ఆదిలాబాద్), అన్నాజోషి రాజేశ్వరశర్మ (హైదరాబాద్), మాడుగు పాండురంగశర్మ (కరీంనగర్) కీలకంగా వ్యవహరించారు. కార్యక్రమంలో దేవాదాయ శాఖ జిల్లా సహాయకమీషనర్ కృష్ణప్రసాద్, గజ్వేల్ ప్రత్యేకాధికారి హనుమంతరావు, రాజేంద్రనగర్ ఆర్డీవో శ్రీధర్, జిల్లా బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు శాస్త్రుల కృష్ణమూర్తి, కార్యవర్గం, సభ్యులు, పంచాంగకర్తలు, పండితులు పాల్గొన్నారు. **-ధోర్భల కాశీనాధ్‌శర్మ,హైదరాబాద్.**

**కృతజ్ఞత అనేది హృదయం నుండి మొలకెత్తే అత్యుత్తమ పుష్పం.**

## రాష్ట్రాలు విడిపోయిన ఇంతవరకు రూపులేని బ్రాహ్మణ రాష్ట్ర సమాఖ్య

పూర్వమున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయినది. 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్. 10 జిల్లాలతో తెలంగాణ రాష్ట్రాలు స్థాపించి శతదినోత్సవం కూడా చేసుకున్నాయి. గత 2013 ఏప్రిల్ నుండి ఏ విధమైన కార్యక్రమములు నిర్వహించని రాష్ట్ర సమాఖ్యలోని కొంతమంది ప్రముఖులు ఈ సంవత్సరం ఎప్రిల్ 20న ఒంగోలులో ఎపిబిఎఫ్, మాజీ అధ్యక్షుని చేత అడ్‌హక్ అను పని నియమించి ఒక సమావేశములో కొన్ని తీర్మానములు చేసి 3 నెలలలోపు ఎన్నికలు 13 జిల్లాల్లో నిర్వహించవలెనని తీర్మానించారు. ఇప్పటికి 6 నెలలు పూర్తైనా ఏమీ జరగలేదు. కొంతమంది మాజీ ఎపిబిఎస్ఎస్ ఎస్ కార్యవర్గ సభ్యులు అధికారములేకపోయిన ఆ పదవితో తెలంగాణ రాష్ట్రములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బ్రాహ్మణ కార్యవర్గ సమావేశము నిర్వహించి 3 నెలలో ఎన్నికలు జరిపిస్తామని తీర్మానములు చేసినట్లు విన్నాము. అయినను ప్రస్తుతము ఉన్న నాయకులలో ఎవ్వరికి చలనము కలగలేదు. గౌరవనీయులైన పెద్దల సలహాతో యువతీ, యువకులు ముందుకు వచ్చి జిల్లా సమాఖ్యలు, రాష్ట్ర సమాఖ్యను స్థాపించి, ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 60 లక్షల మంది బ్రాహ్మణులకు గుర్తింపు తీసుకొని రావసినది. కేవలం పదవి కోసం కాకుండా గుర్తింపుకోసం, హక్కుల కోసం పోరాడే యువతకు ప్రోత్సాహ మివ్వవలసిందిగా బ్రాహ్మణులకు **వంకశ్రీహరి ప్రసాద రావు కోరుతున్నారు.**

## సమస్యల పరిష్కారానికి ఏకం కావాలి

సమస్యల పరిష్కారానికి బ్రాహ్మణులంతా ఏకం కావాలని బ్రాహ్మణ సేవా సంఘ అధ్యక్షులు పి.ప్రసాద్‌శర్మ అన్నారు. సెప్టెంబరు 21వ తేదీన స్థానిక అమ్మవారిశాలలో బ్రాహ్మణ సేవా సంఘ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ప్రసాద్ శర్మ మాట్లాడుతూ పేద బ్రాహ్మణుల సమస్యల పరిష్కారం కోసం త్వరలో ధర్నా నిర్వహించనున్నట్లు ఆయన చెప్పారు. **పేద బ్రాహ్మణులకు రేషన్ కార్డులు, ఇళ్ళ స్థలాలు, పక్కా గృహాలుతో పాటు అర్హులైన వారికి ఫించన్లు కోసం సంఘం తరపున కృషి చేస్తామని జాతీయ బ్రాహ్మణ సేవా సంఘ కార్యవర్గ సభ్యులు బి.సుదర్శన శర్మ సమావేశంలో వెల్లడించారు.** ఇంకా ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘ ప్రధాన కార్యదర్శి ఎ.రాజగోపాల్ శర్మ, ఉపాధ్యక్షులు బి.పవన్ కుమార్‌శర్మ, కోశాధికారి మండెం సుబ్రహ్మణ్యం, గౌరవ అధ్యఓఉలు బి.సుదర్శన శర్మ. ఎం.జగత్పతి శర్మ, సంఘ నాయకులు నాగరాజశర్మ, కిరణ్‌కుమార్, యోగీశ్వర శర్మ, రాజమోహన్ శర్మ, సుబ్రహ్మణ్య శర్మ, రఘురామయ్య తదితరులు పాల్గొని ప్రసంగించారు. **-యం.యస్.శర్మ.**

## వార్తలు

## వేదపండితులకు ఆత్మీయ సత్కారం

**నెల్లూరు:** సత్యసాయిబాబా 89వ జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని రామ్మూర్తి నగర్‌లోని దత్త సాయిభజన మందిరంలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో వేదపండితులకు ఆత్మీయ సత్కారాన్ని నిర్వహించారు. సమితి కన్వీనర్ సుధాకర్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో **100 మంది పేద బ్రాహ్మణ దంపతులను వస్త్ర తాంబూలంతో ఘనంగా సన్మానించారు. అనంతరం 40 రోజులకు సరిపడా సరుకులను పంపిణీ చేశారు.** భగవాన్ సత్యసాయి బాబా బోధనలు, అనుసరించిన మార్గంలో పేదలను ఆదుకో వాలనే సంకల్పంతో కార్యక్రమాన్ని చేపట్టినట్లు సుధాకర్‌రావు వివరించారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు నరహరిరెడ్డి, రాళ్లపల్లి రామ సుబ్బారావు, గురుప్రకాష్, వాకాటి విజయ్‌కుమార్‌రెడ్డి, సత్యనారాయణ, డేగా నరసింహారెడ్డి, బెజవాడ ఫణిరెడ్డి, ప్రసన్నరెడ్డి, రాజేశ్వరమ్మ, పద్మశ్రీ, సత్యసాయి సేవా సమితి జిల్లా అధ్యక్షుడు సుధాకర్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## వేదాంతం సత్యనరసింహశాస్త్రికి బిస్మిల్లా యువపురస్కార్ ప్రదానం



**కూచిపూడి:** కృష్ణాజిల్లాకు చెందిన కూచిపూడి నాట్య యువకళాకారుడు వేదాంతం సత్యనరసింహశాస్త్రి, **"ఉస్తాద్ బిస్మిల్లా ఖాన్ యువ పురస్కార్ 2012"** అందుకున్నారు. ఆగష్టు 23 శనివారం రాత్రి అగర్తలాలో జరిగిన కార్యక్రమంలో త్రిపుర గవర్నర్ పద్మనాభ బాలకృష్ణ ఆచార్య ఈ అవార్డును ప్రదానం చేశారు. **కేంద్ర సంగీత నాటక అకాడమీ ఈ అవార్డు కింద రూ.25వేల నగదు, రజత పతకం, శాలువాను అందజేసింది. కూచిపూడిలోని ప్రముఖ నాట్యాచార్యుడు కళారత్న వేదాంతం రాధేశ్యాం కుమారుడైన నరసింహశాస్త్రి ప్రస్తుతం హైదరాబాద్‌లో కూచిపూడి నృత్యాన్ని ప్రచారం చేస్తున్నారు.** అవార్డు ప్రధాన కార్యక్రమంలో సంగీత నాటక అకాడమీ చైర్‌పర్సన్ లీలా శ్యాంసన్ కూడా పాల్గొన్నారు.

## యజ్ఞోపవీతంలోని వివాహబంధంలో ఉచితంగా వధువుల ప్రకటనలు !

**యజ్ఞోపవీతం పత్రిక పెళ్ళి కావలసిన వధువుల సమాచారంను మాకు మా కూపన్‌ద్వారా మీ ఫోటోతో పంపితే వారి వివరాలను యజ్ఞోపవీతం పత్రికలో- "యజ్ఞోపవీతం - వివాహ బంధంలో" ఉచితంగా ప్రచురిండమేగాక, ఇంటర్‌నెట్‌లో ఫోటోతోఉంచబడు తుంది. ఇది యజ్ఞోపవీతం ద్వారా మేము చేయాలను కున్న సేవ ఇది. ఇది కొద్దినెలలు మాత్రమే ఉంటుంది. కాబట్టి మా పాఠకులే కాకుండా ఎవరైనా అంటే కేవలం బ్రాహ్మణులు మాత్రమే విని యోగించుకోగలరు. ఇంకెందుకు ఆలశ్యం. వెంటనే ఈ పత్రిక చివరి పేజీలోని కూపన్ కట్ చేసి, మీ ఫోటో జతపర్చి మీ చిరునామా, సెల్‌నెం.తప్పక వ్రాసి పంపండి. ఉచితంగా ప్రచురిస్తాం!**

**-సంపాదకులు.**

## మాచర్ల నియోజక వర్గ అర్చక, పురోహిత సంస్థ ఆవిర్భావం

వార్తలు

**మాచర్ల:** మాచర్ల నియోజకవర్గ స్థయిలో నూతనంగా మాచర్లలో శ్రీజగద్గురు ఆదిశంకరాచార్య వైదిక ధార్మిక సంస్థ – నియోజకవర్గ అర్చక, పురోహిత సంఘము కొత్తగా ఏర్పడినది. ఈ సంఘ ముఖ్య ఉద్దేశ్యం, **"సేవేమార్గము – స్వజాతి సముద్దణమే పరమలక్ష్యము"**. ఈ యొక్క సంఘమునకు నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులుగా సాగి వేంకటేశ్వరశాస్త్రి, శ్రిష్టి ఆంజనేయశర్మ, ఉపాధ్యక్షులుగా కొండవీటి రాఘవాచార్యులు, కోశాధికారిగా ఇరువంటి నరసింహమూర్తి ఎన్నికైనారు. అర్చక పురోహిత సమస్యలు పరిష్కారానికి తోడ్పడి సంఘ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. దీని తర్వాత తొలి సమావేశంను సెప్టెంబరు 14న దుర్గిలో నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఉచిత ఉపనయనములు, గోసేవ, వృద్ధ వేదపండితులకు సత్కారం, పేద అర్చక పురోహితులకు పెన్షన్ సౌకర్యము కల్పించుట వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ప్రతి వారము సత్సంగం ఏర్పాటు చేసుకొని సంఘము యొక్క ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళాలని పలువురు బ్రాహ్మణ సంఘ పెద్దలు కోరారు. – ఇరువంటి శివరాజు కృష్ణప్రసాద్, మాచర్ల

## అక్టోబరు 5వతేదీన నెల్లూరు జిల్లా బ్రాహ్మణసేవా సంఘ సమాఖ్య ప్రథమ వార్షికోత్సవం

సంఘం కార్యవర్గ సమావేశము సెప్టెంబరు 14 తేదీన అధ్యక్షులు గుడ్లదొన వాసుదేవరావు అధ్యక్షతన జరిగినది. జిల్లాలోని అనుబంధ సంస్థల అధ్యక్ష, కార్యదర్శులు వారి ప్రతినిధులు మరియు కార్యవర్గ సభ్యులు హాజరై ఈ క్రింతీర్మానములు ఆమోదించినారు. **తీర్మానాలు:**అక్టోబర్ 5 ఆదివారం సమాఖ్య యొక్క మొదటి వ్యవస్థాపక దినోత్సవం నిర్వమించునని ఏకగ్రీవంగా తీర్మానించారు. అదే రోజు సాయంత్రం 4 గంటల నుండి భారీ ఎత్తున కార్యక్రమము చేయడానికి తీర్మానించారు. నవంబర్ 16 ఆదివారం నాడు కార్తీకమాస వన భోజన కార్యక్రమమును హంపి శ్రీవిద్యారణ్య పీఠము పీఠాధిపతి జగద్గురు శ్రీశ్రీశ్రీ విద్యారణ్య స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహించడానికి ఏకగ్రీవంగా తీర్మానించారు. **–వంకాశ్రీహరిప్రసాదరావు.**

## స్కాలర్‌షిప్‌కోసం దరఖాస్తు చేసుకోండి!

కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని బ్రాహ్మణ ఎడ్యుకుషనల్ సర్వీస్ ట్రస్టువారు ఈ ఏడాది మెరిట్‌గల విద్యార్థినీ విద్యార్థులకు స్కాలర్ షిప్ ఇచ్చేందుకు అక్టోబర్ 25వ తేదీలోగా ధరఖాస్తు చేసుకోవాలని కోరుతున్నారు. వివరాలు అక్టోబర్ మాసం "యజ్ఞోపవీతం" కవర్ పేజీలోని బ్యాక్ కవర్‌లో చదవండి. 2013–14 సంవత్సరంలో 122 మంది విద్యార్థినీ విద్యార్థులకు 6 లక్షలా 22 వేలా 8వందల రూపాయలు మెరిట్‌గల బీద వారైన బ్రాహ్మణ విద్యార్థినీ విద్యార్థులకు పంపణీ చేశారు. కాగా ఇందులో ఎంబిబిఎస్/బీఫార్మ్, ఎంఫార్మ్ విద్యార్థులు 17 మందికి 2 లక్షల 5వేలు, బిటెక్/ఎంటెక్ విద్యార్థులు 95 మందికి 3 లక్షల 31 వేల 9 వందలు, ఎంఎ, ఎంఎస్‌సి,ఎంకాం, ఎంబిఎ, ఎంసిఎ విద్యార్థులు 20 మందికి 85వేల 900లు పంపిణీ చేశారు.

**హరిద్వార్‌లో మా ఆతిథ్యం స్వీకరించేందుకు విచ్చేయండి!**
***నిత్యఅన్నదాన సత్రం*** (రిజిస్టర్ నెం. 110/2001)
శ్రీగౌతమి సేవా సమితి, రామానుజకోట్, సుఖీనది, హరిద్వార్
**సెల్:09927687899,09219345917**
ప్రధాన కార్యాలయం:–గౌతమి,ఇం.నెం,44-352,తిరుయలరావు నగర్, మౌలాలి,హైదరాబాద్.తెలంగాణా రాష్ట్రం

**చందాదారులకు గమనిక:** ప్రతినెలా 'యజ్ఞోపవీతం" పత్రిక 20వతేదీలోగా అందక పోతే 9966250595కు మీ చందానెంబరు తెలుపుతూ ,మీకు పత్రిక రాలేదనితెలుపగలరు. వెంటనే మరో పత్రిక పంపుతాము.

–సంపాదకులు


**యజ్ఞోపవీతం ఉన్న ఇంట సకల సౌభాగ్యాలే!**

ధర రూ.1000/- మాత్రమే

# ఇంద్రజాల తాయత్తు

Indrajal Thayath

ఇంద్రజాల మొక్కలు అరుదుగా లభించే సముద్రపు మొక్కలు. పేరుకు తగినట్లే ఈ మొక్కలకు అద్భుత శక్తులు ఉన్నాయి. దీని ప్రస్తావన, శక్తి గురించి రావణ సంహిత, విశ్వసార, దావరతంత్ర మొదలగు అనేక పవిత్ర గ్రంథాలలో వివరింపబడివుంది. ఈ ఇంద్రజాల తాయత్తును ధరిస్తే ఆర్థిక ఇబ్బందులు ఒక కొలుక్కి వస్తాయి. మొండి బాకీలు వసూలౌతాయి. ఎప్పడో తర్వాత రావలసిన పదవి, ప్రమోషన్, ధనలాభం ఇప్పడే దక్కుతుంది. రాజకీయనాయకులు, ఉద్యోగస్తులు, అధికారులు, వ్యాపారస్థులు, విద్యార్థిలు, అవివాహితులు ఈ ఇంద్రజాల తాయత్తును ధరిస్తే వారి జీవితంలో ఊహించని మార్పులు సంభవిస్తాయి. కుటుంబంలో మనశ్శాంతి కలిగిస్తుంది. దృష్టిద్రిష్టి దోషాలను సైతం నిర్మూలిస్తుంది. పిశాచ భయం తొలగుతుంది. ఈ ఇంద్రజాల తాయత్తును ధరించిన వారిపై ఎవరూ చేతబడి వంటి దుష్ట ప్రయోగాలు చేయలేరు.



✍ మల్లంపల్లి రామలింగ శాస్త్రి

పై పవిత్ర వస్తువు కావల్సినవారు మాకు ఫోన్ చేసి అడ్రస్ తెలియజేస్తే పూజ చేసి, పోస్టల్ ఖర్చులు మేమే భరించి వి.పి.పోస్ట్ ద్వారా పంపగలం. మీరు పోస్ట్‌మాన్‌కు పైన తెలిపిన అమౌంట్ మాత్రం కట్టి ప్యాకెట్ తీసుకోవచ్చు.

**భక్తిటుడే పవిత్ర సామాగ్రి పరిశోధన నిలయం**

Since 1975

**Bakthitoday Pavithra Saamagri Parisodhana Nilayam**

Balabharathi Nilayam, 49/21A, Rangarajapuram Main Road, Kodambakkam, Chennai - 600024

*T&C Apply

**Ph. : 044-24837505, 09840259871**

VIsit : •www.bakthitoday.blogspot.com •www.indiamart.com/bakthitoday-pavithra



# మానవ జన్మ సాఫల్యం– ముక్తి మార్గం

–శ్రీ ఆలూరు గోపాలరావు, పొన్నూరు

**గత సంచిక తరువాయి**

## షట్చక్రములు

**మ**న శరీరములో షట్చక్రములున్నాయి (ఆరు చక్రాలు) అవి. 1.మూలాధార చక్రము, 2.సాధిష్టాన చక్రము, 3.మణిపూరక చక్రము,4. అనాహత చక్రము, 5.విశుద్ధి చక్రము, 6.అజ్ఞా చక్రము, ఈ షట్చక్రములే కాక 7వ చక్రము సహస్రారమున గలదు. బ్రహ్మాండమను వెన్నముకకు కుడి – ఎడమ ముక్కుల నుండి నాడులు బయలుదేరి వెన్నముక క్రింద చివరి భాగమున మూలాధారము వద్ద ఆ నాడులు కలియును. ఇవి ఆజ్ఞా చక్రము వద్ద కలసి కనుబొమ్మల వైపు వెళ్ళును. పై రెండింటిని కలిపే నాడి బ్రహ్మానాడి.

**మన శ్వాసనాడులతో సంబంధమున్న ఈ షట్చక్రాలను గురించి తెలుసుకుందాము**. షట్చక్రములంటే ఆరు పద్మాలని చెప్పవచ్చును. ఆ పద్మాల రేకులలో రేకునకు ఒక అక్షరము చొప్పున అకారదాది క్షకారాంతము గల ఏబది అక్షరములున్నవి.

మన శరీరావయవములలో ముఖ్యమైనది **“వెన్నముక”**. ఇది గుదస్థానము నుండి తల వరకు నిటారుగా మన శరీరములోని వెనుక భాగమునున్నది. ముప్పది మూడు పూసలతో పూసలు – పూసలుగా కలసి నిటారుగా నున్నది. దీని ఆధారముతోనే మనము నిటారుగా నడచుట, కూర్చుండుట జరుగుచున్నది. ఈ షట్చక్రములు ఈ వెన్నెముకలోనే ఉన్నవి. ఈ వెన్నెముకను **“మేరుదండ”**మనియు, **“వీణాదండ”** మనియు అందురు. ఈ షట్చక్ర విధానములో సాధనమునకు శ్రీమాత (పరాశక్తి) ఆధారమని చెప్పబడుచున్నది. ఈ షట్చక్రాలు భౌతికమైనవి కావు. అనగా పదార్థమైన అంగాలు కాదు. కాని మనలో ఉండే పంచభూతాత్మక ద్రవ్యాలను నియంత్రణ చేస్తాయి. షట్చక్రాలను గురించి ఇంకా వివరంగా తెలుసుకుందాం.

**1.మూలాధార చక్రము:–** ఇది వెన్నెముక క్రింద భాగమున కొనవద్ద అనగా మలవిసర్జనావయవము వద్ద ఉన్నది. ఇది మల ద్వారము నుండి రెండు అంగుళములపైన, మూత్ర విసర్జనావయవమునకు రెండు అంగుళముల క్రింద నాలుగంగుళములందు మూలాధారామున్నది. **దీని కధిపతి విఘ్నేశ్వరుడు.** దీని బీజాక్షరము **“లం”**. ఈ మూలాధార చక్రములోని పద్మమునకు నాలుగు ఱేకులున్నవి. వానిలో వరుసగా **“వ,శ,ష,స”** అనే అక్షరాలుంటాయి. ఇది భూ తత్త్వము గలది. సుషుమ్న అను నాడి ననుసరించి మూలాధార స్వాధిష్టాన మణిపూరకముల యందు ఇచ్ఛా, జ్ఞాన, క్రియా శక్తులనెడి శక్తి త్రయముండును.

మూలాధారమంటే ఆశ్రయాన్నిచ్చేది. అనగా మూలమునకు పునాది. అహంకారాన్ని జయించటమే ఈ చక్రాన్ని జయించడము. అదే యోగ మార్గములో ముందుకు పోవుట. ఇచట నుండియే కుండలినీ శక్తిని మేల్కొలిపి సుషుమ్నా నాడి ద్వారా స్వాధిష్ఠానము నుండి, మణిపూరకములో ప్రత్యక్షమై అనాహత, విశుద్ధి చక్రములలో క్రమముగా ప్రకాశిస్తూ ఆజ్ఞాచక్రము దాటి, సహస్రారమును చేరి మరల మూలాధారమునకు అవరోహణ చేయును. ఇది అగ్ని మండలము. ఈ చక్రము ఆరోగ్యస్థితిలో నున్నచో, బలము, నిర్భయత్వము, ఆత్మనిగ్రహము కలిగి, శ్రద్ధా – శక్తులు కలవారై ఉందురు. ఆరోగ్యస్థితి కోల్పోయిన అనేక వ్యాధులు సంభవించును.

**ఈ మూలాధార చక్రపుష్టికి పులగము తినుట, (అనగా పెసర పప్పుతో వండిన అన్నము), ఉసిరిక పండు సేవించుట లేక మట్టిపండు చూర్ణము (ఒక చెంచా పొడి) రాత్రి పరుండబోవునప్పుడు పాలతో సేవించుట చేయవలెను.**

**2.స్వాధిష్ఠాన చక్రము:–** మూలాధారమునకు రెండు అంగుళములపైన వెన్నుపూసకు చివరనున్న త్రికోణాకార భాగమును చోట మూత్ర విసర్జనావయవమునకు ఎదురుగా వెన్నుపూసలో నున్నది. **దీనికధిపతి చతుర్ముఖ బ్రహ్మ.** దీని బీజాక్షరము **“వం”**. స్వాధిష్ఠాన చక్రములోని “ఆరు రేకుల పద్మము నందు **“బ, భ,మ, య, ర,ల”** అనెడి వర్ణాలు వరుసగా నుండును. ఇది జల తత్త్వము గలది. ఈ చక్రాన్ని అధిగమిస్తే తన ఇంద్రియాలన్నిటి పైన తనకు నియంత్రణ కలుగుతుంది. మూలాధారము స్వాధిష్ఠానము రెండు కలిసియే పని చేయును.**ఈ ధాతువు పెరుగుదలకు పెరుగు అన్నము తీసుకొనవలెను.**

**3.మణిపూరక చక్రము:–** ఇది నాభి స్థానమునకు ఎదురుగా వెన్నుపూసలో ఉండును. **దీనికధిపతి విష్ణువు.** దీని భీజాక్షరము **“రం”**. ఈ చక్రమునందు పద్మములో పది ఱేకులుండును. వాటిపై క్రమముగా **“డ,ఢ,ణ,త,థ,ద,ధ,న,ప,ఫ”**అను వర్ణములుండును. ఇది అగ్ని తత్త్వము గలది. దీనిని మణిపూర చక్రమనుటయు కలదు.

మణి అనగా ప్రకాశించు రత్నము. పురమనగా నగరము. రత్న ప్రకాశముతో ప్రవేశించు నగరమని యర్థము. మానవునిలోని శక్తి ఈ చక్రములోనే ఉద్భవించును. ఇందులో ఉష్ణశక్తి ఉద్భవించుచుండును. మణిపూరక చక్రమందు సిద్ధులు, కామభావనలు కలుగును. వీనికి లోబడినచో, సాధకునకు ఆటంకములు ఏర్పడును. కనుక సిద్ధులకు, కామములకు వశము కారాదు. వాటిని తొలగించుకొననిచో సాధనము మరల మొదటికి వచ్చును. మణిపూరకమును దాటలేరు. వాటిని ఆశించక మణిపూరకమును దాటిన, ఏ విధమైన ఆటంకములు ఇక కలుగవు. ఈ నాడీ కేంద్రాన్ని సాధించ గలిగినచో, శరీరముపై విజయము పొందగలడు. తెలివితేటలు, చురుకుదనము ఓర్పు కలవాడై ఉంటాడు.

**మిగతా ప్రక్క పేజీలో . . .**

**అపరిమిత సంపదల మధ్య మితంగా ఉండగలిగినవాడే గొప్పవాడు.**

26వ పేజీ తరువాయి . . .

**పెరుగుదలకు బెల్లపు పొంగలి వినియోగించవలెను.**

స్వాధిష్ఠానము అగ్ని తత్త్వమని, మణిపూరకము జలతత్త్వమని శ్రీశంకర భగవత్పాదుల వారి సిద్ధాంతము.

**4.అనాహత చక్రము:-** హృదయ స్థానమునకు వెనుక వెన్నుపూసలో నుండును. దీనిని భాను (సూర్య) మండలమంటారు. ఇచట స్వయంభూలింగము కోటి సూర్య సమప్రభతో ప్రకాశించుచుండును. దానికి మీద బిందువుతో కలసి మాయా బీజము ఉండును. జీవశక్తిని నిరంతరము నిలిపి ఉంచే స్థానము. **దీనికధిపతి పినాకపాణియైన రుద్రుడు**. దీనికి బీజాక్షరము **"యం"**. ఈ చక్రములో పద్మమందు ద్వాదశ దళములున్నవి. (పన్నెండు రేకులు). ఇందు వరుసగా **"క,ఖ,ఘ,ఙ, చ,ఛ,జ,ఝ,ఞ, ట,ఠ"** అనే అక్షరాలుండును. ఇది వాయు తత్త్వము కలది.

**ఇచటనే చిణీనాదము, చిణి-చిణీ నాదము, ఘంటా నాదము, శంకనాదము, వీణానాదము, తాళనాదము, వేణునాదము, భేరీ నాదము, మృదంగ నాదము, మేఘనాదము అనెడి దశ విధనాదములు జనించుచున్నవి.**

ఈ చక్రమును సాధిస్తే నిస్వార్థమైన ప్రేమ సర్వ జీవరాసులయందు ఉదయిస్తుంది. బాగా మాట్లాడగలుగుట, ఇంద్రియ నిగ్రహము కలుగుతుంది. **ఈ ధాతువు పెరుగుదలకు నెయ్యి కలిపిన అన్నము ముఖ్యము.**

**5.విశుద్ధి చక్రము:-** కంఠస్థానమున వెనుక వెన్నుపూసలో నుండును. ఇటచ స్వరపేటిక కలదు. విశుద్ధియనగా పవిత్రము చేయునదనియర్థము, **దీనికధిపతి ఈశ్వరుడు.** దీని బీజారము **"హం"**. ఈ చక్రము షోడశదళాత్మమై యున్నది. ఇందుగల పదహారు రేకులలో క్రమముగా**"అ,ఆ, ఇ,ఈ,ఉ,ఊ,ఋ,ౠ, (అలు, ఆలూ) ఏ,ఐ,ఓ,ఔ,అం,అః"** అనెడి అక్షరములున్నవి. ఇది ఆకాశతత్త్వము. అచట వాయువు పైకి వచ్చిన, పశ్చిమ దిశయందు "కాకాము కాకృతిగా సఘుమ్నా నాడి యందు సూక్ష్మమైనట్టి వెంట్రుక రీతి రంధ్రమున్నది. దీని నుండి వాయువును పైకీడ్చిన (తీసుకువెళ్ళిన) అచట ఆజ్ఞాచక్రమున్నది. అప్పుడు ఆత్మ దర్శనమునకున్న అడ్డంకులు తొలగును. **దీని పెరుగుదలకు పాయసాన్నము భజించవలెను.**

**6.ఆజ్ఞాచక్రము:-** భ్రూ మధ్యమునకు వెనుకగా అనగా ఎక్కడ నుండి వెన్నుపూస మొదలగునో ఆ ప్రదేశమున సరిగా భ్రూ మధ్యమునకు వెనుక మస్తిష్కము యొక్క మధ్య భాగము దీని స్థానము. ఇచట వెనుక వైపు బిందువుండును. అదియే ఆజ్ఞాచక్రము. దీనినే జ్ఞాన నేత్రమనియు అందురు. **దీనికధి దేవత సదాశివుడు.** దీనికి బీజాక్షరము లేదు. ఈ చక్రపద్మ మందు గల రెండు రేకులలో **"హం,క్షం"** అను అక్షరములున్నవి, ప్రత్యేక తత్త్వము లేదు.

ఇచటకు ప్రవేశించుట అలా దుస్తరము. గురుకరుణ లేని వారికెన్నటికి సాధ్యము కాదు. ఇచటికి వాయువును బహుచాతుర్యముగా నెక్కించవలెను. కొంచెము వ్యత్యాసమయిన అనర్థమునకు కారణమగును, సుషుమ్నా నాడియందు స్వయం ప్రకాశముండును. ఇచటనే వాయువు, మనస్సు ఏకమగుచున్నవి. **"ఇటు పై ఈలాగున చేయుము"** అని ఈశ్వరుని ఆజ్ఞ జీవునకు లభించును. అందువలననే దీనికి ఆజ్ఞా చక్రమని పేరు వచ్చినది. పరమాత్మకు ఇది అధిష్ఠానము. ఈ చక్రము సకల దేవతలకు నివాస స్థలము. ఇది త్రికోణములో నుండును. ఆ త్రికోణములందు రవి, శశి, అగ్నులున్నారు. వెన్నెముక క్రింద మూలాధారము నుండి భ్రూ మధ్యమున గల ఆజ్ఞా చక్రముతో కలిపెడి నాడి (రెండు చక్రములను) బ్రహ్మనాడి అందురు. ఇది గురువు యొక్క స్థానము. ఈ స్థానములో ఇడా, పింగళా, సుషుమ్నా నాడులు కలియును. యోగి ఈ ప్రదేశమును తదేక దృష్టితో దర్శిస్తే మూడవ నేత్రము పొందుతాడు. అదే జ్ఞాన నేత్రము.

ఈ చక్రము ఆరోగ్య స్థితిలో ఉన్నప్పుడు సూక్ష్మ బుద్ధి, అస మానమైన జ్ఞానము, ఆధ్యాత్మికమైన శక్తి కలుగును. ఈ చక్రమునకు మూలాధార చక్రముతో సంబంధముండుటచే, మూలాధారము బలహీన పడిన యెడల ఆజ్ఞా చక్రమును బలహీన పడును. దీని పెరుగుదలకు పులిహోర (చిత్రాన్నము)ను స్వీరించవలెను.

నొసటిపై **"లంబిక"** అనునది ఉన్నది. దీని మధ్యలో గల చంద్రమండలమున జ్యోతి ప్రకాశించుచున్నది. ఈ మండలము నుండి అమృత కిరణములు ఇడా, పింగళా, సుషుమ్నా నాడును గంగా - యమున, సరస్వతి రూపములతో ప్రవహించి యిచట సంగమమగు చున్నవి. అచ్చటనే పురుషుడు స్నానము చేయునో అనగా సాధనము ద్వారా అనుభవించునో వాడు నిష్పాపుడై జనన-మరణ రహితుడగునని చెప్పుట జరుగుచున్నది. ఈ లంబిక పైన ఈశ్వరస్థానము కలదు. దీనిని కూడా ఒక చక్రము క్రింద చెప్పుదురు. అందువలన **సహస్రార చక్రముతో 8 చక్రములు కలది మానవ శరీరమని, అది దేవతల నిలయమని వైదిక సాంప్రదాయం చెప్పుచున్నది.**

మిగతా వచ్చే సంచికలో . . .

## కనిగిరిలో త్వరలో కళ్యాణమండపం ప్రారంభం

కనిగిరిలో ఏర్పాటు చేయుచున్న బ్రాహ్మణ కళ్యాణ మండపము అన్ని హంగులతో పూర్తి కావచ్చినది. ఈ కళ్యాణ మండపము పూర్తి చేయుటకు అధ్యక్షులు వి.వీరభద్రరావు, కార్యదర్శి కె.వి.రామశర్మ కోశాధి కారి సి.సాంబశివరావు, కమిటీ సభ్యులు, ఆడిటర్ సిహెచ్‌విఎస్ఆర్ ప్రసాద్ మరియు సంఘ సభ్యులు ఎంతో కృషి చేసారు. దాతల విరాళములు సమకూర్చిన షుమారు రెండు లక్షలరూపాయలు వ్యయంతో త్వరలో కళ్యాణ మండపమును సమాజమునకు ఉపయోగ పడగలదు. స్థానిక కార్యదర్శి కె.వి.రామశర్మ, కోశాధికారి సి.సాంబశివరావు, ఆడిటర్ సిహెచ్‌విఎస్ఆర్ ప్రసాద్‌లతో జిల్లా కార్యదర్శి చీమలమట్టి వెంకట సుబ్బారావు పరిశీలించి కనీసం డిసెంబరు 14 నాటికైనా ప్రారంభించేటట్లు చూడవలసినదిగా సూచనలిచ్చారు. **సేకరణ: చీమలమట్టి వెంకటసుబ్బారావు, ఒంగోలు**

## గోత్రాలు ఇంటిపేరు-ఏవేదం-ఋషి -కులదైవం -ఏప్రాంతం

| | | | | |
|---|---|---|---|---|
| ఇత్రజ్ | ఋగ్వేదం | భారద్వాజ | శ్రీభవాని మాత, తులజాపూర్ | ఫాల్తన్,సతార |
| జయినబద్కర్ | ఋగ్వేదం | పరాశర | రేణుక, హుర్ | తెలియదు |
| జత్కర్ | తెలియదు | విశ్వామిత్ర | శ్రీభవాని మాత, తులజాపూర్ | తెలియదు |
| జిరి | ఋగ్వేదం | భరద్వాజ | తెలియదు | తెలియదు |
| జమ్కేద్కర్ | ఋగ్వేదం | భార్గవ | మహాలక్ష్మీ కొల్హాపూర్, గణపతి,<br>ఖండోబా జెజూరి | జామ్కెడ్,<br>అహ్మదనగర్, |
| జనపండిట్ | ఋగ్వేదం | శాండిల్య | తులజాభవాని మాత, తులజాపూర్ | తులజాపూర్,<br>షోలాపూర్ తాలూక,<br>షోలాపుత్ జిల్లా |
| జనోర్‌కర్ | యజుర్వేదం | కౌశిక, | వత్స రేణుక, మహుర్ | జనోరి, దండోరి<br>తాలూక,నాశిక్ జిల్లా |
| జాప్ | యజుర్వేదం | వత్స | బాలాజీ, తిరుపతి | భోకర్దాన్,<br>ఔరంగాబాద్ |
| జాప్ | ఋగ్వేదం | అత్రి | లక్ష్మీనరసింహస్వామి,<br>నీరనరసింహపూర్ | నీరనరసింహపూర్,<br>పూనా జిల్లా |
| జావల్గికర్ | ఋగ్వేదం | వశిష్ట | దేవి తులజాభవాని,<br>తులజాపూర్, మహారాష్ట్ర | జవల్గి, షోలాపూర్<br>జిల్లా, మహారాష్ట్ర |
| జప్లే | యజుర్వేదం | భరద్వాజ | ఏకవీరాదేవి, లోనవల | జప్లి, సతర జిల్లా,<br>మహాబలేశ్వర్,<br>మహారాష్ట్ర |
| జెయుర్‌కర్ | ఋగ్వేదం | తెలియదు | తెలియదు | తెలియదు |
| జినాసివాలె | తెలియదు | తెలియదు | తెలియదు | తెలియదు |
| జిరంకల్గికర్ | ఋగ్వేదం | భరద్వాజ | శ్రీవారి/బాలాజీ, తిరుమల,<br>మాతాభవాని, తులజాపూర్ | జిరంకల్గి,<br>ఇందితాలూక్.<br>భీజాపూర్ జిల్లా,<br>కర్ణాటక/ఉమది/<br>సొనలగి, జత్<br>తాలూక్, సంగలి<br>జిల్లా, మహారాష్ట్ర |
| జోగయికర్ | యజుర్వేదం | శ్రీవత్స/వత్స | రేణుకాదేవి, మహూర్ నందేడ్ జిల్లా | అంబజొగయ్, బీడ్<br>జిల్లా |
| జోషి | యజుర్వేదం | కశ్యప | సప్తశృంగిదేవి, వాణి, నాశిక | సంషేర్‌పూర్,<br>అకోల, సిన్నర్ |
| జోషి | ఋగ్వేదం | అత్రి | తెలియదు | తెలియదు |
| జోషి | యజుర్వేదం | వత్స | శ్రీమోహనిరాజ్, నివాస | తెలియదు |
| జోషి | యజుర్వేదం | భార్గవ | శ్రీమోహినిరాజ్, నివాస | తెలియదు |
| జోషి | యజుర్వేదం | వశిష్ట | భవాని, తులజాపూర్, జోతిబా,<br>కొల్హాపూర్ | తెలియదు |
| జోషి | ఋగ్వేదం | కాశ్యప | విద్యావాసిని, ఉత్తర్‌ప్రదేశ్<br>(వారణాసి దగ్గర) | తెలియదు |
| జోషి | తెలియదు | ధర్నాస్ | రేణుక భుసవల్ | తెలియదు |
| జోషి | యజుర్వేదం | కృష్ణాత్రేయ | ఖండోబా పల్ సతారా జిల్లా,<br>శ్రీయామయ్ దేవి, అవుంద్ | తెలియదు |
| జోషి | యజుర్వేదం | భరద్వాజ | పట్నదేవి చాలిస్‌గావ్, జల్గావ్<br>ఖండోబా, జెజూరి, పూణె | తెలియదు |
| జోషి | యజుర్వేదం | గౌతమ మహర్షి | శ్రీ ఏకవీర దేవి, లోనవల | వసై, మహారాష్ట్ర |
| జోషి | యజుర్వేదం | భార్గవ | శ్రీమనుదేవి సత్పుడ,<br>చోప్డా జల్గావ్ జిల్లా | తెక్వాడె, షిర్‌పూర్<br>జిల్లా, ధులె |
| జోషి | ఋగ్వేదం | కాశ్యప | యోగీశ్వరీదేవి, అంబెజోగయ్,<br>శ్రీమనుదేవి సత్పుద, చోప్డా జల్గావ్<br>జిల్లా, | దొందాచి జిల్లా,<br>దులె |
| జోషి | ఋగ్వేదం | అత్రి | తెలియదు | తెలియదు |
| జోషి | ఋగ్వేదం | జమదగ్ని | రేణుక, మహూర్, నందేడ్ జిల్లా | తెలియదు |
| జోషి | ఋగ్వేదం | భరద్వాజ | శ్రీభవాని తులజాపూర్,<br>ఖండోబా, జెజూరి, పూణే | తెలియదు |
| జోషి | ఋగ్వేదం | విశ్వామిత్ర | శ్రీయామిని దేవి, అవుంద్,<br>సతార, శ్రీ జోతిబా, కొల్హాపూర్ | యలవి, సంగ్లి జిల్లా |
| జుగదె | ఋగ్వేదం | విశ్వామిత్ర | రామ, మహారాష్ట్ర | |

(ఇంకావుంది)

ఆకృతి నీటిపై నురుగ వంటిది. భావాలు నీటి బుడగల వంటివి. చెడు జరుగుతుందన్న భయం భ్రాంతి వంటిది. చైతన్యం ఎండమావి వంటిది.

## వార్తలు

## ఆంధ్ర వాల్మీకి రామాయణ సుందర కాండ ప్రవచనాలు



**కడప:** సత్కార్య సేవా సమాఖ్య ఆధ్వర్యంలో ఎన్.జి.ఒ. కాలనీలోనున్న శ్రీలక్ష్మీవేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము నందు 5 రోజులు ప్రతిరోజు సాయంత్రం 6.30 గం॥ నుండి 8.30 గం॥ వరకు గుంటూరు జిల్లా, అంగలకుదురు గ్రామ వాస్తవ్యులు కోదండ రామసేవకధర్మ సమాజ పంచమ గురుస్థానీయులు రామానుజదాసస్వామి, (వాసుదాసు రచించిన శ్రీఆంధ్రవాల్మీకి రామాయణము నుండి)సుందర కాండ వైశిష్ట్యము గురించి సవివరముగా ప్రవచించడమే కాకుండా దానియొక్క ప్రాముఖ్యతను చక్కగా వివరించారు. ముఖ్యముగా **కష్టనష్టములలో వున్నవారు వాటి నుండి సులభముగా గట్టెక్కి, సుఖశాంతులతో జీవనం గడుపుకునేందుకు సుందర కాండ ప్రవచనములు చేయుట వలన, లేక వినుట వలన ఎంతగానో వీలవుతుందని తెల్పారు.** "సత్కార్య" అధ్యక్షులు డా॥ గోపీనాథ్ సుందరకాండను గురించి ఎన్నో విషయాలు తెలుపుతూ, శ్రీఆంజనేయస్వామి వారి యొక్క ప్రత్యేకతను, పరాక్రమాన్ని, గుణగణాలను ప్రస్తుతించారు. ఈ ప్రవచనములు జరిగిన అన్ని రోజులు విచ్చేసిన భక్తాదులందరికి తీర్థ ప్రసాదాలతో పాటు, కొందరు పుర ప్రముఖులను నిర్వాహకులు సత్కరించారు. ఈ సత్కార్యాన్ని జి.వి.శివరావు, డా॥ వి.ఎన్.శేషాద్రి, టి.వి.ఎస్.ప్రకాష్, కె.వి.సుబ్రహ్మణ్యం, జి.కోటేశ్వరరావులు నిర్వహించారు. కైలాస్ సాగర్ వందన సమర్పణతో ప్రవచన కార్యక్రమములు ముగిసినవి.

### ఇదెక్కడి న్యాయం?

చీరకట్టుకొని హిందూ సాంప్రదాయం పాటించండి అని చెపితే ఆడవారి హక్కులను హరించడం, భురఖా ధరిస్తే మాత్రం సాంప్రదాయం, ఆడవారి హక్కులను రక్షించడం సెక్యులరిజం. చిన్న చిన్న గుడ్డలు, అర్థనగ్న వస్త్రాలు ధరిస్తే ఆధునికత వద్దు, భారతీయ సంప్రదాయం పాటించండి అని చెపితే ఆడవారి హక్కులను హరించడం ఇదెక్కడి న్యాయమండి !!

## శ్రీ గణేష్ ఉత్సవ సంబరాలు



**కడప:** వినాయకచవితి పండుగను పురస్కరించుకొని శ్రీకైలాస్ ముద్రణాలయ ప్రాంగణంలో ప్రింటింగ్ ప్రెస్, ఇతర వ్యాపార సంస్థలవారు, వీధిలోని వారందరూ కలిసి మూడవ వార్షికోత్సవం నిర్వహించారు. బాలస్వామి తన వంతు సేవగా వినాయక విగ్రహం ఏర్పాటు చేశారు. విశేషంగా జరిగిన ఈ మూడురోజులు పగలు, సాయంత్రం పూజా కార్యక్రమాలు, తీర్థ ప్రసాదాలు, మధ్యాహ్నం పూట విచ్చేసిన భక్తులందరికి అన్నప్రసాద వినియోగం చేసి వారిని సంతృప్తిపరిచారు. చివరి రోజైన మూడవ రోజు స్వామి వారిని మేళ తాళాల మధ్య నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమం జ్యోతి డిజిటల్స్, ఆర్.బాలస్వామి, కైలాస్ ప్రెస్ అధినేత కె.వి.రమణ, ఆలూరు ప్రవీణ్ కుమార్, ఆలూరు రవీంద్రబాబు తదితరులు నిర్వహించారు.

## సర్వేపల్లి జన్మదిన వేడుకలు




**కడప:** సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదిన వేడుకను సమాఖ్య కార్యాలయము నందు నిర్వాహకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు డా॥ గోపీనాథ్ సర్వేపల్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి వారిని గురించి తన మాటల్లో – **చీకటి అనే అజ్ఞానంలో నుంచి వెలుగు అనే విజ్ఞానంలోకి తీసుకెళ్లే మార్గదర్శకుడే గురువు, అధ్యాపకుడు, ఉపాధ్యాయుడు** అని అన్నారు. డా॥ వై.హరేరామమూర్తి మాట్లాడుతూ – **మన హిందూ సంప్రదాయంలో గురువుకు ఇచ్చిన స్థానం దేవుళ్లలో అతల్యున్నస్థానం ఈ శ్లోకమే చెపుతుంది. గురుర్ బ్రహ్మ: గురుర్విష్ణు: ...... తస్మైశ్రీ గురవే నమ:** అన్నారు. చివరగా కైలాస్ సాగర్ తన మాటల్లో – **మానవుడి జీవితం ప్రథమార్థంలో సమాజానికి పనికి వచ్చే పౌరునిగా తీర్చిదిద్దే అమర శిల్పియే గురువు** అని అన్నారు. ఈ సత్కార్య సేవకు కె.వి.సుబ్రహ్మణ్యం, కోటేశ్వరరావు, వైదేహి, పద్మ, లక్ష్మీదేవి, గౌరి తదితరులు సహాయ సహకారం అందించారు.

**బాబా భక్తుల ఆత్మీయ మాసపత్రిక "సాయిసన్నిధి" చదవండి!**
**వార్షిక చందా రూ.180/- మాత్రమే!**

<u>సెకెండరీ గ్రేడ్ టీచర్స్ సిలబస్</u> (డి.యస్.సి.నమూనా సిలబస్)

| | |
|---|---|
| జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్ | - 20 ప్రశ్నలు - 20 మార్కులు |
| శిశు వికాసం, భోధనా శాస్త్రం | - 30 ప్రశ్నలు - 30 మార్కులు |
| లాంగ్వేజ్ - 1 కంటెంట్ & మెథడాలజీ | - 30 ప్రశ్నలు - 30 మార్కులు |
| లాంగ్వేజ్ - 2 (ఆంగ్లం) కంటెంట్, మెథడాలజీ | - 30 ప్రశ్నలు - 30 మార్కులు |
| గణితం, కంటెంట్, మెథడాలజీ | - 30 ప్రశ్నలు - 30 మార్కులు |
| పర్యావరణ శాస్త్రం - 1 కంటెంట్, మెథడాలజీ | - 20 ప్రశ్నలు - 20 మార్కులు |
| పర్యావరణ శాస్త్రం - 2 | - 20 ప్రశ్నలు - 20 మార్కులు |
| **మొత్తం** | **- 180 ప్రశ్నలు - 180 మార్కులు** |

లాంగ్వేజ్ పండిట్ - 2

| | |
|---|---|
| జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్ | - 20 ప్రశ్నలు - 20 మార్కులు |
| శిశువికాశం బోధనా శాస్త్రం | - 30 ప్రశ్నలు - 30 మార్కులు |
| లాంగ్వేజ్ - 2 (ఆంగ్లం) | - 15 ప్రశ్నలు - 15 మార్కులు |
| లాంగ్వేజ్ - 1 (అభ్యర్థి ఎంపిక చేసుకున్నది) | - 100 ప్రశ్నలు -100 మార్కులు |
| గణితం, సైన్స్ లేదా సాంఘిక శాస్త్రం | - 15 ప్రశ్నలు - 15 మార్కులు |
| **మొత్తం** | **- 180 ప్రశ్నలు - 180 మార్కులు** |

**<u>స్కూల్ అసిస్టెంట్స్</u> -** గణితం/బయోలాజికల్ సైన్స్/ఫిజికల్ సైన్స్, సాంఘిక శాస్త్రం

| | |
|---|---|
| జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్ | - 20 ప్రశ్నలు - 20 మార్కులు |
| బాల వికాశం, బోధనా శాస్త్రం | - 30 ప్రశ్నలు - 30 మార్కులు |
| లాంగ్వేజ్ - 1 | - 15 ప్రశ్నలు - 15 మార్కులు |
| లాంగ్వేజ్ - 2 | - 15 ప్రశ్నలు - 15 మార్కులు |
| గణితం/ఫిజికల్ సైన్స్/ బయోలాజికల్ సైన్స్/ | - 100 ప్రశ్నలు - 100 మార్కులు |
| సాంఘిక శాస్త్రం | - 100 ప్రశ్నలు - 100 మార్కులు |
| **మొత్తం** | **- 180 ప్రశ్నలు - 180మార్కులు** |

స్కూల్ అసిస్టెంట్స్ మాథ్స్‌లో గణితం 80. జీవశాస్త్రం 10, భౌతిక శాస్త్రం 10 మార్కులు
స్కూల్ అసిస్టెంట్స్ బయోలాజికల్‌లో జీవశాస్త్రం 80, గణితం 10, భౌతిక శాస్త్రం 10 మార్కులు
స్కూల్ అసిస్టెంట్స్ ఫిజికల్ సైన్స్‌లో భౌతిక శాస్త్రం 80, జీవశాస్త్రం 10, గణితం 10 మార్కులు
స్కూల్ అసిస్టెంట్స్ సాంఘిక శాస్త్రంలో మొత్తం 100 మార్కులు
స్కూల్ అసిస్టెంట్స్ (లాంగ్వేజస్)

| | |
|---|---|
| జనరల్ నాలెడ్జ్, కరెంట్ అఫైర్స్ | - 20 ప్రశ్నలు - 20 మార్కులు |
| శిశు వికాసం, బోధన శాస్త్రం | - 30 ప్రశ్నలు - 30 మార్కులు |
| లాంగ్వేజ్ - 2 (ఆంగ్లం) | - 15 ప్రశ్నలు - 15 మార్కులు |
| లాంగ్వేజ్ - 1 (అభ్యర్థి ఎంపిక చేసుకున్నది) | - 100 ప్రశ్నలు - 100 మార్కులు |
| గణితం, సైన్స్ లేదా సాంఘిక శాస్త్రం | - 15 ప్రశ్నలు - 15 మార్కులు |
| **మొత్తం** | **- 180 ప్రశ్నలు - 180 మార్కులు** |

**<u>జిల్లా వారీగా టీచర్ పోస్టుల ఖాళీలు</u>**

| జిల్లాలు | ఎస్ఎ | ఎల్పి | పిఇటి | ఎస్‌జిటి | మొత్తం |
|---|---|---|---|---|---|
| శ్రీకాకుళం | 220 | 103 | 21 | 375 | 719 |
| విజయనగరం | 104 | 33 | 07 | 218 | 362 |
| విశాఖపట్నం | 307 | 59 | 28 | 793 | 1187 |
| తూర్పు గోదావరి | 192 | 120 | 19 | 884 | 1215 |
| పశ్చిమ గోదావరి | 123 | 84 | 0 | 394 | 601 |
| కృష్ణా | 104 | 49 | 13 | 213 | 379 |
| గుంటూర్ | 159 | 43 | 23 | 682 | 907 |
| ప్రకాశం | 79 | 16 | 21 | 723 | 839 |
| నెల్లూరు | 57 | 42 | 10 | 307 | 416 |
| చిత్తూరు | 221 | 182 | 09 | 1194 | 1606 |
| వైఎస్ఆర్ కడప | 104 | 40 | 06 | 206 | 356 |
| అనంతపురం | 57 | 106 | 15 | 1108 | 1286 |
| కర్నూలు | 122 | 98 | 13 | 497 | 730 |

## విద్యా,ఉద్యోగ సమాచారం



**1914లోనే స్త్రీలకోసం ప్రత్యేక కళాశాల**
**ఈ కళాశాలలో 8మంది బ్రాహ్మణులు చేరిక!**

మదరాసులో స్త్రీలకొరకు ప్రత్యేకంగా కళాశాలను 1914వ సంవత్సరం జూలై నెల 14వ తేదీన స్థాపించారు. ఆంగ్లో ఇండియనులు, క్రైస్తవులు, హిందువులు కలసి మొత్తం **34** మంది విద్యార్థునులు మొదటి రోజుననే ప్రవేశించారు. ఈ 34లో **8 మంది బ్రాహ్మణ బాలికలు,** 3 మళయాళీలు, తక్కిన వారు క్రైస్తవులుగాని, ఆంగ్లో ఇండియనులుగాని యై యున్నారు. ఈ కళాశాలకు మిస్ హేయను యూరోపియను యువతి మొదటి ప్రిన్సిపాలు, మిస్ మేయర్సు అను ఆమెసహాయోపాధ్యాయిని.తర్కశాస్త్రమును బోధించుటకు ఒక పండితుడిని ఏర్పరిచినారు. దేశభాషలు నేర్పుటకు కూడా ఏర్పాట్లు చేయబడినవి.**(ఆంధ్రపత్రిక దినపత్రిలో 1914జూలై17వ తేదీన ప్రచురింపబడినది)**

**సేకరణ -కే.సి కల్కూరా,కర్నూలు.**

## జ్యోతిర్మార్గదర్శిని కూపన్

పేరు.................................................................
పుట్టిన తేది....................................
పుట్టిన సమయం...............................ఉదయం/రాత్రి
పుట్టిన స్థలం...................... (దగ్గరిపట్టణంపేరు)............
వృత్తి...............................
ఫోన్/సెల్ నెం.................................................
మీప్రశ్న(సమస్యక్లుప్తంగా,ఒక్కటివ్రాయాలి)..........................
.....................................................................
.....................................................................

<u>గమనిక:</u>
కూపన్ యజ్ఞోపవీతం
చిరునామాకు పంపండి. పంపిన వారి సంతకము

## ఒంగోలులో చాతుర్మాస దీక్ష చేసిన కుర్తాళం సిద్దేశరీ పీఠాధిపతులు

వార్తలు



పరమహంస పరివ్రాజికాచార్య, జగద్గురు శ్రీశ్రీశ్రీసిద్దేశ్వరానంద భారతీ స్వామి వారి చాతుర్మాస్య దీక్ష ఒంగోలు, లాయరుపేటోని శ్రీషిర్డీ సాయిబాబా మందిరంలో వైభవోపేతంగా జరిగినది. జులై 12న ప్రారంభించబడిన వారి దీక్ష సెప్టెంబరు 9న ముగిసినది. ఈ రెండు మాసములు లాయరుపేట శ్రీషిర్డీ సాయిబాబా మందిరం అధ్యక్షులు సి.బాలకృష్ణ రావు, కార్యదర్శి పి.గోపాలరావు, పాలకవర్గ సభ్యులు, మందిర సిబ్బంది ఎంతో కృషి చేయుటయే గాక వాసుదేవానంద భారతీస్వాఇమ, అమలాపురం, నారాయణానంద భారతీస్వామి, కాశీ, రాధానంద భారతీస్వామి, గుంటూరు, కమలానంద భారతీస్వామి, హైదరాబాద్, రమ్యయోగిని మాతాజీ, గుంటూరు, సుకన్య మాతాజీ, హైదరాబాద్, వారితో దీక్షలో పాలుపంచుకొన్నారు.పూర్ణ జ్ఞానానంద భారతీస్వామి, కుర్తాళం మరియు వారి సిబ్బందికి అన్ని సౌకర్యములు ఏర్పాటు చేసారు. ప్రతిరోజు పాదపూజలు, హోమములు, యజ్ఞములు, ఏర్పాటు చేయుచూ, సాయంకాలం, ఆధ్యాత్మిక ప్రసంగములు ఏర్పాటు చేసారు. వివిధ ప్రాంతముల నుండి ఎందరో సాహితి వేత్తలు, ఆధ్యాత్మిక ప్రచారకులు, విచ్చేసి అనేక విషయములను సభికులకు తెలియపరిచారు. శ్రీస్వామివారు భక్తులకు వేదములను గురించి ఉపనిషత్తులను గురించి, పురాణేతి హాసములలోని అనేక విషయములను తెలియపరిచిరి. శ్రీస్వామి వారి దీక్షాసమయములు ఆగష్టు 15, పీఠప్రతినిధి చీమలమర్తి వెంకట సుబ్బారావు, స్వామివారిని, వారితో దీక్షలో పాల్గొన్న ఇతరయుతులను తమ స్వగృహమునకు ఆహ్వానించి, వారి కుటుంబసభ్యులు పాదపూజ చేసుకొని భిక్షనొసంగిరి. శ్రీస్వామి వారి దీక్షా విరమణ సందర్భమున సెప్టెంబరు 9న సాయిబాబా మందిర కమిటీ వారు శ్రీస్వామివారిని, ఇతర యుతులను, వారి సిబ్బందిని ఘనంగా సత్కరించారు. శ్రీస్వామి వారి చాతుర్మాస్యదీక్ష సందర్భముగా వారి కార్యక్రమములను సంఘటితపరుస్తూ సిద్దేశ్వరీ పీఠప్రతినిధి చీమలమర్తి వెంకట సుబ్బారావు, ఎంతో కృషి చేసారు. వారి కృషిని కొని యాడుతూ సెప్టెంబరు 9న సాయిబాబా మందిర కమిటీ వారు చీమలమర్తి వెంకటసుబ్బారావు వారి ధర్మపత్ని రాజ్యలక్ష్మమ్మను శ్రీస్వామివారి సమక్షములో సన్మానించారు, సెప్టెంబరు 10 శ్రీస్వామివారు, భక్తులు భైరవకోన, నారాయణ స్వామిక్షేత్రం, కోవిలం పాడు పోరుమామిళ్ళ మండలం సిద్దేశ్వరక్షేత్రంలను స్థానిక ఆలయ అధికారులు పూజారులు ఆలయ మర్యాదలతో స్వాగతించగా శ్రీస్వామి వారు ఆలయ దేవతలను దర్శించారు. సాయంత్రం ఒంగోలు సాయిబాబా మందిరంనకు చేరారు. సెప్టెంబరు10 రాత్రి9గంటలకు సాయిబాబా మందిరకమిటీ సభ్యులు సిబ్బంది,భక్తులు,వీడ్కోలు ఇవ్వగాస్వామివారు, వారి బృందం గుంటూరు పయనమైరి.

## మీరూ శ్రీరామ సేవ చేయండి





**భక్త మహాశయులారా!**

నమస్కారములు. శ్రీరామమంత్రము ముక్తిని ప్రసాదించేది. కాబట్టే తారకమంత్రంగా చెప్పబడింది. శ్రీరామచంద్రుని కోసం అయోధ్యలో రామజన్మభూమిలో భవ్యమందిర నిర్మాణానికి ప్రయత్నం జరుగుతోంది. ఆ శ్రీరాముని ప్రతిష్ఠించుటకు వలయు యంత్రమును అనుష్ఠానము చేయించి సమర్పించు భాగ్యం మనకు లభించింది. వందలేండ్లుగా భఖ్తులకు లభింపని అదృష్టం మనకు లభిస్తోంది. ఆ రాముని కోసం ఎందరో ప్రాణాలర్పించారు. మరెందరో రక్తం ధారపోశారు. ఉడుత కూడా ఇసుక చల్లి సేవ చేసింది. మనకు ఆ రాముని యంత్రానికి జపం చేసి తపస్సు ధారపోసే అవకాశం కల్గింది. ఈ మహత్తర అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జన్మ చరితార్థం చేసుకొందాం.

**1.గురు ముఖత: రామమంత్రం పొందిన సద్బ్రాహ్మణులే ఇందులో పాల్గొనుటకర్హులు. 2.ఇపుడు మంత్రోపదేశం పొంది జన్మచరితార్థం చేసుకొనదలచినవారు కూడా సంప్రదించవచ్చును. 3.లక్ష జపం పూర్తికాగానే కాని, అంతకుముందే అయినా రామయంత్రము నందు సమర్పించుటకు సంప్రదించవచ్చును. 4.మీ ద్వారా మరికొందరు కూడా ఈ ధన్యసేవలో పాల్గొనునట్లు చూడగోరెదము.**

**5.అనుష్ఠాతగా మీ గోత్రనామములు, చిరునామా, దూరవాని సంఖ్యలను ముందుగా క్రింది చిరునామాకు తెలుపగోరెదరము.**

6.భోజనము చేయకముందే జపము చేయవలెను. ఈ మహత్తర రామకార్యంలో మీరు తప్పక భాగస్వాములు కావాలని కోరుచున్నాము. మీరు రామమంత్రోపదేశం పొంది ఉంటే ఇందలి సంకల్పంతో అనుస్ఠానం సాగించండి. లేకుంటే మీ పరిసరాలలో ఉన్న రామ మంత్రోపాసకులను ఈ కార్యంలోకి ప్రవేశ పెట్టండి. ఇప్పుడు ఉపదేశం తీసుకొని అనుష్ఠానం చేయగోరేవారు ఉంటే మాకు తెల్పండి. ఉపదేశం పొందే అవకాశం కల్గించగం. తప్పక ఈ రామ సేవలో కృషి చేసి ధన్యులు కండి. **ఆసక్తి కలవారు ఈ క్రింది చిరునామాలో సంప్రదించి వివరాలు తెలుసుకోండి.సంప్రదించవలసిన చిరునామ: అన్నదానం చిదంబర శాస్త్రి, శ్రీహనుమన్నిలయం, మునిపల్లె వారి వీధి, సంతబజారు, చీరాల – 523115,ప్రకాశంజిల్లా సెల్:9848666973.**

**ప్రకృతిలో బహుమతులు, శిక్షలు ఉండవు. కేవలం పర్యవసానాలు మాత్రమే ఉంటాయి.**

# చ్యవను మహర్షి-జాలరులు

మహాభారతములోని కథ




చిన్నారుల పేజి



**భృ**గుమహర్షి, పులోమాదేవిల పుత్రుడైన చ్యవనుడు దివ్య తేజోసంపన్నుడు ఆయుర్వేద ప్రవీణుడు. ఆ చ్యవనుడి అర్ధాంగి మహాపతివ్రత అయిన సుకన్యాదేవి. వారి సంతానము దదీచిమహర్షి ప్రమతి అప్రవానుడు. ఒకసారి గంగాయమున సంగమ జలాలలో మునిగి సమాధి పరుడై ఎంతో కాలం తీవ్ర తపస్సు చేశాడు చ్యవనుడు. తాపసులు కామక్రోధాదులను జయించినవారు. ఆ నీటిలో తిరిగే చేపలు హాయిగా ఆయన శరీరమంతా ఎక్కి తిరిగా ఏమనక వాటి చిలిపి చేష్టలకు సంతోషించేవాడు చ్యవనుడు. ఇలా 12 యేడ్లు గడిచాయి. ఒకేసారి విధివశాత్తు కొందరు జాలరులు ఆ ప్రాంతాలకు వచ్చి వలని వేయగా చేపతోబాటు చ్యవనుడుకూడా ఆ వలలో చిక్కినాడు. మహర్షి తపస్సు భంగమైనదని తమ తప్పు క్షమించమని ఆ మహర్షిని ప్రార్థించారు జాలరులు.

**"ఓ జాలరులారా! భయపడకండి. మీరే తప్పు చేయలేదు. మీ విధి నిర్వహణలో తెలియకుండా ఇలా జరిగినది. మీ కష్టం ఊరికే పోకూడదు. శ్రమించినందుకు తగిన ఫలితము మీకు రావాలి. అందుకని నన్ను కూడా అమ్మి ఆ సొమ్ము తీసుకోండి"** అని అన్నాడు. చ్యవనుడి ఉదార స్వభావానికి ఆశ్చర్యపడిన ఆ జాలరులు తమదే దోషమని తలంచి మహర్షి తపస్సు భంగపరచామని రాజైన నహుషుడి వద్దకు వెళ్ళి వాళ్ళంతట వాళ్ళు తమ తప్పు విన్నవించి తమను శిక్షించమని కోరారు.

జాలరుల నిజాయితీకి సంతోషించి ధర్మాత్ముడైన నహుషుడు మంత్రి పురోహితులతో సహా ఆ మహర్షి కడకేగి ఆయనకు పాదాభివందనం చేసి **"మహానుభావా! ఈ బెస్తలు తెలియక తప్పుచేశారు. దీనికి ప్రాయశ్చిత్తమేమిటో మీరే సెలవీయ్యండి"** అని అన్నాడు. దయామయుడైన చ్యవనుడు, **"రాజా! ఈ జాలరుల దోషమేమి లేదు. వారి కులవృత్తిని పాటించారు అంతే. వీరికి వారి కష్టమునకు తగిన వెల దక్కేటట్టు చూడు"** అని సత్యభాషణం చేశాడు. నహుషుడు తన మంత్రులతో ఆ జాలరులకి వెయ్యి వరహాలు ఇవ్వమని ఆదేశించాడు. కాని చ్యవనుడు అది తనకు సరైన వెలకాదన్నాడు. రాజు పదివేలు, లక్ష, చివరికి కోటి వరహాలిస్తానన్నా అది తనకు సరైన ధర కాదన్నాడు చ్యవనుడు. నహుషుడు **"అయితే అర్థరాజ్యమిస్తాను"** అని అన్నాడు. **"నీ మంత్రులతో సంప్రదించి చూడు"** అన్నాడు చ్యవనుడు. **"ఆలోచించడానికేమున్నది? నా రాజ్యసర్వస్వమూ ఇస్తాను"** అని అన్నాడు నహుషుడు చ్యవనుడు అయినా అది సరిపోదన్నాడు.


ఏమి చేయాలో తోచని నహుషుడికి ఇలా సలహా ఇచ్చాడు గవిజాతుడనే ఒక మహాముని **"గోవు త్రిలోక పూజ్యమైనది. సర్వదేవతా స్వరూపమైనది. సకల వేద శాస్త్రాలకు ఆశ్రయుడైన మహర్షికి వెల కట్టడం అసాధ్యం. అలాగే గోవుకు కూడా వెలకట్టలేము. అందుకని ఒక గోవునివ్వు"** అలాగే చేశాడు నహుషుడు. చ్యవనుడు సంతోషించాడు. తగిన వెల ఇచ్చావని అన్నాడు.

ఆ జాలరులు కూడా సామాన్యులా? ఇలా అనుకున్నారు, **"ధనధాన్యాదులు ఎప్పుడైనా సంపాదించవచ్చు. కానీ ఒక మంచి పని చేసే అవకాశము మళ్ళీ మళ్ళీ రాదు. దీపముండగానే ఇల్లు చక్కబెట్టుకోవాలి"**. ఇలా అనుకుని మహర్షి కడకేగి, **"అయ్యా! బ్రహ్మ తుల్యమైన ఈ గోమాతను మీరే స్వీకరించి మమ్ము అనుగ్రహించండి"** అని అన్నారు. వాళ్ళ మంచితనానికి సంతోషించిన చ్యవనుడు ఈ చేపలకీ మీకూ సద్గతులు కలుగుతాయి అని ఆశీర్వదించాడు. ఆ తరువాత నహుషుడి ధర్మబుద్ధికి మెచ్చి చ్యవనుడు గవిజాతుడు తమని వరంకోరుకోమన్నారు. వినయముతో నహుషుడు, **"స్వామీ! మీరు తృప్తి పొందితే అదే చాలు. నాకింకేది అక్కరలేదు"** అన్నాడు. అతని వినయవిధేయతలకు ఆనందించి ఇంద్రపదవిని అనుగ్రహించి అంతర్ధానమయ్యారు ఆ మహర్షులు.

**పిల్లలూ ఈ కథలో నీతిని మరొక్కమారు చూద్దాం:**

తన తీవ్ర తపస్సు భంగమైనా కొంచము కూడా కోపించకుండా చ్యవనుడు తమ కర్తవ్యాన్ని నిర్వహిస్తున్న ఆ జాలరులను మన్నించాడు. జాలరుల నిజాయితీ మనకు కనువిప్పు కావాలి. చేసిన తప్పుకు శిక్షను అనుభవించడానికి తమకు తాముగా వెళ్ళారు జాలరులు. సత్కర్మలు చేసే అవకాశం అరుదుగా వస్తుందని, వచ్చినప్పుడు సంకోచించకుండా వాటిని చేయాలని మనకు చూపించారు జాలరులు. గోమాత యొక్క ప్రాధాన్యము ఈ కథలో మనకు తెలిసినది. సాక్షాత్తు బ్రహ్మదేవునితో సమానమైనది గోవు అని చెప్పాడు గవిజాత మహర్షి. ధర్మపాలనకై తన సర్వస్వమునూ త్యాగం చేయటానికి సిద్ధపడ్డ నహుషుడు మనకు ఆదర్శము కావాలి.





నెల్లూరులో జరిగిన ఒక సన్మాన కార్యక్రమ ఫోటోలు

విలువలు గల వ్యక్తులతో పెరిగితే మన విలువ పెరుగుతుంది.



# అక్టోబరు నెల రాశి ఫలాలు


## పంచాంగకర్త :

**శ్రీ కప్పగంతుల సుబ్బరామ సోమయాజులు సిద్ధాంతి,**

సెల్ : **9848520336.**


**మేషం :**



**అ**ష్టమంలో పాప గ్రహ సంచారం అధికం అవ్వడమే కారణం. శుక్రుడు ఈ నెల అంతా అనుకూలంగా సంచరించిన దృష్ట్యా మీరు కుటుంబ విషయాలలో వాగ్ధోరణి నియంత్రించాలి. ఉద్యోగ వ్యాపార విషయాలలో కూడా మీకు సానుకూలము తక్కువగానే ఉంటుంది. ప్రతి పనీ ఒత్తిడిగా సాగుతుంది. తరచుగా అన్ని విషయములలోను అవమానములు అధికం అవుతాయి. ఋణ విషయాలలో కూడా జాగ్రత్తలు తీసుకోండి. ఓర్పు, మితభాషణ, ఈ నెల చాలా అవసరం శనికి, శాంతి చేయించుకోండి.

**వృషభం:**



**కొ**న్ని వ్యవహారములలో సానుకూలం బాగా ఉంటుంది. కుజ సంచారం సరిగాలేని కారణంగా ఆరోగ్య విషయాలమీద బహు జాగ్రత్తలు తీసుకోవాలి. వాహనాల విషయంగా చికాకులు వచ్చేందుకు సూచనలు ఎక్కువగా ఉంటాయి. 18 వరకు చాలా వరకు తెలివిగా సమస్యలను సరిచేస్తారు. ఉద్యోగ వ్యాపార విషయముల యందు శ్రమ ఎక్కువ అయి మంచి ఫలితాలు అందుతాయి.ఆర్థిక విషయాల యందు వచ్చే ఆదాయమునకు జరిగే ఖర్చులకు పొంతన ఉండదు. ఓర్పు నేర్పు ప్రదర్శించే వారికి ఈ నెల అంతా సమస్యలు దాటవేయవచ్చు. చిన్న చిన్న చికాకులు తప్పవు. శివారాధన చేయండి.

**మిథునం:**



**చా**లా మంచి కాలము. 18వ తేదీ వరకు సానుకూలము ఎక్కువ. 16వ తేదీ తరువాత చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశము ఉంటుంది. ప్రతి విషయంలో మీకు తోటి వారు యిచ్చే ప్రోత్సాహము మరియు సహకారం అద్భుతముగా ఉంటాయి. ఎటువంటి సమస్యలు లేకుండా జీవనం బాగా సాగిస్తూ ముందుకు వెడతారు. వుద్యోగ వ్యాపార విషయంలో అధికారులద్వారా 18వ తేదీ తరువాత కొంచెం చికాకులు కలిగినా అన్నింటినీ తెలివిగా సరిచేసుకుంటూ ముందుకు వెళతారు. ఆర్థిక విషయంలో ఈ నెల ద్వితీయ భాగంలో చిన్న చిన్న చికాకులు వచ్చినా పెద్దగా ప్రమాదం కాదు. లక్ష్మీపూజ చేయండి.

**కర్కాటకం:**



**అ**నుకూల ఫలితాలు క్రమేణా పెరుగుతాయి. ఈ మాసం ద్వితీయ భాగం బహుఅనుకూలము. మాసారంభంలో రవి రాహువులు 18వ తేదీ నుండి కుజ శుక్రులు బాగా అనుకూలించడం దృష్ట్యా ఈ నెల మీకు చాలా మంచి ఫలితాలు అందుతాయి. మీ యొక్క ఆలోచనలు చాలా పాజిటీవ్‌గా వుంటాయి. మీకు భవిష్యత్ మీద ఆశ చిగురిస్తుంది. గతం నుండి వుండిపోయిన సమస్యలకు పరిష్కారాలు వెదకడంలో కృతకృత్యులు అవుతారు. శుభ కార్య పుణ్యకార్యములు మీద మంచి దృష్టి కలవారయి చక్కటి జీవనం సాగిస్తారు. తెలివి స్నేహ భావంతో కార్యలాభం అన్నింటిలోను అందుకుంటారు. గణపతి ఆరాధన మంచిది.

**సింహం :**



**క్ర**మంగా సానుకూలం పెరిగే కాలము. అయితే రోజువారీ కార్యక్రమాలలో మాత్రం అకాలం చోటు చేసుకుటుంది. గురువు వ్యయంలో ఉన్నారు కదా ధనవ్యయం అధికం అవుతుంది. ఓర్పు సహనం కోల్పోయిన విషయాలలో ఒత్తిడి పెరిగే అవకాశం అధికమే. ప్రతి పనీ ఒకటికి రెండుసార్లు చేయవలసి ఉంటుంది. తద్వారా కొంత చికాకు తప్పదు. ఆదాయం, వ్యయం ఋణ అంశాలలో కొంచెం జాగ్రత్తలు పాటించాలి. మీరు దూర ప్రాంత ప్రయాణములు విరమించండి. పిల్లలకు సంబంధించిన అంశాలు కొంచెం అసంతృప్తిగా పూర్తి అవుతాయి. గురువులను తరచుగా దర్శించుకుంటారు ఆర్థిక హామీలు యివ్వవద్దు. దత్తకవచం పారాయణ చేయండి.

మిగతా ప్రక్క పేజీలో . . .

**కన్య :**



కొన్ని సందర్భాలు తెలివి ధైర్యం కలసి ఉంటాయి. కొన్ని సందర్భాలలో అసంతృప్తి భయము బాగా వెంబడిస్తాయి. గురు శుక్ర సంచారం బాగుంది కదా! తెలివితో అన్ని పనులు జయిస్తారు. అంతేకాదు బంధుమిత్రులతో స్నేహ పూర్వక వాతావరణం పెంచుకుంటారు. మీరు మానసిక అసంతృప్తితో వున్ననూ మొత్తం మీద వ్యవహార లాభములు అధికమే. కుటుంబ విషయాలు బహు శ్రద్ధగా చక్కబెడతారు. వృత్తి విషయంలో చికాకు అనే అంశం కూడా సానుకూలం చేస్తారు. చాలా చిత్ర విచిత్రంగా ఆర్థిక, ఋణ ఆరోగ్య విషయాలు నడుచును. రోజూ ఆంజనేయస్వామికి 11 ప్రదక్షిణాలు చేయండి.

**తుల :**



బహు జాగ్రత్తగా ఉండవలసిన కాలము. అన్ని కార్యములలో ఓర్పు చాలా అవసరం. ఓర్పు తగ్గితే నష్టం తప్పదు. ఓర్పుతో సమస్యలు దాటగలుగుతారు. కొన్ని పనులు వేగంగా అవుతాయి. కొన్ని పనులు మందకొడిగా అవుతాయి. దూరప్రాంత ప్రయాణములు చేయవద్దని సూచన. శుభకార్యప్రయత్నాలు చాలా చక్కగా అవుతాయి. మీ వాగ్ధోరణి తరచుగా కలహప్రదంగా ఉంటుంది. అంతేకాకుండా అప్పుడప్పుడు స్నేహితులతో స్పర్థలు తప్పవు. శుక్ర రాహు సంచారం సరిలేని కారణంగా కుటుంబ ఆర్థిక విషయాలయందు మాసారంభం యిబ్బందికరంగా ఉండి క్రమేణా చివర్లో మంచి మార్పులు వస్తాయి. దుర్గా పూజచేయండి.

**వృశ్చికం:**



16వ తేదీ వరకు చాలా చక్కగా అనుకూల ఫలితాలు ఉంటాయి. 16వ తేదీ తరువాత క్రమేణా చికాకులు పెరుగుతాయి. దీర్ఘకాలిక సమస్యలు ఏమయినా ఉంటే త్వరగా పూర్తి చేసుకోండి. మీ యొక్క ప్రతిపనీ ముఖ్యులతో చర్చించి నిర్ణయాలు తీసుకోవడం మంచిది. దూకుడు నిర్ణయాలు ఈ నెల బహు ప్రమాదమని గ్రహించండి. షేర్ కన్సల్టేషన్ వంటివి ఈ నెల 16వ తేదీ తరువాత అనుకూలము కాదు. విద్యార్థులకు శ్రమ ఎక్కువ. టార్గెట్‌తో కూడి ఉద్యోగులు వ్యాపారులు నెలాఖరులో చికాకులు పొందుతారు. 18 నుండి ఆర్థిక కుటుంబ అంశాలు సరిగా ఉండవు. సుబ్రహ్మణ్యపూజ చేయండి.

**ధనుస్సు :**



రవి శుక్ర రాహుసంచారం బాగుండి, కుజ సంచారం బాగలేదు. రోజూ సుబ్రహ్మణ్య ఆరాధన మరియు కుజ శాంతి చేయించుకోండి. రాబోవు ఏలినాటి శని దృష్ట్యా ఈ నెల అన్నీ రకములయిన వ్యవహారముల యందు ఎక్కువ శ్రమ చేసి పనులు పూర్తి చేసుకునే ఏర్పాటు చేసుకోండి. విచిత్రమయిన కాలం అందరు స్నేహంగా ఉం టారు. అయితే మీరు కలహభావనతో ఉంటా రు. మీ యొక్క రోజూవారి పనులు వేగంగానే అవుతాయి. ఈ నెల దేశాంతరవాసము మరియు నేత్రబాధలు ఉంటాయి. పెద్ద సమస్యలు ఏమీ ఉండవు. అంతేకాక ఆర్థిక అంశాలు అనుకూలము. ఆరోగ్య జాగ్రత్త.

**మకరం :**



మంచికాలము, మంచి స్నేహములు కలుగుతాయి. స్నేహితులతో కలసి భవిష్యత్ విషయముల మీద మంచి ఆలోచనలు చేస్తారు. అంతా శుభంగా ఉండడంతో మంచి కాలక్షేపం చేస్తారు. ఉద్యోగంలో 18వ తేదీ నుండి కొంచెం ఒత్తిడి పెరుగుతుంది. అందరితో చాలా స్నేహంగా ఉండి ఎన్నో విజయాలు అందుకుంటారు. స్థాన చలనం అనుకోకుండా అవకాశం వస్తుంది. అధిక గ్రహచారం అభివృద్ధిగా ఉన్న కారణంగా ఆర్థిక, ఆరోగ్య విషయాలలో పెద్దగా యిబ్బందులు ఉండవు. యిక నెలాఖరులో కుజశాంతి చేయిస్తే బాగుంటుంది. మరొక ముఖ్య విషయం కుటుంబం, వ్యాపారం విషయాలు కూడా అనుకూలమే.

**కుంభం :**



మానసిక ఒత్తిడి అధికంగా ఉంటుంది. చిన్న చిన్న విచిత్రమయిన సందర్భాలు ఎదురవుతాయి. ముఖ్యమయిన వ్యవహారములుమూడవ వారమునకు మార్పు చేసుకోవడం మంచిది. అన్ని విషయాల యందు గోప్యం చాలా అవసరం. సోమరితనం ప్రదర్శించిన ప్రతి అంశములోనూ అపఖ్యాతి రాగలదు. ఈ నెల అంతా భోజనం అసౌకర్యంగా ఉంటుంది. 16వ తేదీ తరువాత కుజ, రవి, శుక్ర సంచారములలో సానుకూలము బాగా పెరుగుతున్న కారణంగా మీకు మంచి ఫలితాలు యింకా పెరుగుతాయి. కుటుంబ సభ్యులతో కలసి చేయు శుభ పుణ్య కార్యముల విషయంగా జాగ్రత్త అవసరము.

**మీనం :**



బహు జాగ్రత్తలు పాటింపవలసిన కాలము. యితరుల వ్యవహారములయందు మీరు కలుగచేసుకొనుట, యితరులకు మీ వ్యవహారములలో తలదూర్చే అవకాశం యిచ్చుట శ్రేయస్కరం కాదు. అన్నవస్త్రాలు కూడా సకాలంలో అంచనా స్థితిగా కాలక్షేపం చేయవలసిన స్థితి. శరీరం పుష్టిని కోల్పోయే అవకాశం ఉన్నది. ద్వితీయార్థం మంచి మార్పులతో కూడిన కాలమే. వాక్‌ను బాగా నియంత్రించుకోవాలి. ఉద్యోగ వ్యాపార విషయాల యందు అధిక ఒత్తిడి ఉండి క్రమేణా సరిచేసుకుంటారు. నష్టాలు రాకుండా జాగ్రత్త పడాలి.

చందన పరిమళం కంటే సద్గుణాల పరిమళం మిన్న.

# యజ్ఞోపవీతం వివాహబంధం

## వరులు:

**1.**ఆ.ని,కాశ్యపస,విస్సా సాయి కాశ్యప,పు.తే:5-1-1978,ఉద॥4.40, నక్షత్రం: విశాఖ-1వ పాదం,బి.ఏ.,విశాఖలోని కుర్తాళంపీఠాధిపతి యాజమాన్యంలోని శ్రీలలితాపీఠంలో **పూజారి,** నెల్లూరులో స్వంత ఇల్లు,కా.వి: చదువుతో నిమిత్తం లేదు,శాఖాభేదం లేదు,**కాంటాక్టు:** విస్సా రామచంద్రరావు,రిటైర్డ్ ఎంప్లాయ్ మెంట్ఆఫీసర్,శ్రీలలితా పీఠం పర్యవేక్షకులు, శ్రీలలితా పీఠం,లలితానగర్,విశాఖ పట్టణం - 530010,సెల్:9440756483.**(3-3)**

**2.**ఆ.ని., కౌండిన్యస, ధూళిపాళ్ళ శ్రీనివాసరావు, పుతే:1-4-1976. ఎత్తు:5.7, రంగు:ఎరుపు, నక్షత్రం:చిత్తా-4వ పాదం, విద్య:.బి.ఏ., ఉద్యోగం:అటెంటర్, సబ్‌రిజిస్ట్రార్ ఆఫీస్. **జీతం:నెలకు 19వేలు, చూపుతక్కువ,** (పోలియో మందు రీయాక్షన్ వలన), సొంతఇల్లు,**కావి:శాఖబేధం లేదు, సామాన్య అక్షర జ్ఞానం, అరోగ్యంగా ఉండి, ఇంటిపనులు చేయడం వయస్సు 25 నుండి 32 సంవత్సరముల** వరకు, **కాంటాక్టు:**తండ్రి డి.శేషగిరిరావు, రిటైర్డు టీచర్, సాయినగర్ బిఎస్ఎన్ఎల్ టెలిఫోన్ ఎక్స్చేంజి ఆఫీస్ ఎదురుగా, పొదిలి,ప్రకాశంజిల్లా. సెల్:08499-244003. సెల్:99490727.

**3.**ఆ.ని., కాశ్యపస,దాలిపర్తి హనుమంతరావు, పుతే:20-7-1976, నక్షత్రం:భరణి, ఎత్తు:5.6, రంగు:ఎరుపు, విద్య:ఎం.ఎస్సీ, బిఇడి, ఉద్యోగం: ఇంగ్లీష్ మీడియం స్కూల్ టీచర్, పల్లవి స్కూల్, పెడన జీతం:నెలకు 10వేలు, **కాంటాక్టు:** దాలిపర్తి హనుమంతరావు, కేరాఫ్: డిఎన్ బాబురావ్, బిపిఎం, వేమవరం, వయా కొతవరం, సెల్:9494052366.



**4.**వైదిక, కాశ్యపస, ఆలూరు లక్ష్మీనరసింహ, పుతే:22-7-1976, నక్షత్రం: ఉత్తరాషాఢ ఎత్తు:5.5, రంగు:చామనఛాయ, విద్య:10వ తరగతి, ఉద్యోగం: అర్చక, పురోహితం, జీతం:నెలకు 10వలేదు, **కావి:గృహిణి, కాంటాక్టు** కోడివాక గ్రామం, తిరుమూరు పోస్టు, వాకాడు మండలం, నెల్లూరు జిల్లా, సెల్:9052492146.

**5.**వై.తె., భారద్వాజస, స్వయంపాకుల శివరామకృష్ణప్రసాద్, పుతే:15-9-1987, నక్షత్రం:మృగశిర 1వ పాదం, ఎత్తు:5.9, రంగు: చామనచాయ, విద్య:యజుర్వేదం (పుష్పగిరి పీఠం, హైదరాబాద్), ఉద్యోగం:, ధర్తీ డ్రెడ్జింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కంపెనీలో ప్రధాన పురోహితుడు, జీతం:నెలకు 35వేలు, **కావి:** 10వ తరగతి/ఇంటర్/డిగ్రీ, వైదికులు, సంప్రదాయ కుటుంబం,**కాంటాక్టు:**స్వయంపాకుల లక్ష్మీనరసమ్మ, కంభంపాడు, మాచర్ల మండలం, గుంటూరు జిల్లా, సెల్:9848167302, 9581378069.(6-1)

**6.**వై.తె., కౌశికస, సాగి వంశీకృష్ణ, పుతే:10-5-1985, నక్షత్రం:పూర్వాభాద్ర 1వ పాదం, ఎత్తు:5.10, రంగు:తెలుపు, విద్య:బి.టెక్, ఉద్యోగం: హెచ్.పి.కంపెనీలో టీమ్‌లీడర్, జీతం:నెలకు 50వేలు, **కావి:**బి,టెక్/ఎం.టెక్/ఎంసిఏ/ఎంబిఏ, వైతె, ఎత్తు 5.5 పైన, సంప్రదాయ కుటుంబం, **కాంటాక్టు:**సాగి వెంకటనరసమ్మ, పవర్‌హౌస్ దగ్గర, మాచర్ల, గుంటూరు జిల్లా, సెల్:8897118258, 9581378069(6-1).

**7.**ప్ర.శా.ని., కాస్యపస, అలమలకల నాగవెంకట రామసాయికుమార్, తండ్రి: కీ.శే॥అలమలకల రాధాకృష్ణమూర్తి పుతే:4-5-1981, సాయంత్రం 5.24, నక్షత్రం:భరణి 4వ పాదం, రంగు:చామనఛాయ, ఎత్తు:6.2, విద్యా:బి.కాం., ఉద్యోగం:సెక్యూరిటీ (ప్రైవేట్), జీతం:నెలకు 10 వేలు+బ్యాంక్ డిపాజిట్లు+ 2 సొంతఇళ్ళు, **కావి:** ఇంటర్ లేదా డిగ్రీ, చదివి ఉండాలి, 23-28 వరకు వయస్సు కలిగివారు కావలెను, వంట,వార్పు తెలిసి ఉండాలి, **కాంటాక్టు:** ఎస్.నాగేశ్వరరావు, 11-26-2,రామిరెడ్డిపేట, నర్సరావుపేట, గుంటూరు జిల్లా, సెల్:9989960869 (బావ),9618688689 (అక్క), 9989550815 (చిన్నక్కయ్య).

**8.**ప్ర.శా.ని., శాండిల్యస, మాదిరాజు శ్రీనివాసు, పుతే:17-4-1974, నక్షత్రం:ఉత్తరాభాద్ర 4వ పాదం, ఎత్తు:5.6, రంగు:ఎరుపు, విద్య:బి.కాం (పూర్తి కాలేదు), ఉద్యోగం:ప్రైవేట్ ఉద్యోగం, జీతం:నెలకు 10వేలు, స్థిరాస్తులు కలవు, **కావి:**సర్దుకుపోయే తత్వం, వంటా వార్పు, **కాంటాక్టు:**చెరుకూరి అనంతలక్ష్మీ, సూర్యాపేట, కాకినాడ, సెల్:8686377650.



**9.**వై.తె., భారద్వాజస, స్వయంపాకుల కృష్ణకిషోర్, పుతే:2-4-1977, నక్షత్రం:పుబ 4వ పాదం, ఎత్తు:5.9, రంగు:ఎరుపు, విద్య:ఎం.కాం,, ఎంబిఏ, ఉద్యోగం:జెన్‌పాక్, జీతం:నెలకు 45వేలు, **కావి:**డిగ్రీ, బ్రాహ్మణులు, **కాంటాక్టు:**ప్లాట్‌నెం.202, నీరి హైట్స్,కె.వి.బ్యాంకు ఎదురుగా,సాయినగర్,డా॥ఏ.యస్‌రావు నగర్,ఇ.సి.ఐ. యల్,హైదరాబాద్, సెల్:9703244841.

## వధువు:



**1.**వై.క., కపిశ, విరపు సత్యజ్యోతి, పుతే: 5-12-1989, సమయం: సాయంత్రం 6.50, నక్షత్రం: శతభి షం 3వ పాదం, ఎత్తు:5.2 విద్య: బి.టెక్ (ఇసిఇ), **కావి:**సాఫ్ట్‌వేర్/ ప్రభుత్వ ఉద్యోగి, **కాంటాక్టు:**వి.సత్యనారాయణ, ఎన్‌జిఒస్ కాలని, 3వ లైన్, పామూరు, సెల్:89850 56459, 9490688357.(3-2)

**2.**ఆ.ని.,**(డైవర్సీ)** ఆత్రేయస, వాకిచర్ల కాంతి సుధ, పుతే:8-12-1980, ఎత్తు: 5.0,రంగు: తెలుపు, విద్య: డిప్లొమో ఇన్ ఎలక్ట్రానిక్స్,బిఎ, ఉద్యోగం: ఇన్సూరెన్స్ కంపెనీ, హైదరాబాద్, జీతం:నెలకు 10 వేలు, **కావి:** నియోగి, మంచి కుటుంబం, సాఫ్ట్‌వేర్ ఉద్యోగం లేదా మంచి స్థిరమైన ఉద్యోగం, నెలకు 40 వేలు పైబడిన జీతం కలిగిన ఉద్యోగం, **కాంటాక్టు:** వాకిచర్ల వెంకటసుబ్బయ్య, బియస్‌సి, బిఎల్, అడ్వకేట్, హౌస్‌నెం.3-6-91,పాత బద్వేలురోడ్డు, గిద్దలూరు - 533357 ప్రకాశంజిల్లా, ఫోన్: 08405-242278,సెల్:998937 2426. (5-5)


**3.**ద్రావిడ తుమ్మగుంట, శ్రీవత్సస, మాచవోలు లక్ష్మీభవాని, పుతే:27-10-1987, నక్షత్రం:మూల 4వ పాదం, ఎత్తు:5.00, రంగు:చామనఛాయ, విద్య:ఎం.ఎస్సీ (ఆర్గానిక్ ఎలక్ట్రానిక్స్), ఉద్యోగం: ల్యాబ్ అనలిస్టు, జీతం:నెలకు 13వేలు, **కావి:**ఎత్తు 5.6 పైన ఉండాలి, పర్మినెంట్ జాబ్, పి.జి., క్వాలిఫికేషన్, టీచర్, బ్యాంక్, రైల్వే, **కాంటాక్టు:**తండ్రి ఎం. రవిప్రసాద్, క్వార్టర్ నెం.553, పిహెచ్‌సి-2, ఎస్‌డి ఎస్‌సి షార్, శ్రీహరికోట, నెల్లూరుజిల్లా, ఫోన్: 08623 -245693, సెల్:9492691035.


**యజ్ఞోపవీతం వారి వివాహబంధం-2**
(509మంది వధువుల జాబిత) విడుదలయ్యింది.
**వెల రూ.150/-**
**ఇతర రాష్ట్రావారు మరియు గ్రామీణప్రాంతాలవారు(కొరియర్ సర్వీసులేనివారు) రూ.180/-పంపవలెను.**

Internett editon www.yagnopaveetham.comలో ప్రకటనలు ఇవ్వబడును. ఏ4 సైజులో 12సంచికలకు కలర్‌లో రూ.6000/- ఈ అవకాశం వినియోగించుకోగలరు. వివరాలకు: 9966250595,9440458966ను సంప్రదించండి.

**ఇంటర్‌నెట్‌లో "యజ్ఞోపవీతం**


**యజ్ఞోపవీతం లేని గృహం బ్రాహ్మణ గృహమే కాదు.**



# బ్రాహ్మణ వివాహ ఉచిత సమాచార కేంద్రం

**301, సంజీవ్ హోమ్స్, రామకృష్ణా నగర్, బి.వి.నగర్, నెల్లూరు, ఆర్గనైజర్: ఎం.కె.ప్రసాద్, సెల్:998502517**

## వధువులు:

**1.**పి.డి.గౌతమస, బండిపల్లి వెంకట కమల, పుతే:15-1-1983, సమ యం:సాయంత్రం 5.10, నక్షత్రం:శ్రవణం 2వ పాదం, రంగు: చామనఛాయ, ఎత్తు:5.0, విద్య:ఎం.ఎస్సీ (కాంప్యూటర్&ఐటి), ఉద్యో గం:సాఫ్ట్‌వేర్ స్క్రిప్ట్ రైటర్, లివర్ పూల్, లండన్, కావి: అబ్బాయి లండన్ వాస్తవ్యుడై ఉండాలి, శాఖా బేధం లేదు, **కాంటాక్టు:**కె.కుసుమ, 12-2- 709/76, నవోదయా కాలని, మహదీపట్నం, హైదరాబాద్, ఫోన్: 040-23512964,సెల్:9849571876,898500 7525.

**2.**వై.తె., భారద్వాజస, కాకిరేని అపర్ణ, పుతే:25-8-1993, గుంటూరు, నక్షత్రం:అనూరాధ 4వ పాదం, రంగు:తెలుపు, ఎత్తు:5.2, విద్య: బి.ఎస్సీ (కంప్యూటర్స్), ఎంబిఎ మొదటి సంవత్సరం చదువుతున్నారు, కావి: అబ్బాయి వయసు 24-26, బిటెక్/ఏదైనా పీజి/పిఎస్‌యు/బ్యాంక్ ఎంప్లాయి, ఎత్తు 5.8 పైన ఉండాలి, శాఖ బేధం కలదు, **కాంటాక్టు:**కె.రాంబాబు, డోర్‌నెం. 5-84-6/బి, 2లైన్, పండరీపురం, గుంటూర్, సెల్:9346911 985.ఫోన్:0863-2211985.

**3.**ఆ.ని., కౌండిన్యస, సిరిపురపు హిమజా దేవి, పుతే:15-3-1993, సమయం:ఉదయం 9.35, నక్షత్రం:మూల 1వ పాదం, ఎత్తు:5.5, విద్య:బి.టెక్(సిఎస్‌సి) ఫైనల్ ఇయర్, కావి:మంచి కుటుంబం, గవర్నమెంట్ ఉద్యోగం/సాఫ్ట్‌వేర్/డాక్టర్, శాఖాబేధం లేదు, **కాంటాక్టు:**ఎస్.మారుతీ శర్మ, ఫ్లాట్‌నెం.ఎస్2, శాంతి హోమ్స్, విశ్వభారతీ టెక్నో స్కూల్, పిచ్చిరెడ్డి తోపు, నాయుడుపేట, నెల్లూరు, సెల్:09010 775556, 08985955890.

**4.**ఆ.ని., భారద్వాజస, సింగంపల్లి వెంకట దుర్గా కల్పన, పుతే: 10- 8-1992, సమయం ఉదయం 10.30, మాచర్ల, నక్షత్రం: పూర్వా షాఢ 2వ పాదం, రంగు:ఎరుపు, ఎత్తు:5.4, విద్య:బి,టెక్ (సిఎస్‌సి), ఉద్యోగం:సాఫ్ట్‌వేర్, టెస్కో, బెంగళూరు, **కాంటాక్టు:** ఎస్.ఎ. వెంకటేశ్వరరావు, డోర్‌నెం.12-6-5, ప్రకాష్‌నగర్, సాయిబాబా గుడి దగ్గర, నర్సరావుపేట, గుంటూర్ జిల్లా, సెల్:99 49515711.

**5.**ఆ.ని,, శ్రీవత్సస, దామరాజు సాయి పద్మశ్రీ, పుతే:1-11-1992, సమయం: మధ్యాహ్నం 12.00, నక్షత్రం:ఉత్తరాషాఢ, ఎత్తు:5.4, విద్య:బి.టెక్ (సివిల్), ఎం,టెక్ చదువుతున్నారు, ఉ ద్యోగం:అసిస్టెంట్ ప్రొఫెసర్, జీతం:నెలకు 20వేలు, **కాంటాక్టు:** డి.ఎం.శ్రీనివాసరావు, బి-836, ఆల్విన్ కాలని, 1వ ఫేస్, కూకట్‌పల్లి, హైదరాబాద్, సెల్:9948578764, 970030 2701.

**6.**వై.వె., కౌండిన్యస, చల్లా నీరజ, పుతే:23-7-1989, సమ యం: తెల్లవారుజామున 5.09, గుంటూర్, నక్షత్రం:పూర్వాభాద్ర 4వ పాదం, ఎత్తు:4.10, విద్య:ఎం.బి.ఎ., మీడియం కలర్, కావి:పిజి/సాఫ్ట్ వేర్ ఇంజనీర్, **కాంటాక్టు:**సిహెచ్.రామకృష్ణప్రసాద్, ఎఇఒ, ఎండోవ్ మెంట్ డిపార్ట్‌మెంట్, పెనుగంచిప్రోలు, కృష్ణాజిల్లా, ఫోన్: 08678- 283838, 9295559573,9989386767.

**7.**ఆ.ని., కౌశికస, రాచపూడి మనోజ్ఞ, పుతే:11-8-1991, సమ యం: సాయంత్రం 4.40, బాపట్ల, నక్షత్రం:మఖ 4వ పాదం, ఎత్తు:5.4, విద్య:బి.టెక్(ఇసిఇ),కావి:సాఫ్ట్‌వేర్, **కాంటాక్టు:**ఆర్. ఎం.వి.రమణమూర్తి, ఎఇ(ఇరిగేషన్), 7-24/8-1, శ్రీహరి కొలువు నగర్, రంగనాథం వీధి, తిరుచానూర్, తిరుపతి, సెల్:9493816 530, 949 1139811, 9701376096.

**8.**ఆ.ని., గౌతమస, పొన్నాడ లక్ష్మీప్రసన్న దీప్తి, పుతే:23-9-1992, సమయం:ఉదయం 9.05, గుంటూర్, నక్షత్రం:ఆశ్లేష. ఎత్తు:5.4. విద్య:బి,టెక్(సివిల్), ఉద్యోగం:గవర్నమెంట్ ఆఫీస్, గుంటూర్, కావి:ఆ.ని., గుంటూర్/ప్రకాశం/కృష్ణా జిల్లాల అబ్బాయి,**కాంటాక్టు:**పి. సాంబ శివరావు, 16-5-189/4, 3/5 బాలాజీ నగర్, గుంటూర్, సెల్:9948234510, 9948236291.

**9.**ఆ.ని., కాశ్యపస, కొప్పోలు పార్వతి రమ్య, పుతే:3-4-1992, సమయం:ఉదయం 8.31, ఒంగోలు, నక్షత్రం:రేవతి 1వ పాదం, ఎత్తు:5.2, విద్య:ఎం.ఎస్సీ(కంప్యూటర్స్) 2వ సంవత్సరం, **కాంటాక్టు:** కె.వి.ఎస్.ఎస్.ఆర్.ప్రసాద్, శ్రీకష్ణ ఫోటో స్టూడియో, కొవ్వూరు, సెల్:9949 417340.

**10.** ఆ.ని., కాశ్యపస, శ్రీరామగిరి లక్ష్మీగాయత్రి, పుతే:30-7-1988, సమయం: తెల్లవారుజామున 1.12, కందుకూరు, ఎత్తు:5.4, విద్య:బి.ఎస్సీ (ఎంపిసి) & ఎంసిఎ, కావి:పిజి/బి.టెక్/సాఫ్ట్‌వేర్, **కాంటాక్టు:** ఎస్.విశ్వనాధ శర్మ, తండ్రి కీ.శే॥ సుబ్బారాయుడు, సింహాద్రి నగర్, కందుకూరు (సౌత్), కందుకూర్, ప్రకాశం జిల్లా, ఫోన్: 08598-224471, సెల్:944094 2059.

**11.**ఆ.ని., భారద్వాజస, కామరాజుగడ్డ యామిని మీనాక్షి, పుతే:24-3- 1992, సమయం: మధ్యాహ్నం 1.34, నెల్లూరు, నక్షత్రం:జ్యేష్ట 1వ పాదం, ఎత్తు:5.4, విద్య:బి.టెక్(ఐటి), కావి:నియోగి అబ్బాయి, బిటెక్/ఎంటెక్/ఎంబిబిఎస్, సంప్రదాయ కుటుంబం, **కాంటాక్టు:** కె.రామచంద్రరావు, డిప్యూటి జిఎం, లాంకో ఇండస్ట్రీస్, తండ్రి సుబ్బా రావు, డబ్ల్యూ6/400, పప్పుల వీధి, నెల్లూరు, ఫోన్:08578 -286077. సెల్:99590 229 41, 9908268819.

**12.**వై.తె., వాధూలస, చక్రాల అపర్ణ, పుతే:23-9-1990, నక్షత్రం: జ్యేష్ట 1వ పాదం, రంగు:తెలుపు, ఎత్తు:5.3, విద్య:ఎం.బి.ఎ., కావి: గవర్నమెంట్/బ్యాంక్/సాఫ్ట్‌వేర్, **కాంటాక్టు:**చక్రాల రమణయ్య,

మిగతా 37వ పేజీలో . . .

**వితరణ అనేది కొంచెం అయినా మంచిదే.**

36వ పేజీ తరువాయి. . . . . .

పురోహితం, కొత్తపాడు అగ్రహారం, కనిగిరి రోడ్డు, పొన్నలూరు (మం), ప్రకాశం జిల్లా, సెల్:9966 905192, 9573744 526.

## వరులు:

**1.**ఆ.ని., ఆత్రేయస, డా॥ గట్టుపల్లి గౌరిశంకర కృష్ణ, పుతే:1977, కందుకూర్, నక్షత్రం:పూర్వాభాద్ర, విద్య:బి.డి.ఎస్, సొంత ప్రాక్టీస్, కందుకూర్, తండ్రి సీనియర్ సర్జన్, కావి:శాఖబేధం లేదు, టీచర్ లేదా డిగ్రీ, **కాంటాక్టు:** డా॥ జి.పూర్ణచంద్రరావు, డాక్టర్, కనిగిరి రోడ్డు (లోక్ బైపాస్), కందుకూర్, సెల్:9885625980, 9985025173.

**2.**ఆ.ని., భారద్వాజస, సింగంపల్లి కిరణ్‌కుమార్, పుతే:20-5-1985, సమయం:రాత్రి 8.05, నక్షత్రం:రోహిణి 2వ పాదం, ఎత్తు:5.10, విద్య: ఎంసిఎ, ఉద్యోగం:సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, కాప్ జెమిని, జీతం:సంవత్సరానికి 6లక్షలు, కావి:ఎత్తు 5.4 పైన ఉండాలి, శాఖ బేధం లేదు, ఎంసిఎ, మంచి ఉద్యోగం, మంచి కుటుంబం, **కాంటాక్టు:** ఎస్.రామప్రసాద్, కోఆపరేటివ్ సొసైటి సెక్రటరి, కర్నాల వీధి, కనిగిరి, ప్రకాశం జిల్లా, సెల్:9000781965.

**3.**వై.వె., కౌశికస, డా॥ పేరిపు ఫణికు మార్, పుతే:27-9-1980, సమయం:ఉదయం 11.45, నెల్లూ రు, నక్షత్రం:భరణి 2వ పాదం, రంగు:చామనఛాయ, ఎత్తు:5.11, విద్య:ఎంబిబిఎస్, ఉద్యోగం:మెడికల్ ఆఫీసర్, దక్కిలి, నెల్లూరు జిల్లా, కావి: డాక్టర్/సాఫ్ట్‌వేర్, శాఖాబేధం కలదు, **కాంటాక్టు:** పి.నాగేశ్వరరావు, 27-2-1672, లక్ష్మీనగర్, దర్గా దగ్గర, నెల్లూరు, ఫోన్: 0861- 321491, సెల్:94912408 10, 9493913083.

**4.**ఆ.ని,, సౌనకస, వవ్విటి వెంకట వంశీకృష్ణ, పుతే:25-6- 1975, సమయం: తెల్లవారుజామున 2.50, నెల్లూరు, నక్షత్రం: పూర్వాషాఢ 4వ పాదం, ఎత్తు:5.11, విద్య:ఎంఎస్సీ (జియాలజీ), ఎం.టెక్(రిమోట్ సెన్సింగ్), ఉద్యోగం:టెస్టింగ్ ఇంజనీర్/కన్సల్ టెంట్, ఎంఎన్‌సి, న్యూఢిల్లీ, జీతం:నెలకు 1.50 లక్షలు, కావి:పి.జి., ఎంసిఎ/ఎంబిఎ/బిటెక్/ ఎంఎస్‌సి, ఎత్తు 5.4 ఉండాలి, శాఖాబేధం లేదు, మంచి అమ్మాయి, **కాంటాక్టు:**రాజగోపాల్, ఫ్లాట్‌నెం.101, 2వ ఫ్లోర్, స్వేచ్ఛా అపార్ట్‌మెంట్స్, పోలేరమ్మ గుడి దగ్గర, బ్యాంక్ కాలని, బి.వి.నగర్, నెల్లూరు. ఫోన్: 4903222251.

**5.**వై.వె., శ్రీవత్సస, ప్రఖ్య ఫణికుమార్, (కుడి చేయి లేదు), పుతే: 2-7-1983, సమయం:మధ్యాహ్నం 3.12, ఏలూరు, నక్షత్రం: ఉత్తరాభాద్ర 1వ పాదం, ఎత్తు:5.7, విద్య:బి,టెక్(ఇఇఇ), ఉద్యోగం: సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, హెచ్‌సిఎల్, హైదరాబాద్, జీతం:నెలకు 75వేలు, కావి:కేవలం వై.వె., డిగ్రీ, **కాంటాక్టు:** పి.ఎస్.ఎస్.వి.ప్రసాద్, కేరాఫ్, జె.వి.ఆర్.శర్మ, వైష్ణవి నగర్, తిరుచానూర్, తిరుపతి, చిత్తూరు జిల్లా, సెల్:9490224078, 9160890198.

**6.**ఆ.ని,, కణ్వస, మునిపల్లి గోపాలరావు, పుతే:25-4-1976, సమయం:ఉదయం 9.15, నక్షత్రం:పూర్వాభాద్ర 2వ పాదం, ఎత్తు:5.5, విద్య:బి.ఎస్సీ(కంప్యూటర్స్), పిజిడిసిఎ(ఎంసిఎ), ఉద్యోగం:ఎస్‌పిఎం టెక్నాలజీస్, రఘుమా టవర్స్, మాదాపూర్, హైదరాబాద్, జీతం:నెలకు 30వేలు, **కాంటాక్టు:**ఎం.వెంకటేశ్వరరావు, ఫ్లాట్‌నెం.308, పూర్ణిమ అపార్ట్‌మెంట్స్, 4/1 అశోక్ నగర్, నాయర్ హోటల్ సెంటర్ దగ్గర, గుంటూర్, సెల్:89859 71815, 9963824216.

**7.**వై.వె., యాసకస, ధీరం అనీల్‌కుమార్, పుతే:29-6-1985, సమయం:రాత్రి 10.08, ఖమ్మం, సొంతఊరు: పిఠాపురం, నక్షత్రం:అనూరాధ 1వ పాదం, ఎత్తు:5.5, విద్య:బి.టెక్(ఇసిఇ), ఉద్యోగం:టెక్నికల్ లీడ్, టెక్ మహేంద్ర, ప్రస్తుతం కేప్‌టౌన్(సౌత్ ఆఫ్రికా), **కాంటాక్టు:**డి.వి.శ్రీరామ్, రిటైర్డ్, హెచ్ఎం, సెల్:95001 42812, 9908662742.

**8.**వై.వె., శ్రీవత్సస, నవదూరి యజ్ఞేశ్వర్, పుతే:27-10-1984, సమయం:రాత్రి 10.35, విజయవాడ, విద్య:బి.కాం(కంప్యూటర్స్), ఎఎస్400 (మెయిన్ ఫ్రేమ్స్)లో స్పెషలైజేషన్, ఎంబిఎ చేస్తున్నారు, ఉద్యోగం: సీనియర్ సిస్టమ్ ఇంజనీర్, ఐబిఎం, బెంగళూర్, కావి: వయసు 23 నుండి 28 సంవత్సరాలు ఉండాలి, మంచి ఉద్యోగం, **కాంటాక్టు:**ఎన్,చంద్రశేఖర్, హైదరాబాద్, సెల్:8008917535.

**9.**ఆ.ని., భారద్వాజస, ఎం.జె.ఎస్.చంద్రశేఖర్, పుతే:10-8-1982, సమయం:రాత్రి 9.05, ఒంగోలు, నక్షత్రం:అశ్వని 1వ పాదం, ఎత్తు:5.9, విద్య:బి,టెక్(సిఎస్ఇ), ఉద్యోగం:ఆఫీసర్, కెపిసిఎల్, నెల్లూరు, జీతం:నెలకు 30వేలు, స్థిరాస్తులు 80లక్షలు, కావి:ఏదైనా డిగ్రీ అమ్మాయి, కావి:శాఖాబేధం లేదు, **కాంటాక్టు:**ఎం.కె.ప్రసాద్, 301, సంజీవ్ హోమ్స్, కృష్ణమందిరం ఎదురుగ, రామకృష్ణానగర్, బి.వి.నగర్, నెల్లూర్, ఫోన్:0861-2304618, సెల్:9985025173.

**10.**ఆ.ని,, లోహితస, శీతిరాజు పవన్‌కుమార్, పుతే:2-9-1985, సమయం:రాత్రి 12.30, తెనాలి, నక్షత్రం:రేవతి 2వ పాదం, ఎత్తు:5.6, విద్య:ఎం.ఎస్సీ(ఫిజిక్స్), బి.ఇడి, ఉద్యోగం:స్కూల్‌టీచర్, జీతం:సంవత్సరానికి 2లక్షలు, కావి:ఏదైనా డిగ్రీ/ పీజి, బిఇడి, **కాంటాక్టు:**ఎస్.కేశవరావ్, ఇ-87, కె.సి.పి.కాలని, మాచర్ల, గుంటూర్ జిల్లా, సెల్:8500444688, 94924 72076.

**11.**వై.తె., మౌద్గల్యస, సంగవరపు సాయి సందీప్, పుతే:3-12-1986, సమయం:ఉదయం 9.15, చీరాల, నక్షత్రం:మూల 3వ పాదం, ఎత్తు:5.4, విద్య: బి.టెక్(ఇసిఇ), ఎం.టెక్, ఉద్యోగం:అసిస్టెంట్ ప్రొఫెసర్, సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ, చీరాల, కావి:ఎత్తు 5.2 ఉండాలి, బి.టెక్/ఎం.టెక్, శాఖాబేధం లేదు, **కాంటాక్టు:**ఎస్.నాగ మల్లీశ్వర శర్మ, 1-27-17/1, బాలసాయి నగర్, వైకుంఠపురం, చీరాల, ప్రకాశం జిల్లా, సెల్:98494 06825.

**12.**ఆ.ని., భారద్వాజస, కె.శ్రీనివాసకుమార్, పుతే:11-5-1980, సమ యం:రాత్రి 9.48, హైదరాబాద్, నక్షత్రం:రేవతి 1వ పాదం, రంగు:తెలుపు, ఎత్తు:6.0, విద్య:బి.టెక్ (ఇసిఇ), ఉద్యోగం:సీనియర్ ప్రాజెక్ట్ మేనేజర్, వాల్యులాబ్స్, హైదరాబాద్, జీతం: సంవత్సరానికి 14లక్షలు, కావి:ఇంజనీర్/డాక్టర్/ఎంసిఎ, శాఖాబేధం కలదు, **కాంటాక్టు:**కె.కృష్ణ, ఫ్లాట్‌నెం.302, శ్రీలక్ష్మీ రెసిడెన్సీ, వెంకటేశ్వర కాలని, నారాయణ గూడ, హైదరాబాద్, ఫోన్:040- 66756123, సెల్:9246544818.

**13.**వై.వె., భారద్వాజస, రంగావజ్జుల సంజీవ రఘుకుమార్ (డైవర్సీ), తండ్రి రిటైర్డ్ ఇన్‌కంటాక్స్ ఆఫీసర్, పుతే:9-9-1978, సమయం:మధ్యాహ్నం 1.24, ఒంగోలు, నక్షత్రం:అనూరాధ 3వ పాదం, ఎత్తు:5.8, కావి: డైవర్సీ, పిల్లలు ఉండ కూడదు, **కాంటాక్టు:** ఆర్.ఎస్.ఎన్,శర్మ, 2-2-1137/3ఎ, న్యూ నల్లకుంట, హైదరాబాద్, సెల్:9390259353, 9490053455.

**14.**వై.వె., భారద్వాజస, యద్దనపూడి శ్రీరాం, పుతే:18-8-1983, సమయం:12.01, సికంద్రాబాద్, నక్షత్రం:మూల 1వ పాద, ఉద్యోగం:మైక్రోసాఫ్ట్, హైదరాబాద్, జీతం:సంవత్సరానికి 10లక్షలు, కావి:బి.టెక్/ఎంసిఎ లేదా ఎంబిఎ, మంచి కుటుంబం, శాఖబేధం లేదు, **కాంటాక్టు:**వై.మల్లికార్జునశర్మ, రిటైర్డ్ పోస్టల్ సర్వీస్, హైదరాబాద్.

మిగతా ప్రక్కపేజీలో . . .

37వ పేజీ తరువాయి. . . .

సెల్:9949717663, 9866626450.

**15.**ఆ.ని., శ్రీవత్సస, నిమ్మరాజు వెంకట శ్రీకాంత్, పుతే:5-2-1983, సమ యం: తెల్లవారుజామున 4.55, శనివారం, నక్షత్రం:విశాఖ 2వ పాదం, రంగు:చామనఛాయ, ఎత్తు:5.9, విద్య:ఎం.సి.ఎ., ఉద్యోగం: ఎన్‌సిఆర్ కార్పోరేషన్ (ఇండియా) ప్రై.లి॥, హైదరాబాద్, కావి:శాఖబేధం లేదు, **కాంటాక్టు:**ఎన్.ఎస్.ఆర్. ఆంజనేయులు, సూర్యా ఆర్ట్స్, 5/1, అరండల్‌పేట, గుంటూర్, ఫోన్:0863-2233434, సెల్:9492465007.

**16.**ఆ.ని., శ్రీవత్సస, నిమ్మరాజు వెంకట మారుతి కుమార్, పుతే: 12-4-1980, సమయం:ఉదయం 7.30, సురేపల్లి, ప్రకాశం జిల్లా, నక్షత్రం: శతభిషం 4వ పాదం, ఎత్తు:5.10, విద్య:బి.కాం., ఉద్యోగం: కంప్యూటర్ సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామర్, ఇడియుకంప్ (ప్రై) లి॥, బెంగళూర్, జీతం:నెలకు 40వేలు, కావి:బికాం., శాఖాబేధం లేదు, **కాంటాక్టు:**ఎన్.హనుమంతరావు, సూర్యా ఆర్ట్స్, అరండల్‌పేట, గుంటూర్, ఫోన్:0863-2233434, సెల్:9491893554.

**17.**ఆ.ని., శ్రీవత్సస, నిమ్మరాజు వెంకట అనంత పద్మనాభ పవన్ కుమార్, పుతే:8-9-1984, సమయం:రాత్రి 12.10, గుంటూర్, నక్షత్రం:ధనిష్ఠ 3వ పాదం, రంగు:చామనఛాయ, ఎత్తు:5.4, విద్య: ఎం.ఎస్సీ(ఐయుటి), ఉద్యోగం:ట్రాంచిల్ టెక్నాలజీస్ (ప్రై) లి॥, హైదరాబాద్, జీతం:నెలకు 50వేలు, కావి:డిగ్రీ అమ్మాయి, **కాంటా క్టు:**ఎన్.హనుమంతరావు, సూర్యా ఆర్ట్స్, అరండల్‌పేట, గుంటూర్, ఫోన్:0863-2233434, సెల్:9491893554.

**18.**ప్ర.శా.ని., భారద్వాజస, వెలగపూడి అనీల్ కుమార్, పుతే:10-11-1981, సమయం:ఉదయం 4.10, నక్షత్రం:రేవతి 3వ పాదం, రంగు:ఎరుపు, ఎత్తు:5.6, విద్య:బి.కాం., ఎల్ఎల్‌బి, ఉద్యోగం: అడ్వకేట్, గుంటూర్, సొంతఇల్లు, జీతం:నెలకు 25వేలు, కావి:డిగ్రీ, **కాంటాక్టు:**వి.అనిల్‌కుమార్, అడ్వకేట్, డోర్‌నెం.6-11-17/1013, 11/2 అరండల్‌పేట, గుంటూర్, ఫోన్:0863-2231311, సెల్:9290697605, 9491478905, 9985286435.

**19.**వై.తె., శ్రీవత్సస, భారతుల శ్రీరామచంద్రమూర్తి (విడాకులు), పుతే:13-1-1981, సమయం: ఉదయం 10.10, ఒంగోలు, నక్షత్రం:ఆశ్లేష 2వ పాదం, రంగు:చామనఛాయ, ఎత్తు:5.10, విద్య:బి.కాం., ఉద్యో గం:జె.ఎ.ఒ., ఎపి ట్రాన్స్కో, హైదరాబాద్, జీతం:నెలకు 35వేలు, కావి: ఏదైనా డిగ్రీ, 2వ వివాహం, పిల్లలు ఉండకూడదు, **కాంటాక్టు:** బి.శ్రీరామచంద్రమూర్తి, ఫ్లాట్ నెం.15, డోర్‌నెం.8-16-45/2. మైత్రీనగర్, రోడ్ నెం.10, కాకతీయ కాలని, ఎల్.బి.నగర్, హైదరాబాద్, ఫోన్:040- 2403650, సెల్:98490 71202, 9966411381.


**ఇంటర్‌నెట్‌లో వివాహప్రకటన**

మీ అబ్బాయి/అమ్మాయి వివాహ ప్రకటన 3నెలలపాటు కేవలం రూ.1050మాత్రమే. వివరాలకు 9966250595ను సంప్రదించండి!


గమనిక:-
ఈ క్రింది కూపన్‌ను పెళ్ళికావలసిన అమ్మాయిలు వినియోగించుకుంటే ఉచితం. వరులెవరైనా ఈ కూపన్‌కు డబ్బు చెల్లించాల్సిందే!
-యజ్ఞోపవీతం ప్రకటనల విభాగం.

**ఫోటోతో రూ.200/-ఫోటోలేకుండా రూ.100/-యం.ఓ యజ్ఞోపవీతం వివాహబంధంపేరుతో పంపుతూ ఈ కూపన్ పంపండి!**
**వధువు/వరుని వివరాలు యజ్ఞోపవీతం పత్రికలో ఒకనెలఫోటోతో ప్రచురించి, ఆపత్రిక పంపబడును.**

ఇంటి పేరుతోసహాపూర్తిపేరు:........................................................................................................

పుట్టిన తేదీ:........................ నెల:............................సంవత్సరం:..............................

శాఖ.................................. గోత్రం:.............................

నక్షత్రం:.................................

చదువు:........................................

ఎత్తు:..................................రంగు:...........................

ఉద్యోగ వివరాలు:....................................................జీతం వివరాలు (నెలకు)రూ..................

కావలసిన వధువు/వరునికి ఉండాల్సిన లక్షణాలు:..............................................................

.......................................................................................................................

పూర్తి చిరునామా::-..........................................................................................


.......................................................................................................................

ఫోన్:............................సెల్:.................................మీరు యం.ఓ.చేసినతేదీ:...............

**గమనిక:1. ఈ కూపన్ కట్‌చేసి, ఫోటోతో ప్రచురించబడాలంటే రూ.200/-**
**ఫోటో లేకుండా అయితే రూ.100/-యం.ఓ చిరునామాకు పంపగలరు. (ఒక నెలమాత్రమే ప్రచురించబడును,ఎక్కువ నెలలు ప్రచురించబడాలంటే అన్ని రూ100/- లేదా రూ.అన్ని రూ.200/-లు పంపాలి)**
**2. ఈకూపన్ తెలుగులోనే పూర్తి చేయవలెను. /కూపన్‌లో వ్రాయలేని వారు తెల్లకాగితంపై విడిగా వ్రాసి పంపవచ్చు. అయితే పైన పేర్కొన్న అన్ని వివరాలు వుంటేనే ప్రచురితమగును.**

సంబంధిత వ్యక్తి సంతకం

Edited,Printed,Published & Owned by Oruganti Mallik,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Prakasam Dt,A.P.Cell:**9966250595**,
Printed at Sri Saisannidhi Offset,**5/51**,Sivalayam Street, Markapur- **523316**,Ph:**08596-222325**,**Editor:Oruganti Mallik**



Cell : 9966250595, 9912417906

# అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం

రి.నెం. 49/11

## శ్రీ బాలత్రిపుర సుందరీదేవి దేవస్థానం దగ్గర, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.

అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : 5/51, శివాలయం వీధి, మార్కాపురం.ప్రకాశం జిల్లా.

శ్లో॥ వారణాశ్యామ్ ఏకలక్షంతు ! గయాయాం ద్విలక్షకం ।<br>
ప్రయాగే సప్త లక్షంతు । గోసమేతంతు శ్రీగిరౌ ॥<br>
పశ్చిమోత్తర పూర్వంచ । దక్షిణ ద్వారమేవచ ॥

భావం : కాశిలో లక్ష మందికి, గయలో 2 లక్షల మందికి, ప్రయాగలో 7 లక్షల మందికి భోజనం పెట్టిన పుణ్యం, శ్రీశైలప్రాగ్ద్వారమగు ఈ **త్రిపురాంతక క్షేత్రమునందు** ఒక్క ముద్ద పెట్టినను అంతటి పుణ్యము లభించును.

శ్రీశైల ప్రాశస్త్య సందర్భముగా అన్నదానం నిర్వహించుటకు ఒక రోజు (తాత్కాలికంగా అప్పటివరకు) మాతా పితల జ్ఞాపకార్థం లేదా వారి ఆబ్దికం రోజు, అలాగే పుట్టినరోజు, పెళ్ళిరోజు, బారసాల, శ్రీమంతం, షష్టిపూర్తి ఇలా మీకు సందర్భోచితంగా చేయుటకు రూ. 516/- లు చెల్లించి శాశ్వతముగా ఏడాదిలో ఒక రోజు అన్నదానం నిర్వహించుటకు రూ. 2,116/-లు చెల్లించవలెను.

బ్రాహ్మణులే కాదు బ్రాహ్మణేతరులు భక్తిశ్రద్ధలతో అన్నదానం జరుపుకోవచ్చును. SBI ఆన్‌లైన్‌లో చెల్లించేవారు రూ. 50/- అధనంగా చెల్లించవలెను. శాశ్వతం చెల్లించేవారికి ముందుగా మేము ఫలానా రోజు అన్నదానం నిర్వహిస్తున్నట్లు ప్రతి ఏడాది లేఖ వ్రాస్తాము.

**నూతన రూములు నిర్మాణం జరుగుతున్నవి. దాతలకు అద్భుత అవకాశం రూ. 2.50 వేలు (రెండు లక్షల యాభై వేలు) చెల్లించిన మీ పేరుతో అధునాతన సౌకర్యాలతో రూముల నిర్మాణం జరుగును. దాతకు శాశ్వతంగా ప్రతి సంవత్సరం 20 రోజులు ఉచితంగా ఉండేందుకు అవకాశం కలదు. కేవలం 5 రూముల వరకే అవకాశం కలదు. రూముల నిర్మాణం జరుగుచున్నవి. దాతలు ఈ అవకాశం వినియోగించుకోగలరు.**

**అపర కర్మ కార్యక్రమాలు :** తద్దినం /ఏడూడి కార్యక్రమములు ఈ సత్రంలో నిర్వహించుకునే వసతి కలదు. ముందుగా మాకు తెలిపిన ఆ తేదీల యందు రిజర్వేషన్ చేసి అన్ని వసతులు కల్పించబడును.

అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం **SBI Online A/c. No. 32192389779** లో జమచేసి మాకు తెలిపిన మీకు రిజిష్టర్ పోస్ట్‌లో శాశ్వత అన్నదాన బాండును, రశీదును పంపబడును.

ఇంటర్‌నెట్ సదుపాయం వున్నవారు **IFS Code SBI 0012198, Branch Code 12918** ద్వారా పంపవచ్చును. మీరు పైకం పంపినట్లు మాకు **abnas.tripuranthakam@gmail.com** కు **email** ఇవ్వవచ్చును. పాస్ట్‌పోర్ట్ సైజ్ ఫోటో పంపిన ఐడెంటీ కార్డును జారీ చేయబడును.

STATE BANK OF INDIA లో AKHILA BRAHMANA NITYANNADANA SATRAM పేరుతో A/c కలదు.

PAN CARD NO AADAA3354K

మీరు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, 5/51. శివాలయం వద్ద, మార్కాపురం-523 316. ప్రకాశం జిల్లా.<br>
సెల్ నెం. 9966250595, 9912417906

ఇట్లు : **అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.**

# బ్రాహ్మణ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్

రిజిష్టర్డు : 1996

మచిలీపట్నం - 521 001. కృష్ణా జిల్లా.

Website : brahmined.org

పేదలు, ప్రతిభావంతులునగు బ్రాహ్మణ బాలిబాలికలకు గత పదిహేడు సంవత్సరములుగా మా సంస్థ ఆర్థిక సహాయమునందించుచున్నది. ఈ సంవత్సరము కూడా మార్చి - ఏప్రియల్ 2014 సం॥లో జరిగిన ఎస్.ఎస్.సి, ఇంటర్మీడియట్, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్, డిగ్రీ మరియు పోస్టు గ్రాడ్యుయేట్ పరీక్షలలో సాధించిన మార్కుల ఆధారముగా ప్రస్తుతము విద్యనభ్యసించుచున్న విద్యార్థులను ఎంపిక చేసి ఉపకార వేతనములు అందజేయగలము. వైద్య విద్యార్థులు, పోస్టు గ్రాడ్యుయేషన్ తర్వాత రీసెర్చి చేయుచున్నబ్రాహ్మణ విద్యార్థినీ, విద్యార్థులు కూడా సహాయము పొందగలరు. 2013-2014 విద్యా సంవత్సరములో వేదములో క్రమపాఠీ/ఘనాపాఠీ పట్టా పొందిన బ్రాహ్మణ బాలకులు, సంగీతములో డిప్లొమా/డిగ్రీ పొందిన బ్రాహ్మణ బాలబాలికలకు కూడా ఆర్థిక సహాయము లభించును.

అదే విధముగా సంస్కృతములో మరియు ఆంగ్లములో ప్రత్యేక ప్రతిభగల విద్యార్థులు, సంస్కృత కళాశాలలలో ఉత్తమ విద్యార్థులు కూడా ఉపకార వేతనములు పొందగలరు. దరఖాస్తు పత్రములకై ఈ క్రింది చిరునామాకు ది.**25-10-2014 లోపున** రూ.5/-లు విలువ గల స్టాంపుల కవరును పంపి పొందవచ్చును.

దరఖాస్తు పత్రము కోరు అభ్యర్థులు తమ పేరు, తండ్రి పేరు (తండ్రి లేని యెడల సంరక్షకుడు) చదువుచున్న తరగతి, విద్యాలయము పేరు తెలియజేయవలెను. ఉత్తర ప్రత్యుత్తరములు పోస్టు ద్వారా జరుపవలెను. కొరియర్ ఉపయోగించరాదు.



అడ్రసు :

## బ్రాహ్మణ ఎడ్యుకేషనల్ సర్వీస్ ట్రస్ట్

4-371, శివరామకృష్ణ నిలయం, గొడుగుపేట, మచిలీపట్నం-521 001. కృష్ణా జిల్లా.

ఫోన్ : 08672-224967 Website : brahmined.org

**గమనిక :**

- రీసెర్చ్ విద్యార్థులు తమ గైడ్ వద్ద నుండి పరిశోధన సంతృప్తిగా జరుగుచున్నట్లు సర్టిఫికేట్ జతపర్చవలెను.
- ఉద్యోగము చేయు అభ్యర్థులు ఈ సహాయమునకు అర్హులుకారు.

Cover Page Designed & Printed at : Sri Gopikrishna Offset, Markapur.

Edited, Printed, Published & Owned by :Oruganti Mallik, 5/51,Sivalayam Street, Markapur-523316., Prakasam Dt., Cell : 9440458966, Printed at Sai sannidhi offset, 5/51, Sivalayam Street, Markapur, Ph:08596-222325, Editor : ORUGANTI MALLIK